అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :99 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ సోమవారం- 01 - డిసెంబర్ - 2025

### తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం...
## 11 మంది దుర్మరణం



2

- శివగంగ జిల్లా తిరుపత్తూర్ సమీపంలో ఘటన
- కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో పెరగనున్న మృతుల సంఖ్య
- వారం రోజుల వ్యవధిలోనే ఇది రెండో పెద్ద బస్సు ప్రమాదం

### ఎయిర్‌బస్ ఏ320 విమానాల్లో
## సాఫ్ట్‌వేర్ అప్‌డేట్

- ఇండిగో, ఎయిర్?ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సంస్థల వద్ద 338 ఏ320 మోడల్ విమానాలు ఉన్నట్లు గుర్తించిన డీజీసీఏ
- ఏ320 మోడల్ విమానాలను గ్రౌండింగ్ చేసి సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయాలని డీజీసీఏ ఆదేశాలు




2

ఢిల్లీ : దేశీయ విమానయాన సంస్థలు తమ వద్ద ఉన్న ఎయిర్‌బస్ ఏ320 మోడల్ విమానాల్లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను పూర్తి చేశాయని డీజీసీఏ తెలిపింది. ఇండిగో, ఎయిర్?ఇండియా, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్


### అంగారకుడి తరహా వాతావరణంలోనూ డ్రోన్లను ఎగరేశారు’
## యువత శక్తిపై మోదీ ప్రశంసలు

- మన్ కీ బాత్?లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ
- పుణె యువత వీడియోను చూడగానే ‘చంద్రయాన్-2’ గుర్తుకొచ్చిందని వెల్లడి
- హైదరాబాద్ ఇన్ఫినిటీ క్యాంపస్‌తో అంతరిక్ష రంగానికి ప్రయోజనం



ఢిల్లీ : అంగారకుడి (మార్స్) తరహా గ్రహ వాతావరణంలోనూ డ్రోన్లను ఎగురవేసినందుకు పుణెకు చెందిన యువజనుల టీమ్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందనలు తెలిపారు. ఆ వీడియోను చూస్తే చంద్రయాన్-2 గుర్తుకొచ్చిందని పేర్కొన్నారు. భారతదేశ యువత, ప్రత్యేకించి జెన్-జీ కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు, యువశక్తి అభినందనీయమన్నారు. మిగతా..2లో

### తెలంగాణ పంచాయతీ ఎన్నికలు...
### తొలి విడతకు వెల్లువెత్తిన నామినేషన్లు



2

- తొలి విడత పంచాయతీ ఎన్నికలకు 25 వేలకు పైగా నామినేషన్లు దాఖలు
- 4,236 గ్రామ పంచాయతీలకు కొనసాగుతున్న ఎన్నికల ప్రక్రియ
- డిసెంబర్ 11న తొలి దశ పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు
- మొత్తం మూడు విడతల్లో 12,728 పంచాయతీలకు ఎన్నికలు
- కేంద్ర నిధుల కోసమే ముందుగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ

### దేశ చరిత్రలోనే అతిపెద్ద భూ కుంభకోణం..
## రాహుల్ గాంధీకి కేటీఆర్ సంచలన లేఖ

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రవేశపెట్టిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్
- “స్వతంత్ర భారతదేశంలో అతిపెద్ద భూ కుంభకోణాలలో ఒకటి”గా అభివర్ణించారు
- తెలంగాణ ప్రజలకు రూ.5 లక్షల కోట్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.



మిగతాది 2లో

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీకి బహిరంగ లేఖను రాశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రవేశపెట్టిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ ను ఆయన “స్వతంత్ర భారతదేశంలో అతిపెద్ద భూ కుంభకోణాలలో ఒకటి”గా అభివర్ణించారు. అత్యంత అవినీతితో కూడుకున్న ఈ విధానం తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర ఆందోళన, అనుమానాలు కలిగించిందని, రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాల గురించి కాంగ్రెస్ అధిష్టానానికి తెలుసా, లేకుంటే తెలిసి కావాలని మౌనంగా ఉన్నదా అని తెలంగాణ ప్రజలు ప్రశ్నిస్తున్నారని

### కొండగట్టు అగ్నిప్రమాద ఘటనపై
## కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి

- ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం వల్లే నష్టం పెరిగిందని కేటీఆర్ విమర్శ
- బాధిత కుటుంబాలకు రూ. 30 లక్షల చొప్పున సాయం అందించాలని డిమాండ్
- బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా



హైదరాబాద్: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగానే భారీ ఆస్తి నష్టం జరిగిందని ఆరోపించారు. సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ఆదుకోవాలని, ఒక్కో కుటుంబానికి రూ. 30 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌తో ఫోన్‌లో మాట్లాడిన కేటీఆర్, నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో సుమారు 30 దుకాణాలు పూర్తిగా కాలిపోయి, మిగతా..2లో

## వర్షంలోనూ తిరుమలకు పోటెత్తిన భక్తులు..

వారాంతం కావడంతో తిరుమలకు పోటెత్తిన భక్తులు

14 కంపార్ట్‌మెంట్లలో దర్శనం కోసం వేచి ఉన్న భక్తజనం

దిత్వా తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలను లెక్కచేయని భక్తులు

శనివారం హుండీ ఆదాయం రూ.3.73 కోట్లు



తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. వారాంతం కావడంతో కొండపై భక్తుల రద్దీ కొనసాగుతోంది. దిత్వా తుపాను ప్రభావంతో తిరుమలలో వర్షాలు కురుస్తున్నా, చలిని సైతం లెక్కచేయకుండా భక్తులు స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. శ్రీవారి సర్వదర్శనం కోసం భక్తులు 14 కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు స్వామివారిని దర్శించుకునేందుకు దాదాపు 15 గంటల సమయం పడుతుందని మిగతా..2లో

### విజయవాడలో పెరిగిపోతున్న వాయు కాలుష్యం - నగరానికి మొక్కలే శ్రీరామరక్ష!

విజయవాడలో కాంక్రీట్ భవనాలు తప్ప చెట్లు కనిపించని వైనం

నగరంలో వేడి, కాలుష్య తీవ్రతకు ప్రధాన కారణమిదే



అమరావతి : విజయవాడ నగరంలో ఎటు చూసినా ఎత్తైన భవనాలే. ఎక్కడ చూసినా పచ్చదనం మచ్చుకైనా లేదు. ఏటా ఉష్ణోగ్రతలే కాదు, గాలి కాలుష్యం సైతం విపరీతంగా పెరిగిపోతోంది. జనాభాకు కనీసం ఆక్సిజన్ అందించే చెట్లూ లేవు. ప్రస్తుతానికి పెద్ద సమస్య కాకపోయినప్పటికీ భవిష్యత్తులో మాత్రం తీవ్ర పరిణామాలు తప్పవనేది నిపుణుల హెచ్చరిక. తాడేపల్లి పక్కన వడ్డేశ్వరంలోని కె.ఎల్. వర్సిటీ ప్రాంగణంలో ఎక్కడ ఏ వైపు చూసినా సరే పచ్చదనమే మనకు దర్శనమిస్తోంది. అందుకే చుట్టుపక్కల ఉండే విజయవాడ సహా మిగతా ప్రాంతాలతో పోలిస్తే కనీసం 2-3 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఇక్కడ తక్కువగా నమోదవుతాయి. అంతేకాకుండా గాలి కాలుష్యమూ తక్కువగానే ఉండటం గమనార్హం. మిగతా..2లో

### జగన్ హయాంలో
### ఇరిగేషన్ వ్యవస్థ విధ్వంసం



2

- వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- జగన్ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థను విధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు.

పశ్చిమగోదావరి, నవంబరు30 : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం

### ‘పేదల సేవలో’ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలి..
## టీడీపీ నేతలకు సీఎం చంద్రబాబు సూచన

- నిరంతరం ప్రజల్లో ఉండాలని హితవు
- ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్న టీడీపీ అధినేత
- పింఛన్ల పంపిణీని పేదల సేవగా భావించాలన్న చంద్రబాబు



అమరావతి : రాజకీయ నాయకులు నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు పేర్కొన్నారు. నిరంతరం ప్రజల్లో ఉండే వారే నాయకులుగా రాణిస్తారని ఆయన చెప్పారు. ఈమేరకు పార్టీ నేతలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ‘పేదల సేవలో’ కార్యక్రమంలో పార్టీ నాయకులందరూ పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల్లోనే ఉంటూ, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పింఛన్ల పంపిణీని పేదల సేవగా భావించాలని నేతలకు తెలిపారు. ‘పేదల సేవలో’ కార్యక్రమంలో నాయకుల భాగస్వామ్యం ప్రస్తుతం 25 వేలకు చేరిందని చంద్రబాబు వెల్లడించారు.

### దిత్వా తుపాను ముప్పు...
## టెలికాం శాఖ ప్రత్యేక చర్యలు

- బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుఫాను
- ఏపీ, తమిళనాడు తీర ప్రాంతాలకు హెచ్చరిక
- తుపాను వేళ టెలికాం సేవలపై కేంద్రం ప్రత్యేక దృష్టి
- తమిళనాడులో ఇప్పటికే ముగ్గురు మృతి, పంటలకు నష్టం
- ఏపీలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ



అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన ‘దిత్వా’ తుపాను ఆంధ్రప్రదేశ్, తమిళనాడు తీరాల వైపు దూసుకొస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర టెలికాం శాఖ ముందస్తుగా అప్రమత్తమైంది. తుఫాను సమయంలో టెలికాం నెట్‌వర్క్‌లకు ఎలాంటి అంతరాయం మిగతా..2లో

### దిత్వా తుపాను అధికారులు ప్రతి కాల్ కు
### స్పందించాలన్న హెూంమంత్రి అనిత

దిత్వా తుపానుపై హెూంమంత్రి అనిత ఉన్నతస్థాయి సమీక్ష

5 జిల్లాల కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ

లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించేందుకు ఏర్పాట్లు

దక్షిణాంధ్రలో భారీ వర్షాలు, బలమైన గాలుల హెచ్చరిక

మొదటి పేజి తరువాయి

## దిత్వా తుపాను ముప్పు... టెలికాం శాఖ ప్రత్యేక చర్యలు

కలగకుండా చూసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 24ఐ7 పనిచేసేలా ఒక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. టెలికాం సర్వీస్ ప్రొవైడర్లతో సమన్వయం చేసుకుంటూ, జిల్లా యంత్రాంగాలు, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థలకు తక్షణ సమాచారం అందించనుంది. అన్ని టెలికాం కంపెనీలు తమ సేవలను నిరంతరాయంగా కొనసాగించాలని, జనరేటర్లకు అవసరమైన ఇంధనాన్ని, అత్యవసర పవర్ బ్యాకప్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని డాట్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అలాగే, ప్రభావితమయ్యే జిల్లాల్లో సహాయక బృందాలను మోహరించాలని సూచించింది. అత్యవసర పరిస్థితుల్లో కమ్యూనికేషన్ కొనసాగేలా అన్ని నెట్‌వర్క్‌లలో ఇంట్రా సర్కిల్ రోమింగ్, సెల్ బ్రాడ్‌కాస్ట్ సేవలను కూడా పరీక్షించినట్లు కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. ఇప్పటికే ఈ తుపాను ప్రభావంతో తమిళనాడులో వర్ష సంబంధిత ఘటనల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. డెల్టా జిల్లాల్లో సుమారు 149 పశువులు మృత్యువాత పడగా, 57,000 హెక్టార్ల వ్యవసాయ భూమి దెబ్బతింది. మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరిక జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల కోసం క్షేత్రస్థాయిలో సిద్ధంగా ఉన్నాయి.

## జగన్ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థ విధ్వంసం

వ్యక్తం చేశారు. జగన్ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థను విధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు. నర్సాపురం మండలం పీఎం లంక గ్రామంలో రూ. 12.50 కోట్లతో చేపట్టే నల్లిక్రీక్ పనులకు మంత్రి నిమ్మల ఇవాళ(ఆదివారం) శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వంలో శ్రీశైలం ప్లంజ్ పూల్, సైడ్ వాల్ నిర్మాణాలకు రూ.200 కోట్లు, తుంగభద్ర గేట్లకు రూ. 54 కోట్లు, ధవలేశ్వరం బ్యారేజ్‌కు రూ. 150 కోట్లు కేటాయించామని గుర్తుచేశారు. మత్స్యకారుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. మత్స్యకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నామని తెలిపారు. చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు అందిస్తున్న భృతిని రూ. 20 వేలకు పెంచామని వివరించారు. ఎన్నికల్లో మత్స్యకారులకు ఇచ్చిన హామీకి అనుగుణంగా రూ 12.50 కోట్లు కేటాయించామని గుర్తుచేశారు. నర్సాపురం తీరంలో నల్లి క్రీక్ తవ్వక పనులు చేపడతామని పేర్కొన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు.

### పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటన..

ఈరోజు పశ్చిమగోదావరి జిల్లాలో మంత్రి నిమ్మల పర్యటించారు. నరసాపురం మండలం వేములదీవిలో రూ 12.50 కోట్లతో చేపట్టిన నల్లి క్రీక్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఉప్పుటేరు వీక్షేందుకు పెద్ద బోటు ఎక్కారు మంత్రి నిమ్మల. పరిమితికి మించి ఎక్కువమందిని బోటుపై ఎక్కించడంపై మంత్రి ఫైర్ అయ్యారు. బోటులో సామర్థ్యానికి మించి జనం ఎక్కితే మునిగి పోదా అంటూ అధికారులను ప్రశ్నించారు మంత్రి నిమ్మల రామానాయుడు.

## వర్షంలోనూ తిరుమలకు పోటెత్తిన భక్తులు..

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు తెలిపారు. నిన్న ఒక్కరోజే 79,791 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ.3.73 కోట్లుగా నమోదైందని టీటీడీ వెల్లడించింది. తుపాను కారణంగా కురుస్తున్న వర్షాలు, చల్లని వాతావరణం ఉన్నప్పటికీ భక్తుల విశ్వాసం ముందు ఇవేవీ అడ్డంకిగా నిలవలేదు. గోవింద నామస్మరణతో క్యూలైన్లలో ఓపికగా నిరీక్షిస్తూ భక్తులు తమ భక్తిని చాటుకుంటున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా టీటీడీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కంపార్ట్‌మెంట్లలో వేచి ఉన్న భక్తులకు తాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పిస్తూ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు.

## దిత్వా తుపాను అధికారులు ప్రతి కాల్ కు స్పందించాలన్న హోంమంత్రి అనిత

బంగాళాఖాతంలో ఏర్పడిన 'దిత్వా' తుపాను ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. హోంమంత్రి అనిత సచివాలయంలో ఉన్నతాధికారులు, 5 జిల్లాల కలెక్టర్లతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సహాయం కోసం వచ్చే ప్రతి కాల్‌కు తక్షణమే స్పందించాలని, ప్రాణనష్టం జరగకుండా చూడటమే లక్ష్యమని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమీక్షలో భాగంగా ఆర్టీజీఎస్ స్టేట్ సెంటర్ నుంచి నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల కలెక్టర్లతో హోంమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. నేడు (నవంబర్ 30), రేపు (డిసెంబర్ 1) తుపాను ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున క్షేత్రస్థాయిలో యంత్రాంగం మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. "ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో అధికారులను ముందే నియమించాలి. ప్రజల నుంచి కంట్రోల్ రూమ్‌లకు వచ్చే ఒక్క కాల్‌ను కూడా విస్మరించకూడదు" అని అనిత గట్టిగా సూచించారు. బలమైన ఈదురుగాలులకు చెట్లు, హోర్డింగులు కూలే ప్రమాదం ఉన్నందున వాటిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడితే పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని, మహిళలు, వృద్ధులు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా, తాము అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని, లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్లు మంత్రికి వివరించారు. మరోవైపు, దక్షిణాంధ్ర జిల్లాల్లో గంటకు 50-70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రభుత్వం ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచింది. ప్రజలు అనవసరంగా బయటకు రావద్దని, అధికారుల సూచనలు పాటించాలని హోంమంత్రి విజ్ఞప్తి చేశారు.

## కొండగట్టు అగ్నిప్రమాద ఘటనపై కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి

దాదాపు కోటి రూపాయల ఆస్తి నష్టం జరగడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కోసం అప్పులు చేసి దుకాణాలు పెట్టుకున్న పేద, మధ్యతరగతి కుటుంబాలు రోడ్డున పడ్డాయని విచారం వ్యక్తం చేశారు. అగ్నిమాపక శకటాలు సకాలంలో ఘటనా స్థలానికి చేరుకోకపోవడమే నష్టం పెరగడానికి ప్రధాన కారణమని కేటీఆర్ విమర్శించారు. జగిత్యాల ఫైరింజన్ మరమ్మతులో ఉండటం, వచ్చిన మరో ఇంజన్ పనిచేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ వైఫల్యానికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు తక్షణ సాయం అందించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను కేటీఆర్ అభినందించారు. నష్టపోయిన కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం స్పందించి పరిహారం అందించకపోతే, పార్టీ తరఫున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం... 11 మంది దుర్మరణం

తమిళనాడులో ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శివగంగ జిల్లాలోని తిరుపత్తూర్ సమీపంలో రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో ఒక చిన్నారితో సహా 11 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. వివరాల్లోకి వెళితే, ఒక బస్సు తిరుప్పూర్ నుంచి కారైకుడి వస్తుండగా... మరో బస్సు కారైకుడి నుంచి దిండిగల్‌కు ప్రయాణిస్తోంది. తిరుపత్తూర్ వద్దకు రాగానే ఈ రెండు బస్సులు ఢీకొన్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సహాయక చర్యలు చేపట్టి, క్షతగాత్రులను శివగంగ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడులో వారం రోజుల వ్యవధిలోనే ఇలాంటి ఘోర ప్రమాదం జరగడం ఇది రెండోసారి కావడం గమనార్హం. నవంబర్ 24న తెన్కాశి జిల్లాలో రెండు ప్రైవేట్ బస్సులు ఢీకొన్న ఘటనలో ఐదుగురు మహిళలు సహా ఆరుగురు మరణించగా, 56 మంది గాయపడ్డారు. ఆ ప్రమాదానికి డ్రైవర్ అతివేగమే కారణమని పోలీసులు నిర్ధారించారు. ఆ ఘటనలో మృతుల కుటుంబాలకు సీఎం ఎంకే స్టాలిన్ రూ. 3 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు.

## తెలంగాణ పంచాయతీ ఎన్నికలు... తొలి విడతకు వెల్లువెత్తిన నామినేషన్లు

హైదరాబాద్: తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి విడతకు నామినేషన్ల పర్వం ముగిసింది. రాష్ట్రంలోని 31 జిల్లాల్లో డిసెంబర్ 11న జరగనున్న మొదటి దశ ఎన్నికల కోసం సర్పంచ్ పదవులకు భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం 4,236 గ్రామ పంచాయతీలకు గాను 25,654 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. నామినేషన్ల చివరి రోజైన శనివారం ఒక్కరోజే 17,940 మంది తమ పత్రాలు సమర్పించడం విశేషం. అటు వార్డు సభ్యుల స్థానాలకు కూడా తీవ్రమైన పోటీ నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా 37,440 వార్డులకు 82,276 నామినేషన్లు దాఖలయ్యాయని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదివారం వెల్లడించింది. ప్రస్తుతం అధికారులు నామినేషన్ల పరిశీలన ప్రక్రియ చేపట్టారు. అర్హులైన అభ్యర్థుల జాబితాను ఆదివారం రాత్రికి ప్రకటించే అవకాశం ఉంది. నామినేషన్లపై అభ్యంతరాలను డిసెంబర్ 1న స్వీకరించి, 2వ తేదీన పరిష్కరిస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 4 చివరి తేదీ. షెడ్యూల్ ప్రకారం తొలి విడత పోలింగ్ డిసెంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుంది. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తారు. రాష్ట్రంలో మొత్తం 12,728 గ్రామ పంచాయతీలకు, 1,12,242 వార్డులకు మూడు దశల్లో (డిసెంబర్ 11, 14, 17) ఎన్నికలు నిర్వహిస్తున్నారు. 15వ ఆర్థిక సంఘం నుంచి గ్రామ పంచాయతీలకు రావాల్సిన రూ.3,000 కోట్ల నిధులు 2026 మార్చి 31కి మురిగిపోనున్న నేపథ్యంలో, రాష్ట్ర కేబినెట్ ముందుగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తుది తీర్పు వచ్చిన తర్వాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై నిర్ణయం

# ఎయిర్‌బస్ ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్

మొదటి పేజి తరువాయి

సంస్థల వద్ద 338 ఏ320 మోడల్ విమానాలు ఉన్నట్లు గుర్తించామని వెల్లడించింది. వాటిలో 323 విమానాలు సర్వీసులో ఉండగా ఆరు మాత్రం నిర్వహణలో ఉన్నాయని పేర్కొంది. ఎయిరిండియాకు చెందిన 9 విమానాలకు మాత్రం సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ అవసరం లేదని డీజీసీఏ వివరించింది. ఇండిగో తన వద్ద ఉన్న మొత్తం 200 ఏ320 విమానాల్లోనూ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను పూర్తి చేసింది. సర్వీసులో ఉన్న 100 విమానాలకు ఎయిరిండియా సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను పూర్తి చేసింది. 23 ఏ320 విమానాలకు ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను పూర్తి చేసింది. సోలార్ రేడియేషన్ కారణంగా ఏ320 మోడల్ విమానాల్లో నియంత్రణకు సంబంధించిన కీలక డేటా దెబ్బతిందని, సాఫ్ట్‌వేర్‌లో మార్పులు అవసరమని ఎయిర్‌బస్ సూచించింది. దీంతో ఏ320 మోడల్ విమానాలను గ్రౌండింగ్ చేసి సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ పూర్తిచేయాలని దేశీయ విమానయాన సంస్థలను డీజీసీఏ ఆదేశించింది.

సన్?స్ట్రోక్ సాఫ్ట్‌వేర్ వ్యవస్థలు!

ఎయిర్‌బస్ ఏ320 విమానాల్లో సాఫ్ట్‌వేర్ వ్యవస్థను దెబ్బతీశాయి. తత్ఫలితంగా సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో ఈ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసుకోవాలని ఎయిర్‌బస్ కీలక హెచ్చరికలు జారీ చేసింది.




సాఫ్ట్‌వేర్ దెబ్బతినడానికి తీవ్రమైన సోలార్ రేడియేషన్ కారణమని అధికారులు తాజాగా తేల్చారు. ఏ320 మోడల్ విమానాల్లో నియంత్రణకు సంబంధించిన కీలక డేటా దెబ్బతిందని పేర్కొంది. అందువల్ల సాఫ్ట్‌వేర్‌లో మార్పులు సూచిస్తున్నామని ఎయిర్‌బస్ తెలిపింది. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా 6వేల ఎయిర్‌బస్ విమానాలకు సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడేషన్ అవసరమని సూచించింది. ఈ క్రమంలో ఏ320 విమానాల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. భారత్‌లోనే 200కు పైగా విమానాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో భారత్‌లోని అన్ని విమాన సంస్థలు ఆ మేరకు చర్యలు చేపట్టాలని పౌర విమానాల నియంత్రణ సంస్థ(డీజీసీఏ) ఆదేశాలు జారీచేసింది. ఎయిర్‌బస్ ప్రకటన నేపథ్యంలో తమ విమాన సర్వీసులకు సంబంధించి ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఎయిర్‌ఇండియా, ఇండిగో, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ తెలిపాయి. భారత్‌లో ఇండిగో వద్ద అత్యధిక ఏ320 మోడల్ విమానాలు ఉన్నాయి. ఎయిరిండియా, విస్తారా వంటి ఎయిర్‌లైన్లు కూడా ఈ విమానాలను నిర్వహిస్తున్నాయి. ఇప్పటివరకు 300లకు పైగా విమానాలకు సాఫ్ట్‌వేర్ అప్‌డేషన్? పూర్తయ్యిందని డీజీసీఏ వెల్లడించింది. ఆదివారం ఉదయం నాటికి అన్ని ప్రభావిత విమానాలకు అప్‌గ్రేడేషన్ పూర్తవుతుందని పేర్కొంది. ప్రస్తుతానికి ఈ ప్రక్రియ వల్ల విమానాలేవీ రద్దు కాలేదని, కొన్ని మాత్రం గంట నుంచి గంటన్నర ఆలస్యంగా నడుస్తున్నాయని వివరించింది.

గాల్లో ఉండగానే సమస్య!

ఈ ఏడాది అక్టోబర్ 30న మెక్సికోలో కాంకూన్ నుంచి నెవార్క్‌కు జెట్ బ్లూ ఏ320 అనే విమానం గాల్లో ఉండగానే అందులో సాంకేతిక సమస్య తలెత్తింది. విమానం ప్రయాణిస్తోన్న ఎత్తు ఒక్కసారిగా వేల అడుగులు తగ్గిపోయింది. దీంతో అప్రమత్తమైన పైలట్లు వెంటనే దారి మళ్లించారు. టంపాలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. దీంతో ఈ ఘటనపై ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ విచారణ చేపట్టింది. సోలార్ రేడియేషన్ వల్లే ఎలివేటర్ అండ్ ఎయిలిరాన్ కంప్యూటర్ సిస్టమ్‌లో మార్పులు జరిగాయని అధికారులు తాజాగా గుర్తించారు. దీని ప్రభావం వల్లే సాంకేతిక సమస్య వచ్చినట్లు నిర్ధారించారు.

## విజయవాడలో పెరిగిపోతున్న వాయు కాలుష్యం - నగరానికి మొక్కలే శ్రీరామరక్ష!

మొదటి పేజి తరువాయి

### కె.ఎల్.వర్సిటీ ప్రాంగణంలో పచ్చదనం

విజయవాడలో ఎన్ని చెట్లున్నాయని 2012లో నగరపాలిక లెక్కించి 1.38 లక్షలుగా ఉన్నట్లు లెక్క తేల్చింది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 2016లో చెట్లను లెక్కించి ఉన్నవే భారీగా తరిగిపోయాయని తేల్చారు. అందుకే విస్తృతంగా మొక్కలు నాటించాలని ప్రణాళికలను రూపొందించారు. నగరంలో ఏటా 20-50 వేల మొక్కలను పెంచాలనేదే ప్రధాన లక్ష్యం. ఈ ప్రక్రియ రెండేళు బాగానే నడిచింది. కాలువల వెంట వేలల్లో మొక్కలను నాటించారు. ముఖ్యంగా పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ విరివిగా నాటించారు. విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలకు మొక్కలను అందజేశారు. అంతేకాకుండా ఇంటికో మొక్క నాటాలని అవగాహనను అందరిలో కల్పించారు. కానీ వైఎస్సార్సీపీ హయాంలో పూర్తిగా దీనిని పక్కన పెట్టేశారు. మూడో అత్యధిక జనసాంద్రత: ప్రపంచంలోనే



అత్యధిక జనసాంద్రత నగరాల జాబితాలో 2016లోనే విజయవాడ మూడో స్థానానికి చేరింది. ఒక చదరపు కిలోమీటర్‌కు ఢాకా (బంగ్లాదేశ్) 44,100 మంది, హైదరాబాద్ (పాకిస్థాన్) 41,200 మందితో 1, 2 స్థానాల్లో ఉండగా విజయవాడ 31,200 మందితో మూడో స్థానంలో నిలిచింది. డెమోగ్రాఫియా సంస్థ (అమెరికా) ప్రపంచంలో ఐదు లక్షల జనాభా దాటిన నగరాలపై చేసిన అధ్యయన పలు వివరాలను సేకరించింది. విజయవాడ నగరంలో 15 లక్షల జనాభా ఉంటే కేవలం లక్ష చెట్లు మాత్రమే ఉన్నాయి. అంటే ఆక్సిజన్ కొరత ఏ స్థాయిలో ఉందో దీని ప్రకారం తేటతెల్లమవుతుంది. నగరానికి చుట్టుపక్కల అటవీ ప్రాంతాలు, కొండపై ఉండే చెట్లతో మనుగడ సాఫీగా సాగిపోతోంది. చెట్ల పెరుగుదలకు హెలికాప్టర్?తో విత్తనాలు: 1987లో జంధ్యాల శంకర్ మేయర్‌గా ఉన్నప్పుడు కొండలపై చెట్లు పెరగడానికి హెలికాప్టర్‌తో విత్తనాలను చల్లించారు. నేటికి చాలా చెట్లు అప్పటివే కావడం గమనార్హం. ప్రతి ఏటా 20-50 వేల మొక్కలు పెంచాలనే ప్రతిపాదనను నగరపాలిక మళ్లీ ఆరంభించాలి. విజయవాడ బెంజిసర్కిల్ పైవంతెన నిర్మాణ సమయంలో వేల చెట్లను తొలగించారు. ఆ కొరత తీర్చేలా ఇప్పుడు ఆ దిశగా అడుగులు పడాలి. దీనికితోడు ప్రతి ఏడాది వేసవిలో నమోదయ్యే 40-45 డిగ్రీల తీవ్రమైన ఎండలకు చెట్లు లేకపోవడమే ప్రధాన కారణంగా భావించవచ్చు. బెజవాడలో ఎండ కంటే వేడి గాలుల తీవ్రత రెండు డిగ్రీలు అధికంగా ఉంటుంది. చెట్ల లేమి, గాలిలో తేమ శాతం అసమతుల్యతే కారణంగా భావించవచ్చు.

## అంగారకుడి తరహా వాతావరణంలోనూ డ్రోన్లను ఎగరేశారు'- యువత శక్తిపై మోదీ ప్రశంసలు

మొదటి పేజి తరువాయి

ఆదివారం 'మన్ కీ బాత్' 128వ రేడియో షోలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ మేరకు పేర్కొన్నారు. ఇస్రో నిర్వహించిన డ్రోన్ కాంపిటీషన్‌కు సంబంధించిన ఒక వీడియోను తాను ఇటీవలే సోషల్ మీడియాలో చూసినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. మార్స్ తరహా వాతావరణంలోకి పుణె యువజనుల టీమ్ వదిలిన డ్రోన్ చాలాసార్లు పడిపోయిందని, అయినా వాళ్లు పట్టు విడవకుండా ప్రయత్నించి కొంతసమయం పాటు డ్రోన్ ఎగిరేలా చేయగలిగారని మోదీ తెలిపారు. వరుస వైఫల్యాల తర్వాత కొత్త ఆత్మ విశ్వాసం మొగ్గ తొడగడం ఆ యువజనుల కళ్లలో తనకు స్పష్టంగా కనిపించిందన్నారు. ఈ వీడియోను చూడగానే ఇస్రో నెట్‌వర్క్ నుంచి దారితప్పిన చంద్రయాన్-2 ల్యాండర్ విక్రమ్ తనకు గుర్తుకొచ్చిందని ప్రధాని చెప్పారు. చంద్రయాన్-2 వైఫల్యం తర్వాతే చంద్రయాన్-3 విజయవంతమైందని ప్రధాని గుర్తు చేశారు.

'ఆ వైఫల్యం శాస్త్రవేత్తలను నిలువరించలేకపోయింది'

'2019 సంవత్సరంలో చంద్రయాన్-2 మిషన్ ఫెయిల్ కావడంతో శాస్త్రవేత్తలు నిరాశకు లోనయ్యారు. ఆనాడు విక్రమ్ ల్యాండర్‌తో ఇస్రోకు కమ్యూనికేషన్ తెగిపోయింది. ఈ వైఫల్యం ఇస్రో శాస్త్రవేత్తలను నిలువరించలేకపోయింది. వైఫల్యం ఎదురైన రోజు నుంచే వారు చంద్రయాన్-3 భావి విజయం కోసం పక్కా ప్రణాళిక రచించడం మొదలుపెట్టారు. చివరకు చంద్రయాన్-3 సక్సెస్ అయింది. యువత, శాస్త్రవేత్తల బలమైన సంకల్పమే వికసిత భారత్‌కు పెద్ద బలం' అని ప్రధాని మోదీ చెప్పారు.

ఇన్ఫినిటీ క్యాంపస్‌తో అంతరిక్ష రంగానికి ప్రయోజనం

'హైదరాబాదీ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్‌కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్ వల్ల భారతదేశ అంతరిక్ష రంగానికి ప్రయోజనం కలుగుతుంది. భారత యువత ఆలోచనలో వచ్చిన మార్పుకు, యువశక్తి పెరిగిన తీరుకు ఈ మార్పులు నిదర్శనాలు. శాటిలైట్లు, జీపీఎస్, నావిగేషన్ సౌకర్యాలు లేని కాలాన్ని ఒక్కసారి ఊహించుకోండి. ఆ టైంలోనూ నావికులు భారీ నౌకలతో సముద్ర మార్గాల్లో రాకపోకలు సాగించేవారు. అత్యంత కచ్చితత్వంతో గమ్యస్థానాలకు చేరుకునేవారు. ఇప్పుడు ప్రపంచ పరిస్థితులు మారాయి. అయినప్పటికీ ఇంకా కొన్ని సవాళ్లు, ప్రశ్నలు మిగిలే ఉన్నాయి' అని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు.

### ప్రపంచంలోనే అతిపెద్ద లీప్ ఇంజిన్ ఎంఆర్ఓ

'కొన్ని రోజుల క్రితమే నేను ప్రపంచంలోనే అతిపెద్ద లీప్ ఇంజిన్ ఎంఆర్ఓ కర్మాగారాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించాను. విమానాల మరమ్మతులు, పునరుద్ధరణ, నిర్వహణ విభాగానికి అది ఊతమిస్తుంది. గత వారమే ఐఎన్ఎస్ మాహే నౌకను భారత నేవీకి అందించాం. భారత నౌకాదళం శక్తిని మరింత పెంచే దిశగా కసరత్తు జరుగుతోంది. ఈవిషయంలో అస్సలు రాజీపడం. మనదేశ యువత, శాస్త్రవేత్తల నిబద్ధత, సంకల్పశక్తిని చూస్తే నాకు చాలా గర్వంగా, ఉత్సాహంగా అనిపిస్తుంది. తేనెటీగల పెంపకం (ఎపీకల్చర్)పైనా ఇప్పుడు మన రైతులకు ఆసక్తి పెరుగుతోంది. 2030 కామన్వెల్త్ గేమ్స్‌కు



ఆతిథ్యమిచ్చే బిడ్‌ను భారత్ గెలవడం సంతోషకరం' అని మోదీ తెలిపారు.

'వందేమాతరం'తో స్వాతంత్ర్య కాంక్ష రగిలింది

జాతీయ గేయం వందేమాతరం 150వ వార్షికోత్సవాలు, పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో జరిగిన రాజ్యాంగ దినోత్సవం, అయోధ్య రామ మందిరంలో జరిగిన ధర్మ ధ్వజారోహణ కార్యక్రమం గురించి కూడా 'మన్ కీ బాత్'లో మోదీ ప్రస్తావించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో 'వందేమాతరం' గేయం పోషించిన కీలక పాత్రను ఆయన వివరించారు. ఆ గేయం దేశభక్తుల్లో ఆత్మగౌరవాన్ని, స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిందని తెలిపారు. నేటికీ ఆ గేయం ప్రతీ భారతీయుడి మదిలో సగర్వంగా నిలిచి ఉందన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణే పరమావధిగా పనిచేస్తామని మోదీ చెప్పారు.

## దేశ చరిత్రలోనే అతిపెద్ద భూ కుంభకోణం.. రాహుల్ గాంధీకి కేటీఆర్ సంచలన లేఖ

మొదటి పేజి తరువాయి



కేటీఆర్ అన్నారు. ఈ అవినీతి విధానం కారణంగా అత్యంత విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థలు వాటి అసలు మార్కెట్ విలువలో నామమాత్రపు ధరకే పూర్తిగా సొంతం చేసుకోవడాని వీలు కల్పిస్తుందని, దీనివల్ల తెలంగాణ ప్రజలకు రూ.5 లక్షల కోట్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.

మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తాం: మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ నగరంలోని బాలానగర్, జీడిమెట్ల, సనత్‌నగర్, ఉప్పల్, మల్లాపూర్, రామచంద్రాపురం, హయత్‌నగర్ వంటి కీలక క్లస్టర్‌లలో మునుపటి ప్రభుత్వాలు సుమారు 9,300 ఎకరాల పారిశ్రామిక భూమిని కేటాయించాయని కేటీఆర్ తన లేఖలో వివరించారు. ఈ భూములను మొదట పారిశ్రామిక వృద్ధి, ఉపాధి కల్పన మరియు దీర్ఘకాలిక ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి రాయితీ ధరలకు ఇచ్చారని పేర్కొన్నారు. అయితే, కొత్త కింద, పారిశ్రామిక భూములను కలిగి ఉన్నవారు ఇప్పుడు ఆ భూములను వాణిజ్య లేదా నివాస జోన్‌లుగా మార్చుకోవడానికి (సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం) విలువలో కేవలం 30% మాత్రమే చెల్లిస్తే చాలు అని ఆయన ఆరోపించారు. ప్రస్తుత మార్కెట్ ధరలు చాలా రెట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ, ఈ విధానం ప్రజాలకు దక్కాల్సిన ఆస్తులను తక్కువ ఖర్చుతో ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి, లక్షల కోట్ల విలువైన భూమిని నామమాత్రపు ధరకు క్రమబద్ధీకరిస్తుందని కేటీఆర్ లెక్కలు ఆరోపించారు.

ఉచిత పథకాలతో తెలుగు రాష్ట్రాలకు ఇప్పుడు తెలిసొస్తోంది.. ఆర్బీఐ మాజీ గవర్నర్ సంచలన వ్యాఖ్యలు

వేల కోట్ల విలువైన ఆస్తుల మార్పిడికి 45 రోజుల్లో ఫాస్ట్-ట్రాక్ ఆమోదాలు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయంపై కూడా కేటీఆర్ సందేహాలు వ్యక్తం చేశారు. ఇంత తొందరపాటుతో కూడిన ప్రక్రియలో పారదర్శకతలేదని, కేవలం డబ్బులు దండుకోవాలని మాత్రం వలననే సరైన విచారణ లేకుండానే ఈ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారా దత్తం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యొక్క తొందరపాటుతనం, ఈ మొత్తం పాలసీలో దాగున్న రాజకీయ అవినీతి అనేక ప్రశ్నలను లేవనెత్తుతుందని కేటీఆర్ అన్నారు.

హైదరాబాద్‌లో దారుణం.. నర్సరీ విద్యార్థిని కాళ్ళ కిందేసి తొక్కిన స్కూల్ ఆయా

ఔటర్ రింగ్ రోడ్ వెలుపలికి కాలుష్య పరిశ్రమలను తరలించాలనే ఈ విధానం యొక్క లక్ష్యం పేరు చెప్పి తప్పుడు దారిలో లక్షల కోట్ల తెలంగాణ సంపదను దోచుకునేందుకు పక్కా ప్లాన్ కాంగ్రెస్ ప్రభుత్వం వేసింది అన్నారు. పరిశ్రమల తరలింపు ప్రధాన లక్ష్యం అయితే, ఇది మొత్తం పరిశ్రమలకు ఒక పాలసీ నిర్ణయంగా కాకుండా పూర్తి స్వచ్ఛందంగా నచ్చిన వారు మాత్రమే దరఖాస్తు చేయాలనడం, ఒక్కొక్క దరఖాస్తు వారీగా ప్రత్యేకంగా ప్రభుత్వం భూముల ట్రాన్స్ఫర్ కి ఆమోదం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం, ప్రస్తుతం ఉన్న పరిశ్రమల తరలింపుకు ఎలాంటి గడవు నిర్ధారించకపోవడం, అసలు పరిశ్రమలు తరలి వెళ్తాయా లేదా అన్న అంశాన్ని ప్రకటించకపోవడం వంటి అనేక లోపభూయిష్ఠమైన పాలసీని కేవలం డబ్బులు దండుకోవడమే ఏకైక లక్ష్యంగా తీసుకువచ్చిందన్నారు. తరలించాలనుకునే పరిశ్రమలకు ప్రత్యామ్నాయ స్థలాలను ఈ విధానం గుర్తించలేదని, ఈ భూముల ట్రాన్స్ఫర్ వలన కలిగి ఆవరణ ప్రభావాన్ని పరిగణలోకి తీసుకోకపోవడం వంటి లోపాలు పాలసీలో ఉన్నాయని కేటీఆర్ లేఖలో ప్రస్తావించారు. దీనివల్ల నగరంలో కొత్త పారిశ్రామికాభివృద్ధికి బదులుగా, పాత పారిశ్రామిక యూనిట్ల స్థానంలో ఆకాశహర్మ్యాలు మరియు వాణిజ్య సముదాయాలు పెరిగే అవకాశం ఉందని కేటీఆర్ హెచ్చరించారు.

సర్పంచ్ ఏకగ్రీవాలపై మంత్రి జూపల్లి సంచలన వ్యాఖ్యలు

ఈ విధానం "కొద్దిమంది కాంగ్రెస్ నాయకులు, పలుకుబడి గల రియల్ ఎస్టేట్ గ్రూపులు మరియు ముఖ్యమంత్రికి సన్నిహితంగా ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్తలకు, కుటుంబంలోని వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చే విధంగా రూపొందించబడింది. వీరందరికీ నామమాత్రపు ధరకి రాజధాని నగరంలోని అత్యంత విలువైన భూములను పొందడానికి రూపొందించిన పాలసీ అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పెద్దలు అవినీతి కోసం డబ్బుల కట్టల కోసం తీసుకువచ్చిన ఈ పాలసీ ముమ్మాటికి తెలంగాణ ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేయడమే అన్నారు. మునుపటి బీఆర్ఎస్ ప్రభుత్వంతో ప్రస్తుత పరిస్థితిని ప్రస్తావించిన కేటీఆర్, తమ ప్రభుత్వం భూ వినియోగ మార్పిడికి పారిశ్రామిక యూనిట్లు విలువలో 100 నుండి 200 శాతం చెల్లించాలని కఠినమైన నిబంధనలను అమలు చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాకు సరైన పరిహారం అందేలా చూసుకుందని వివరించారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిబంధనలు తొలగించి, తెలంగాణను "కాంగ్రెస్ పార్టీకి మరియు కాంగ్రెస్ పార్టీ నేతల అనుచరులకు ఏటీఎం"గా మార్చేశారని, తద్వారా ప్రజా సంపదను దోచుకోవడానికి ఈ పాలసీని రూపొందించారని కేటీఆర్ ఆరోపించారు. చివరిగా, కేటీఆర్ రాహుల్ గాంధీకి రెండు కీలక ప్రశ్నలు సంధించారు. మొదటిది, ఈ పెద్దఎత్తున జరుగుతున్న అక్రమాల గురించి ఇప్పటివరకు తెలియకుంటే కనీసం ఇప్పుడైనా తెలంగాణలో జరుగుతున్న ఐదు లక్షల కోట్ల అవినీతి స్కామ్‌ని అడ్డుకోవాలన్నారు. లేకుంటే దేశ చరిత్రలోనే అతిపెద్ద భారీ భూ కుంభకోణంలో రాహుల్ గాంధీ మౌనంగా ఉంటే తనకు తన పార్టీకి భాగస్వామ్యం ఉన్నదని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అనుమతితోనే ఈ ఐదు లక్షల కోట్ల భూకుంభకోణం తెలంగాణలో జరుగుతున్నదని భావించాల్సి ఉంటుందన్నారు. రాహుల్ గాంధీ ఈ అంశంలో ఇప్పటికైనా మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ భారీ అవినీతికి అడ్డుకట్ట వేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తన అవినీతి కోసం తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెడతామంటే ఒప్పుకునేది లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం పైన బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందన్నారు. తను రాస్తున్న ఈ బహిరంగ లేకకు రాహుల్ గాంధీ మరియు కాంగ్రెస్ పార్టీ ఇచ్చే సమాధానం తెలంగాణ ప్రయోజనాలను కాపాడే విధంగా ఉంటుందా లేదా ప్రజల ఆస్తులను దోచుకుంటున్న తమ పార్టీ నేతలకు అండగా నిలబడేలా మౌనం మాత్రమే సమాధానంగా వస్తుందా అన్నది ప్రజలు గమనిస్తారని కేటీఆర్ తన లేఖన ముగించారు.

## సూక్ష్మ రుణాలు తగ్గుముఖం

హైదరాబాద్: దేశవ్యాప్తంగా సూక్ష్మ రుణాల జారీ మందగిస్తోంది. కొత్త రుణాల మంజూరు తక్కువగా ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ఏడాది సెప్టెంబరు నెలాఖరు నాటికి 36 రాష్ట్రాలు/ కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 718 జిల్లాల్లో బ్యాంకులు, మైక్రోఫైనాన్స్ సంస్థలు, ఎన్‌బీఎఫ్‌సీలు (బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు) జారీ చేసిన సూక్ష్మ రుణాల మొత్తం రూ.3,39,510 కోట్లకు దిగివచ్చింది. క్రితం ఏడాది ఇదేకాలం నాటికి ఈ మొత్తం రూ.4,08,049 కోట్లు ఉండటం గమనార్హం. దీంతో పోల్చితే సూక్ష్మరుణాల మొత్తం 16.8 శాతం తగ్గినట్లు తెలుస్తోంది. బిహార్‌లో అధికంగా..: సూక్ష్మ రుణాల మార్కెట్లో మైక్రోఫైనాన్స్ (ఎన్‌బీఎఫ్‌సీ-ఎంఎఫ్ఐ) సంస్థలు 39.2 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉన్నాయి. బ్యాంకుల వాటా 31.4 శాతం కాగా, ఎన్‌బీఎఫ్‌సీలకు మిగిలిన వాటా ఉంది. రుణాల జారీలో బిహార్ రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. తదుపరి స్థానాల్లో తమిళనాడు, ఉత్తరప్రదేశ్ ఉన్నాయి. సూక్ష్మరుణాల మొత్తం వరుసగా ఆరో త్రైమాసికంలోనూ తగ్గుముఖం పట్టటం గమనార్హం. మైక్రోఫైనాన్స్ సంస్థలకు నిధుల లభ్యత తగ్గిపోవటం దీనికి ప్రధాన కారణమని మైక్రోఫైనాన్స్ ఇండస్ట్రీ నెట్‌వర్క్ (ఎంఎఫ్ఐఎన్) సీఈఓ, డైరెక్టర్ డాక్టర్ అలోక్ మిశ్రా అన్నారు. దీనివల్ల దాదాపు 50 లక్షల మంది వినియోగదార్లు సంఘటిత రుణాల జారీ రంగం నుంచి బయటకు వెళ్లిపోయినట్లు అవుతోందని ఆందోళన వెలిబుచ్చారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారు ఎమ్మెల్యే రేవూరి...

గవిచర్ల గ్రామానికి చెందిన 50 మంది బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరిక





**అక్షర విజేత: హన్మకొండ/గవిచర్ల :** ఆదివారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం యందు సంగెం మండలం గవిచర్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ వార్డ్ మెంబర్ పెంతల మోహన్ %డ% బిఆర్ఎస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కొండోజు జగదీశ్ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకి గుర్తింపు లభిస్తుందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వైపే ప్రజలు చూస్తున్నారని గ్రహించి, బి.ఆర్.ఎస్ %డ% బిజెపి పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.అలాగే, కొత్తగా చేరిన కార్యకర్తలకు స్వాగతం పలుకుతూ పాత, కొత్త లేకుండా అందరూ కలిసి కట్టుగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీలకు చేరిన వారిలో పెంతల శ్రీనివాస్, సుధాకర్, కర్ణాకర్, సతీష్, మహేష్, బుచ్చిరెడ్డి, సాంబరాజు దాదాపు 50 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

## గ్రామ అభివృద్ధి దేశ అభివృద్ధి

ఏకగ్రీవమైన గ్రామ సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలిపిన తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





**అక్షర విజేత తాండూరు :** గ్రామ అభివృద్ధికి నా సహకారం ఎప్పటికీ ఉంటుంది. మీరందరూ కలిసిగట్టుగా గ్రామ అభివృద్ధికి తోడ్పడుదాం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తాండూర్ నియోజకవర్గం లోని యాలాల్ మండలం లక్ష్మీ నారాయణ పూర్ గ్రామ సర్పంచ్ గుర్రాల నాగమణి ఏకగ్రీవం కావడంతో వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా తాండూరు మండలం చిట్టి ఘనపూర్ గ్రామ సర్పంచ్ పటేల్ విజయ్ కుమార్ ఏకగ్రీవం కావడంతో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు

## కీతవారిగూడెంలో బిజెపి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం



**అక్షర విజేత గరిడేపల్లి :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అన్ని గ్రామాల్లో బలోపేతం కావాలని మండల పార్టీ అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు సూచించారు. కీతవారిగూడెం బృందావన ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల భిక్షం, జిల్లా ప్రధాన కోశాధికారి తాళ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ప్రతి గ్రామంలోనూ బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపాలని సూచించారు. సర్పంచ్‌గా పోటీ చేయనున్న అభ్యర్థులకు పలు దిశానిర్దేశాలు చేసి, అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల ఉపాధ్యక్షులు మేకపోతుల వీరప్రసాద్, జనిగల శ్రీనివాస్ గౌడ్, చిత్తలూరు సామయ్య, కాంపాటి రాజు, నర్సింగ్ నాగసైదులు, కుక్కడపు లక్ష్మయ్య, పోలిశెట్టి అంజయ్య, చంద్రశేఖర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మలోతు నర్సింహా, గుండు బాలకృష్ణ, గంగాధర్, వినయ్ కుమార్, రావుల ఆంజనేయులు, జనీకం రాంరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు

## వెలిదండ సర్పంచ్‌గా అభ్యర్థిగా మేకల కనకారావు ఏకగ్రీవం నిలబెట్టడం జరిగింది



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండలంలోని వెలిదండ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీల మద్దతుతో స్వతంత్ర అభ్యర్థి మేకల కనకారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వక్కవంతుల పార్థసారథి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పెండెం వీరస్వామి గౌడ్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు పోటు లక్ష్మయ్య మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం, గ్రామంలో అధికార పార్టీ అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రత్యామ్నాయంగా ప్రజలపక్ష రాజకీయంగా మేకల కనకారావును ఉమ్మడి అభ్యర్థిగా ముందుకు తీసుకొచ్చామని తెలిపారు. అభ్యర్థి గెలిస్తే గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ మౌలిక వసతుల విస్తరణ, విద్య%-%వైద్య రంగాల అభివృద్ధి, గ్రామ మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపడతారని పేర్కొన్నారు. మేకల కనకారావును భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా గ్రామ ప్రజలను వారు కోరుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు, మహిళలు, గ్రామీయులు పాల్గొన్నారు.

## శ్రీ గురు దత్తాత్రేయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

డిసెంబర్ 1న దత్తాత్రేయ నవగ్రహ, నాగుల విగ్రహాల ఊరేగింపు

డిసెంబర్ 2న గణపతి పూజ శ్రీదత్త సహస్రనామ యజ్ఞం

డిసెంబర్ 3న దేవతల అవాహనం మంగళహారతి మంత్ర పుష్పము

మాజీ కౌన్సిలర్, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త జైదుపల్లి మురళి





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** శ్రీ గురు దత్తాత్రేయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మాజీ కౌన్సిలర్ జైదుపల్లి మురళి అన్నారు.డిసెంబర్ 1న ( సోమవారం) సాయంత్రం 4 గంటలకి దత్తాత్రేయ నవగ్రహ, నాగులా విగ్రహాల ఊరేగింపు ఉంటుందని మాజీ కౌన్సిలర్, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త జైదుపల్లి మురళి అన్నారు. ఆదివారం రాజీవ్ గృహకల్ప మాజీ కౌన్సిలర్, దత్తాత్రేయ స్వామి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త జైదుపల్లి మురళి అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా కేంద్రంలోని దత్తాత్రేయ నగర్ రామయ్య గూడా, రాజీవ్ గృహకల్ప రోడ్ మహిళా పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న నూతన దత్తాత్రేయ స్వామి ఆలయంలో డిసెంబర్ 1న ఉదయం గీత పారాయణం, డిసెంబర్ 2న ఉదయం గణపతి పూజ శ్రీ దత్త సహస్ర నమ యజ్ఞం 3న ఉదయం దేవతల అవాహనం, మంగళ హారతి, మంత్రపుష్పము డిసెంబర్ 4న దత్తాత్రేయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించబడునని అన్నారు. ప్రతిరోజు మధ్యాహ్నం అన్న ప్రసాదం ఉంటుందని ప్రతి ఒక్కరు పూజా కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించాలని అన్నారు.

## సమాజాన్ని సక్రమ మార్గంలో నడపడంలో స్త్రీ పాత్ర ప్రధానమైనది







మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** సమాజాన్ని సక్రమ మార్గంలో నడపడంలో స్త్రీ పాత్ర ప్రధానమైనదని వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఆదివారం శిశు మందిర్ పూర్వ విద్యార్థిని శారదా దయానిధి ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని శిశుమందిర్ పాఠశాలలో నిర్వహించిన సప్త శక్తి సంగం మహిళా మాతృమూర్తుల సమ్మేళనం కార్యక్రమానికి చిగుళ్లపల్లి మంజుల రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంజుల రమేష్ మాట్లాడుతూ,సాక్షాత్తు శ్రీ మహాలక్ష్మి అమ్మవారి రూపం స్త్రీ అన్నారు. అలాంటి స్త్రీ సమాజంలో కీర్తి మంతురాలుగా జీవించాలి అన్నారు. ఒక కుటుంబంలో సిరి సంపదలు ఉండాలంటే స్త్రీ చేతిలోనే ఉంటుంది అన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ భారతదేశ కీర్తిని ప్రపంచ స్థాయిలో నిలబెట్టడం జరుగుతుందని అన్నారు. ఈమధ్య పాకిస్తాన్ తో జరిగిన యుద్ధం సందర్భంగా ఆపరేషన్ సింధూర్ లో కూడా దేశ ప్రధాని నరేంద్ర మోడీ మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే సమాజాన్ని సన్మార్గంలో నడిపే శక్తి ఒక స్త్రీకి మాత్రమే ఉంది అని మంజుల రమేష్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శ్రీదేవి సదానంద్ రెడ్డి పాల్గొనగా, వక్తలుగా విశ్వ విందు పరిషత్ జిల్లా కార్యదర్శి శ్రీలతారెడ్డి, విశ్వవిందు పరిషత్ దుర్గా వాహిని ప్రముఖులు వాణి సక్కుబాయి పాల్గొని, స్త్రీ గొప్పతనం గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని శిశు మందిర్ పూర్వ విద్యార్థిని ప్రసన్న, నిర్వహించగా, శిశు మందిర్ పాఠశాల సహా ప్రధానచార్యులు సౌజన్యతో పాటు శిశు మందిర్ పూర్వ విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గరిడేపల్లి గ్రామ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా పెండెం శోభ ఎంపిక



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి గ్రామానికి బీఆర్ఎస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థిగా పెండెం శోభ ధనయ్య గౌడ్‌ను ఆదివారం ఎన్నుకున్నారు. గరిడేపల్లి మండల కేంద్రంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆమె అభ్యర్థిత్వాన్ని ఏకగ్రీవంగా ఖరారు చేశారు. ఈ సందర్భంలో వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, "గరిడేపల్లి మండలంలోని 32 గ్రామాల్లో బీఆర్ఎస్‌కు భారీ మెజారిటీ వస్తుందనే నమ్మకం ఉంది. మాజీ సీఎం కేసీఆర్ అమలుచేసిన అభివృద్ధి పథకాలకు ప్రజల్లో ఇంకా మంచి ఆదరణ ఉంది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయని పథకాలు ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇవే బీఆర్ఎస్ విజయానికి నిదర్శనం" అని చెప్పారు. అలాగే గ్రామంలో 14 వార్డులు ఏకగ్రీవంగా బీఆర్ఎస్ ఖాతాలో పడినట్లు నేతలు వెల్లడించారు. కార్యక్రమానికి గ్రామ, మండల స్థాయి నేతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పాల్గొన్న వారిలో గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రధాని సైదులు, మాజీ ఎంపీటీసీ స్వప్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెండెం వీరయ్య గౌడ్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి లల్లీ, మండల ఉపాధ్యక్షులు పెండెం వెంకట్రాములు, మాజీ గ్రామ ఉపాధ్యక్షులు గంధం కృష్ణ, గ్రామ యువజన అధ్యక్షుడు పెండెం వినోద్, కార్యకర్తలు, వార్డు సభ్యులు కానుగు నాగేష్, బండ్ల గోపాల్, అప్పయ్య, పిట్ట నరసయ్య, పిచ్చయ్య, ప్రధాని వెంకన్న, వీరస్వామి, శ్రీను, జానకి రాములు, రామకృష్ణ, సతీష్, కొప్పుల శేషరెడ్డి, కడియం ధనమూర్తి రెడ్డి, హుస్సేన్, నాగరాజు తదితరులు ఉన్నారు.

## దుండిగల్ బౌరంపేటలో సతీష్ సొసైటీ కె బ్లాక్ ప్లాట్ యజమానుల ఆందోళన భూ కబ్జా ప్రయత్నాలు నిలిపివేయాలని డిమాండ్






**అక్షర విజేత, దుండిగల్ :-** మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట గ్రామంలోని సతీష్ సొసైటీ కె బ్లాక్ ప్లాట్ యజమానులు తమ భూములను రక్షించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. సర్వే నెం. 259, 260, 262లోని ప్లాట్లు 1984%-%1996 మధ్య అసలైన భూయజమానుల జిపిఏ ద్వారా కొనుగోలు చేసి అప్పటి నుంచి తమ స్వాధీనంలో ఉన్నాయని ప్లాట్ ఒనర్లు తెలిపారు.భూముల విలువలు పెరగడంతో కొంతమంది వ్యక్తులు నకిలీ దస్తావేజులు సృష్టించి ప్లాట్లను కబ్జా చేసేందుకు కుట్ర చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ వివాదం సంబంధించి జరిగిన కేసులో జిల్లా కోర్టు (%ఖువ చీశీ%. 584/1999) ప్లాట్ యజమానులే అసలైన హక్కుదారులని స్పష్టమైన తీర్పు ఇచ్చింది.ప్లాట్‌లు చుట్టూ పహారీ గోడలు నిర్మించబడినట్లు, కొందరు యజమానులు ఎల్ఆర్ఎస్ తీసుకున్నట్లు, మున్సిపాలిటీ ఇంటి నంబర్లు జారీ చేసినట్లు, గత మూడు సంవత్సరాలుగా ట్యాక్స్ కూడా చెల్లిస్తున్నామని వారు తెలిపారు. అయినప్పటికీ, స్థానిక మున్సిపల్ రెవెన్యూ అధికారుల సహకారంతో ముందస్తు తేదీలతో అక్రమ నోటీసులు పంపించి బెదిరిస్తున్నారని యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు ప్లాట్ యజమానుల డిమాండ్లు సమగ్ర విచారణ జరిపి భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి.మున్సిపల్%-%రెవెన్యూ అధికారుల పాత్రను విచారించాలి.తమ ప్లాట్లపై రక్షణ కల్పించి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి.సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది.మున్సిపల్, రెవెన్యూ అధికారుల విభాగీయ భద్రతా ధ్రువీకరణ జరిపి, అసలు పత్రాల పరిస్థితి పరిశీలించి నకిలీ పత్రాల ఉత్పత్తిలో పాలుపోసిన వారిని గుర్తించాలి కోరారు ఈ కార్యక్రమంలో కె బ్లాక్ అసోసియేషన్ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం




**అక్షర విజేత ఖమ్మం :** ఖమ్మం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పెవిలియన్ గ్రౌండ్ నందు ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సహకారంతో నడక సాధకులకు ఉచిత బిపి,షుగర్ మరియు కంటి పరీక్షలను నిర్వహించి ఆరోగ్య అవగాహన కలిగించిన డాక్టర్లు లైన్స్ క్లబ్ సభ్యులు ఈ సందర్భంగా పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రామనాధం, రాకం శ్యామ్ బాబు మాట్లాడుతూ. నేటి సమాజంలో ప్రతి మనిషి ఏదోక అనారోగ్య సమస్యతో ముఖ్యంగా బిపి, సుగర్ లాంటి సమస్యలుతో నతమతమవుతున్నారని అనారోగ్య సమస్యల పరిష్కారానికి ప్రతి రోజూ ఉదయం లేదా సాయంత్రం నడక మరియు యోగా వంటి ఆసనాలు వేయడం సంపూర్ణ ఆరోగ్యానికి మేలు చేస్తాయని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నిరంతరం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏదోక కార్యక్రమం నిర్వహించడం జరిగుతుందని ఈరోజు ఉదయం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని కార్యక్రమంలో నడక సాధకులు పెద్ద సంఖ్యలో హాజరై వివిధ రకాల పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ దుర్గ నాగేశ్వరావు, డాక్టర్ ఏ.రాంబాబు. గోవర్ధన్ విశ్వేశ్వరరావు లతో పాటు పెవిలియన్ గ్రౌండ్ నడక సాధకుల కమిటీ సభ్యులు విజయ్, దామోదర్ రెడ్డి ,వెంకట్ బాబు,షఫీ,నరసింహారావు,మంద వెంకటేశ్వర్లు మురళీ, రమా శేఖరం,సబిత,సావిత్రి,కళావతి,లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సంఘంపై ఆరోపణలను ఖండిస్తున్నాం

### తెలంగాణ రాష్ట్ర నేషనల్ మజ్దూర్ యూనియన్ రీజినల్ సెక్రెటరీ ఎల్. రామకృష్ణారావు




**అక్షర విజేత ఖమ్మం:-** తమ యూనియన్ పై తప్పుడు ఆరోపణలను ఖండిస్తున్నామని తెలంగాణ నేషనల్ మజూర్ యూనియన్ రీజినల్ సెక్రెటరీ ఎల్. రామకృష్ణారావు పేర్కొన్నారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 22వ తేదీన కార్యాలయం ముందర యూనియన్ కు సంబంధంలేని వ్యక్తులు ధర్నా నిర్వహించి ఆధారాలు లేని ఆరోపణలు చేసిన విషయాన్ని ఖండిస్తున్నామని అన్నారు. దీనిలో భాగంగా ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజురు పేరు మీద ధర్నా చేస్తూ వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. యూనియన్ సంబంధం లేనివారు, ఏనాడూ జెండా మోయని వారు ధర్నాలో మాట్లాడటం విచిత్రంగా ఉందన్నారు. దీనిలో భాగంగా పాండురంగారావు, చక్రధర్, బి వి రావు, భద్రం మాట్లాడిన మాటలు వందకి వంద శాతం అవాస్తవాలన్నారు. ఈ నలుగురు వ్యక్తులు మా యూనియన్ పై ఆరోపణ చేయడం తగదు అన్నారు. న్యాయ వ్యవస్థలోని అంశాన్ని మాట్లాడటం అనేది న్యాయ పరిధిని దాటినట్లు ఉంటుందన్నారు. యూనియన్ కి సంబంధంలేని వ్యక్తులు మాట్లాడటం తగదు అన్నారు. తెలంగాణ యూనియన్ వారి విషయానికి సంబంధించి ఆంధ్ర యూనియన్ పేరుతో మాట్లాడటమనేది సహించే విషయం కాదన్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవడంతో పాటుగా ఫిర్యాదు, పరువు నష్టం దావా కూడా వేయడం జరుగుతుందన్నారు. మాకు జెండాపై మమకారం ఉందని, ఎన్నో సంవత్సరాలుగా సంఘానికి సేవలు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం ప్రెస్ మీట్ కార్యక్రమంలో రీజినల్ ప్రెసిడెంట్ ఆర్ టి రావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కె వినాయక రావు, రమేష్, రవీందర్ పాల్గొన్నారు.

# " రండి మసీదును సందర్శించండి" కార్యక్రమం

### అన్య మతస్తులను మసీదులోకి ఆహ్వానించిన జమాతే ఇస్లామి హింద్





**అక్షర విజేత ఖమ్మం:-** జమాతే ఇస్లామీ హింద్ సెంట్రల్ శాఖ, ముతవల్లి జామా మస్జిద్ సమ్యుక్త ఆధ్వర్యంలో ఈరోజు అన్యమతస్తులను ఆహ్వానించి కమాన్ బజార్ లోని జామియా మసీదులో రండి... మసీదును సందర్శించండి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం ఒంటిగంట నుండి రెండింటి వరకు కమాన్ బజార్ లోని హిందూ సోదరులను మరియు క్రైస్తవ సోదరులను ప్రేమపూర్వకంగా మసీదుకు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి మసీదును చూపించి నమాజ్ ఆచరణ విధానం , వుజూ చేసే విధానాన్నివివరించడం జరిగింది. ఈ సందర్భంగా సందర్శకులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సందర్శకులు ఈ వినూత్న కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇలా మసీదును సందర్శించడం చాలా ఆనందంగా ఉందని ఇలాంటి కార్యక్రమాల వల్ల సమాజంలో సోదర భావం మతసామరస్యం పెంపొందడంతోపాటు అపార్థాలు తొలగిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ ఇలియాస్ ,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్, జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా ,ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, సెంట్రల్ అధ్యక్షులు ఇంతియాజ్ , నార్త్ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్ షరీఫ్, సౌత్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్, వెస్ట్ అధ్యక్షులు అబ్దుస్ సుబుర్, ,జిల్లా మీడియా సెక్రెటరీ అబ్దుల్ మలిక్ ,జామా మస్జిద్ బాధ్యులు మహేమూద్ , హంజా, ఎంపీజే రాష్ట్ర ఉపాధ్యక్షులు మొహమ్మద్ ఖాసిం,ఐట రీజనల్ సెక్రెటరీ మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్ సభ్యులు ఖలీల్ అహ్మద్ ఖాన్,ఫయాజ్,షేక్ ఇలియాస్, నజముద్దీన్ ,అబ్దుల్ రజాక్, గౌస్,ఎజాజ్, యాసర్ అహ్మద్, గఫూర్, కబీర్ ఖాన్ మరియు ముస్లిమేతర సోహుదర్లు పాల్గొన్నారు.

# సాంబశివరావు సేవలు మరువలేనివి

### నివాళులర్పించిన మేకల మల్లి బాబు యాదవ్



**అక్షర విజేత ఖమ్మం:-** మాజీ మంత్రి దివంగత నేత రా%శీ% రెడ్డి వెంకటరెడ్డి ప్రధాన శిష్యుడు, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ యువజన అధ్యక్షులు, ప్రముఖ పత్రిక విలేఖరి ముక్తి సాంబశివరావు ఇటీవల హార్ట్ ఎటాక్ తో మరణించారు. ఈరోజు జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మల్లి బాబు యాదవ్ పాల్గొని సాంబశివరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన అనంతరం మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ సాంబశివరావు మరణం వ్యక్తిగతంగా నాకు తీరని లోటని, పీసా లాంటి చట్టాలపై ఎంతో అవగాహన కలిగిన వ్యక్తి అని, వారు కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని, వివిధ పత్రికలలో విలేకరిగా పని చేస్తూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన వ్యక్తి అని, అలాంటి వ్యక్తి లేకపోవడం, గుండె వ్యాధితో మరణించడం చాలా దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో హార్ట్ ఎటాక్ తో చిన్న పెద్ద తేడా లేకుండా అనేకమంది మరణిస్తున్నారని, ముఖ్యంగా యువకులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, సాధ్యమైనంతవరకు ఇంటి ఆహారాన్ని స్వీకరించాలని, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వలన ఇలాంటి అకస్మాత్తు మరణాలకు దూరంగా ఉండవచ్చు అని వైద్యులు సూచిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీఎంపీటీసీ జగన్నాథ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, తోటకూరి శివయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, గుజ్జర్లపూడి రాంబాబు దమ్మాలపాటి సత్యం, రాందాసు సుమన్ సీతారాములు బావ్ సింగ్, బాదావత్ నాగరాజు, సరిరా%శీ% తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు సమిష్టిగా పనిచేయండి.!







### నర్సాపూర్ ఎమ్మెల్యే సున్నిత లక్ష్మారెడ్డి.!!

**అక్షర విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆదేశను సారము శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ మండలంలోని వివిధ గ్రామాల బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి హాజరైనారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఐక్యమత్యంతో ఉండి అధిక స్థానాలు గెలవాలని, అన్నారు మాజీ సీఎం కేసీఆర్ ఆయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. ఎన్నికల్లో దొంగ హామీలు ఇచ్చి గద్దెనికి ప్రజలను రైతులను మహిళలను మోసం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మెదక్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ ,తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గౌరె వెంకట్ రెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళా సంఘాల ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

### ఆర్థిక, హార్దిక సహకారాలు అందించండి

### ఐద్వాజిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ పిలుపు



**అక్షర విజేత వైరా :-** అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం 14 వజాతీయమహాసభలు 2026 జనవరి 25 నుండి 28 తేదీల వరకు హైదరాబాదులో జరగనున్నాయని ఈ మహాసభలు జయప్రదం కొరకు ప్రజలు ఆర్థిక,హార్థిక సహకారాలు అందించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, వైరా మండల అధ్యక్షురాలు బాణాల వెంకటరమ పిలుపునిచ్చారు. హైదరాబాద్ లో జరిగే ఐద్వా జాతీయ మహాసభలు విజయవంతం చేయాలని కోరుతూ వైరా మండలంలోని పలు గ్రామాలను పర్యటించడం జరిగింది. దాచాపురం, గన్నవరం గ్రామాల్లో జరిగిన శాఖ సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ నాలుగు రోజులపాటు జరిగే ఈ మహాసభల్లో దేశవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యలను చర్చించి రూపొందించబోయే భవిష్యత్తు కార్యక్రమాల కు దిశా నిర్దేశం చేయనున్నారని వారు అన్నారు. మహిళలపై పెరుగుతున్న వేధింపులు అత్యాచారాలు, హింస నేటికీ కొనసాగుతూ సమాజాన్ని సవాల్ చేస్తున్నాయని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులకు హింసలకు వ్యతిరేకంగా మహిళల పక్షాన నికరంగా నిలబడి పోరాడే సంఘం ఉందంటే అది అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) మాత్రమేనని అన్నారు. మహిళల సమస్యలపై పోరాటం చేస్తున్న ఐద్వా పిలుపుని అందుకొని మహిళలందరూ పోరాటాలకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దాచాపురం గ్రామ అధ్యక్ష కార్యదర్శులు మాగంటి సుందరమ్మ మాగంటి నాగమణి, గన్నవరం ఐద్వ కార్యదర్శి కారుమంచి నాగమణి , కారుమంచి జయరాణి, మరియమ్మ, విజయమ్మ, కారుమంచి వెంకట్రావమ్మ, నాగరాణి, మాగంటి భాగ్యమ్మ, అలివేలు, తులసి, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

# కర్ల రాజేష్ మృతి మృతికి కారకులైన చిలుకూరు ఎస్పై సురేష్ రెడ్డి

### సూర్యాపేట ఎస్పి నరసింహ

### పద్మశ్రీ మందకృష్ణ మాదిగ





**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :** కలిసిన ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ ' మందకృష్ణ మాదిగ కోదాడ పట్టణానికి చెందిన మాదిగ యువకుడు కర్ల రాజేష్ మృతికి కారకులైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి మరియు కోదాడ రూరల్ సిఐ మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వారి మీద హత్యాయత్నం హత్య మరియు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని , ఏ కేసు లేకుండానే నాలుగు రోజుల పాటు కర్ల రాజేష్ ని అక్రమంగా అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్లో చిత్రహింసలు గురిచేసి అతని మరణానికి కారకులైన చిలుకూరు సిఐ కోదాడ రూరల్ సిఐ తక్షణమే సస్పెండ్ చేయాలని కోరుతూ మార్పిఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సూర్యాపేట ఎస్పీ నరసింహ కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. దాదాపు గంటపాటు మొత్తం సంఘటన జరిగిన తీరును మరియు పోలీసు వ్యవస్థ వ్యవహరించిన తీరును ఎస్పీ దృష్టికి మందకృష్ణ మాదిగ తీసుకెళ్లారు. శ్రీ మందకృష్ణ మాదిగ గ చేసిన విజ్ఞప్తిపై ఎస్పీ సానుకూలంగా స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు మాదిగ లాయర్ ఫెడరేషన్ ( ఎం ఎల్ ఎఫ్ ) బృందం (రత్నం ,జయకర్ మల్లయ్య) బృందం మరియు ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, సీనియర్ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ కొండపల్లి ఆంజనేయులు మాదిగ ఎర్ర వీరస్వామి మాదిగ అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ ఎలమర్తి రాము మాదిగ, వల్దాస్ జానీ మాదిగ ,జిల్లా అధ్యక్షులు చింత వినయ్, కోటేష్ మాదిగ నవీన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# పోలిశెట్టి గూడెం గ్రామపంచాయతీ లో తొలి నామినేషన్

### బీఎస్ పి పార్టీ నుండి బచ్చలకూరి బాలరాజు



**అక్షర విజేత ఖమ్మం:-** ప్రతిష్టాపకంగా జరుగుతున్న స్థానిక ఎలక్షన్లో బహుజన్ సమాజ్ పార్టీ సర్పంచి అభ్యర్థి బచ్చలకూరి బాలరాజు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగినది, అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలిశెట్టి గూడెం గ్రామ పంచాయతీ లో అధికారాన్ని అడ్డం పెట్టుకొని అనిచివేత అవినీతి అక్రమాలపై సామాన్య ప్రజలను విసిగించడం సహించలేక భారత రాజ్యాంగం లోని స్వేచ్ఛ ,సమానత్వం సామాన్య ప్రజలందరికీ తెలియజేయాలని దృఢ సంకల్పంతో యువతలో చైతన్యం కల్పించాలని దృఢ నిశ్చయంతో గ్రామంలో మార్పు తేవాలనే ఆలోచనతో గ్రామపంచాయతీ సర్పంచిగా నామినేషన్ వేయడం జరిగినది బడుగు బలహీన వర్గాలకు బహుజన్ సమాజ్ పార్టీ అండగా ఉంటదని పోలిశెట్టి గూడెం ప్రజలు కచ్చితంగా నన్ను ఆదరిస్తారని, నమ్మకం వారిపై ఉందని అనేక సంవత్సరాలుగా పోలిశెట్టి గూడెం అభివృద్ధిలో వెనకబడి ఉందని పోలిశెట్టి గూడెం అభివృద్ధి బీఎస్పీ ద్వారానే సాధ్యమని ఆయన అన్నారు ఈ ఈ కార్యక్రమంలో బీస్ప జోనల్ ఇంచార్జ్ కర్రీ కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు మిరియాల నాగరాజు, పాలేరు ఇన్చార్జ్ బుర్ర ఉపేందర్, అసెంబ్లీ అధ్యక్షుడు ఎన్నబోయిన రమేష్ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ బచ్చలకురి వెంకటేష్, శశి కుమార్, పుట్టపర్తి అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతే మా ఆదర్శం

### ఘనంగా ముగిసిన మున్నేరు ఈత మిత్రుల గెట్ టూ గెధర్.



**అక్షర విజేత ఖమ్మం :** ఆదివారం బృందావనం గార్డెన్స్ ఫంక్షన్ హాల్ మున్నేరు ఈత మిత్రుల గెట్ టూ గెధర్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మున్నేరు ఈత మిత్రుల అసోసియేషన్ బాధ్యులు కోదాటి గిరి మాట్లాడుతూ మున్నేరులో రెగ్యులర్ గా ఈతకొట్టే మిత్రులు రెండు వందల మంది కుల, మతాలకు, రాజకీయాలకు అతీతంగా ఒకేచోట చేరి ఆటా, పాటలతో సరదాగా, ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపినట్లు తెలిపారు.ఎనభై ఏళ్ల పెద్దలతో పాటు, ఇరవై ఏళ్ల యువకులు ఎముకలు కొరికే చలిలో కూడా రెగ్యులర్ గా మున్నేరు లో ఈతకొడుతూ శారీరకంగా ఆరోగ్యంగాఉంటున్నారని,రోజువారీ మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందేందుకు ఈరోజు ఈ గెట్ టూ గెధర్ కార్యక్రమం నిర్వహించుకున్నట్లు పేర్కొన్నారు.ప్రతి ఏడాది వేసవిలో మున్నేరు లో పురుషులు, మహిళలకు,బాల,బాలికలకు తమ మున్నేరు ఈత మిత్రుల అసోసియేషన్ తరపున ఫ్రీగా ఈత నేర్పిస్తూ నీటి ప్రమాదల నుండి రక్షణ పొందడానికి వారికి తగిన జాగ్రత్తలు చెపుతున్నామని తెలిపారు. మున్నేరు గురుదక్షిణ బండ దగ్గర కరకట్ట నిర్మిస్తున్న సందర్భంగా మున్నేరు ఈత మిత్రుల సౌకర్యార్థం ఇరువైపులా మెట్లు నిర్మించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికివిజ్ఞప్తిచేశారు.ఆద్యాంతం డాన్స్ లతో అలరించారు. ఏన్నార్ , సి.హెచ్.నర్సింహారావు డాన్స్ లు ఆకట్టుకున్నాయి.ఈ గెట్ టూ గెధర్ కార్యక్రమంలో మున్నేరు ఈత మిత్రుల అసోసియేషన్ బాధ్యులు కోదాటి గిరి,సీనియర్ స్విమ్మర్లు ఎక్సైడ్ బుజ్జి,బోజేడ్ల ప్రభాకర్,కనకం జనార్ధన్ , మందపల్లి లక్ష్మణ్,ఆర్గానిక్ రాంరెడ్డి, కళ్యాణం కృష్ణయ్య, గుజ్జర్లపుడి వెంకటేశ్వరరావు, బొక్కా రాంరెడ్డి,ఏపూరి దామోదర్,కొనకంచి భద్రం, రిటైర్డ్ డీ.పీ.ఆర్.వో. రమేష్, తూము శ్రీనివాస్ రావు, శోభన్,సూదగాని సురేందర్, ఆటోమొబైల్స్ జానీ,కొమరగిరి సుమన్, సుబ్రహ్మణ్యం శర్మ కమర్తపు గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయాలన్నదే నా ఉద్దేశం

### అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా

### ఎత్రాజ్ పల్లి గ్రామ సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేసిన మీనేపల్లి శివప్రసాద్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రజలకు సేవ చేయాలన్నదే నా ఉద్దేశమని మీనే పల్లి శివప్రసాద్ అన్నారు. ఆదివారం మీనెపల్లి శివప్రసాద్ వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల పరిధిలోని ఎత్రాజ్ పల్లి గ్రామ సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మీనే పల్లి శివప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తూ గ్రామ అభివృద్ధికి పాటు పడతానని అన్నారు. ఎత్రాజ్ పల్లి గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదిస్తే గ్రామంలో వీధి దీపాల సమస్య లేకుండా చూస్తానని, సీసీ రోడ్లు వేయిస్తానని, గ్రామంలో అండర్ డ్రైనేజీ చేస్తానని అన్నారు.

# ప్రభుత్వం గుర్తింపు నిచ్చేంత వరకు పోరాటం

### ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలి

### గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు





**అక్షర విజేత ఖమ్మం:-** నిత్యం గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తింపు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి ప్రభుత్వం గుర్తింపు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదనిఖమ్మం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఖమ్మం పట్టణంలోని జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్ట పరిధిలో ప్రాథమిక వైద్యం మాత్రమే చేస్తున్నామని అలాంటి తమకు ఫస్ట్ ఎయిడ్ మాత్రమే చేసుకునేందుకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఐదు నుండి పది సంవత్సరాల వరకు ఏదైనా క్వాలిఫై డాక్టర్ దగ్గర కాంపౌండర్ గా ఎంతో కష్టపడి వైద్యం నేర్చుకుని నిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి రాత్రి అనక పగలు అనక వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలు ప్రభుత్వం అందించే ప్రభుత్వ ఆరోగ్య సేవలలో కూడా భాగం పంచుకుంటున్నారన్నారు. రాష్ట్రస్థాయిలో ఉన్న గ్రామీణ వైద్యుల సంఘాలన్నిటితో కలిపి ప్రభుత్వం గుర్తింపు ఇచ్చేంతవరకు పోరాటం చేయడానికి సిద్ధమవుతున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గతంలో ఇచ్చిన జీవోలను అమలు చేసి ప్రాథమిక వైద్యం చేసే విధంగా గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి, జిల్లా ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్,ఐ వెంకటేశ్వర్లు, భాస్కర్,శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి

మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్



**అక్షర విజేత మరిపెడ:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయలని మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అన్నారు. ఆదివారం మరిపెడ మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన బాకీ కార్డుపై ప్రజలకు వివరించి చైతన్యపర్చాల ని అన్నారు. ఎన్నికల్లో అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకుని గెలుపు గుర్రాలకు టిక్కెట్లను కేటాయించేందుకు ప్రయత్నం జరుగుతోందని అన్నారు. టిక్కెటు లభించని వారు నిరాశ చెందవద్దని, రాబోయే రోజుల్లో తగిన గుర్తింపునిస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత చోటు చేసుకుందని రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తోందని స్పష్టం చేశారు. పార్టీ ఎవరిని ప్రకటించినా వారినే గెలిపించుకోవాలని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సైనికుడి లాగా పని చేసి ప్రతి గ్రామంలో సర్పంచ్, వార్డు మెంబర్లను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడిపూడి నవీన్,కుడితి మహేందర్ రెడ్డి ,గుగులోతు వెంకన్న, గుగులోతు రాంబాబు ,తేజావత్ రవీందర్ గాదె అశోక్ రెడ్డి , తాళ్లపల్లి శ్రీను, తాళ్లపల్లి రఘు, గుడిపూడి శ్రీనివాసరావు, గుడిపూడి శ్రీధర్ , తదితరులు పాల్గొన్నారు.

# కుడారపు సూరిబాబు స్వామికి సన్మానం

శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్.






**అక్షర విజేత ఖమ్మం:-** మన కమ్యూనిటీ సోదరులు నలంద స్కూల్స్ చైర్మన్ గుడారపు సూరిబాబు కి ఇంటర్నేషనల్ తియాలజికల్ యూనివర్సిటీ యు ఎస్ ఏ వారు సోషల్ సర్వీస్ లో భాగంగా డాక్టరేట్ ప్రధానం చేసిన సందర్భంగా అభినందిస్తూ సన్మానించడమైనది. తెలంగాణ రాష్ట్రం నుంచి సెలెక్ట్ చేసిన ఇద్దరిలో ఒకరు మనవారు కావటం గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ డిస్టిక్ ప్రెసిడెంట్ దేర్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ దరిపల్లి కిరణ్, శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ తిగుళ్ల వెంకటరమణ, గౌరవ అధ్యక్షులు కానుగుల రాధాకృష్ణ, ట్రస్టు ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల వెంకటేష్, సొసైటీ ప్రధాన కార్యదర్శి ఇలాసాగరపు ప్రసాద్, గౌరవ సలహాదారు పరశురాములు, యూత్ అధ్యక్షులు రాచర్ల రాజు, యువజన సభ్యులు పోరళ్ళ కృష్ణ, కానుగుల వేణు తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో మరిన్ని గుర్తింపు అవార్డులు పొందాలని ఆకాంక్షించిన కమ్యూనిటీ సభ్యులకు సూరిబాబు ధన్యవాదాలు తెలియజేశారు.

# గ్రామాల్లో పోటాపోటీగా కొనసాగుతున్న సర్పంచ్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ

అన్ని పార్టీల నాయకులు అభ్యర్థుల ఎంపికపై కసరత్తులు

డి అంటే డి అంటున్న కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, నాయకులు




**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని అన్ని గ్రామాలు సర్పంచ్ ఎన్నికలకు పోటాపోటీగా తమ అభ్యర్థులను ఎన్నుకొని బరిలోకి దించుతున్నారు. మూడో విడత సర్పంచ్ ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. తమ అభ్యర్థులను ప్రకటించడానికి గ్రామాలలో నాయకులతో సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రజాదారణ పొంది, ప్రజలతో ఉండి, అన్ని రకాలుగా గ్రామాన్ని అభివృద్ధి చేసే నాయకులను అన్ని పార్టీలు ఎంపిక చేసే ప్రక్రియలో ఉన్నారు. బిచ్కుంద మండలంలో ముఖ్యంగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి మూడు ప్రధాన పార్టీలు ఎన్నికలకు డి అంటే డి అంటున్నాయి. అన్ని పార్టీలు తమ అభ్యర్థులను ఖరారు చేసి బరిలోదించాలని ఆలోచనలో ఉన్నారు. ఇక ఏ పార్టీ విజయం సాధిస్తుందో సర్పంచ్ ఎన్నికలు తర్వాత వేచి చూడాల్సిందే.

# అన్నా అంటే నేనున్నాననే నాయకుడు కొండల్ యాదవ్

అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు

గ్రామ అభివృద్ధి కోసమే సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న

గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచిగా ఎన్నుకుంటే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తా

ఎల్లకొండ గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేసిన కొండల్ యాదవ్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని కొండల్ యాదవ్ అన్నారు. ఆదివారం నవాబు పేట్ మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామ సర్పంచిగా కొండల్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎల్లకొండ గ్రామ అభివృద్ధి కోసమే సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచిగా ఎన్నుకుంటే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని అన్నారు. గ్రామ అభివృద్ధి తమ ధ్యేయమనీ, ఎల్లకొండ గ్రామ ప్రజలు అందరూ తమను ఆశీర్వదించాలని అన్నారు. ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి తమ తమ సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని అన్నారు. కొండల్ యాదవ్ నామినేషన్ దాఖలు చేసిన సమయంలో ఎల్లకొండ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బడ్జెట్ లో కల్లుగీత కార్మికుల సంక్షేమానికి 5 వేలకోట్లు కేటాయించాలి

కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తూ

డిసెంబర్ 20న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు..

డిసెంబర్ 23న ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నా....

సమస్యలు పరిష్కారం కాకుంటే అసెంబ్లీని ముట్టడిస్తాం..

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం.వి రమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు

ముగిసిన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభలు

నూతన కమిటీ ఎన్నిక

పలు తీర్మానాలు ఆమోదించిన ప్రతినిధులు




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** కల్లుగీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో 5000 కోట్ల రూపాయలు కేటాయించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం.వి రమణ బెల్లంకొండ వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అంతటి విజయ్ ఫంక్షన్ హాల్( వర్దిల్లి బుచ్చి రాములు నగర్ )లో గత మూడు రోజులుగా జరుగుతున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహ సభలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 20న రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామన్నారు. డిసెంబర్ 23న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద వేలాదిమంది కల్లుగీత కార్మికులతో మహా ధర్నా చేపడతామన్నారు. ప్రభుత్వం దిగి రాకుంటే అసెంబ్లీని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. వృత్తిని ఆధునికరించి, నీరా తాటి, ఈత ఉత్పత్తులను ప్రోత్సహించి యువతి, యువకులకు ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శించారు. అభివృద్ధి పేరుతో తాటి, ఈత చెట్లను నరికి వేయడం మూలంగా గీత వృత్తి రోజురోజుకు అంతరిస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బహుళ జాతి సంస్థల లాభాల కోసం పనిచేస్తున్నాయని విమర్శించారు. ఎన్నో పోషక విలువలు ఉన్న కల్లును ప్రచారం చేయకుండా బడా వ్యాపార వర్గాల ప్రయోజనాల కోసం పాలకులు పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం ను ఆదాయ వనరుగా చూస్తూ విచ్చలవిడిగా మద్యానికి పర్మిషన్ ఇవ్వడం మూలంగా ఆ మద్యానికి బానిసై లక్షలాది కుటుంబాలు మృత్యువాతన పడుతున్నాయన్నారు. మద్యం వల్ల జరిగే నష్టాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచారం చేయాలన్నారు. కల్తీ కల్లు పేరుతో ఎన్నో ప్రయోజనాలు ఉన్న కల్లుగీత వృత్తికి నష్టం కలిగించే చర్యలకు పాలకులు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి సర్కారు మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గీతా కార్మికుల సంక్షేమం కోసం ఏ ఒక్క పథకం ప్రవేశపెట్టలేదన్నారు. దేశీయ వస్తువులను వాడండి అని ప్రధాని మోడీ చెబుతూ ప్రకృతి పానీయం నీరా, కల్లును ఎందుకు ప్రోత్సహించడం లేదని ప్రశ్నించారు. సాఫ్ట్ డ్రింకులను ఉత్పత్తి చేసే బడా కార్పొరేట్ కంపెనీలు కోట్లాది రూపాయలు ప్రజల నుండి దండుకుంటున్నాయని విమర్శించారు. వీరికి మాత్రం ప్రభుత్వం నుండి ప్రోత్సాహం లభిస్తుంది కానీ కల్లు వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న నిరుపేద కలిగిత కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. తమ హక్కుల సాధన కోసం కల్లుగీత కార్మిక సంఘం నాయకత్వం ఐక్యంగా ఉద్యమించాలని అప్పుడే కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కోటికి పైగా తాటి ఈత చెట్లు ఉన్నాయని, దీని ఆధారంగా లక్షలాదిమందికి ఉపాధి కల్పిస్తున్న కల్లుగీత వృత్తికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలు రూపొందించాలన్నారు. రాష్ట్రంలో కల్లుగీత సొసైటీలలో 2,23,000ల మంది గీతా కార్మికులు ఉన్నారన్నారు. 4000 సొసైటీలు, 3600 టి ఎఫ్ టి లు ఉన్నాయని చెప్పారు. కల్లుగీత వృత్తిలో ఉపాధి, ఆధునీకరణ పద్ధతులు అవలంబించడం కోసం టాడి కార్పొరేషన్ ఉన్నప్పటికీ దాని కృషి నామమాత్రంగా ఉందని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ లో కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం 60,70 కోట్లు మాత్రమే కేటాయించి,25,30 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణ కు ఇటీవల కాటమయ్య రక్షణ కవచం పంపిణీ చేపట్టి సంవత్సరం దాటినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా కేవలం 20,000 మందికి మాత్రమే కాటమయ్య రక్షణ కవచం ఇచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో కల్లుగీత కార్మికులకు పెన్షన్ 4 వేలకు, ఎక్స్గ్రేషియా 10 లక్షల పెంచుతామని ఇచ్చిన హామీలు నీటి మూటలు గాని మిగిలిపోయాయని ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనములో గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేటికీ ప్రారంభించ లేదన్నారు. 8 కోట్లు వెచ్చించి నిర్మించిన మిషనరీ తుక్కుబట్టి పోయిందన్నారు. హైదరాబాదులోని నెక్లెస్ రోడ్ లోని నీరా కేఫ్ ప్రభుత్వ విధానాల మూలంగా మూతబడిందని ఆందోళన వ్యక్తం చేశారు. 50 సంవత్సరాలు పైబడిన గీతా కార్మికుల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే ఏండ్లు గడుస్తున్నా అతి గతి లేదన్నారు. గీత కార్మికులందరికీ బైకులు ఇస్తామని, గత ప్రభుత్వం ఆశ చూపించింది కానీ ఇవ్వలేదన్నారు. ఈ ప్రభుత్వం కూడా ఇస్తామని చెప్పింది తప్ప నేటికీ అమలు చేయలేదన్నారు. ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని 560 జీవో ఉన్నప్పటికీ అమలు కావడం లేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇచ్చిన ఈ జీవోను సవరించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా జీవో ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. కల్లు గీత వృత్తిలో ప్రమాదాలు విపరీతంగా జరుగుతున్నందున సభ్యులందరికీ గీతన్న బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్గూరి గోవింద్, రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి, సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు, నాయకులు ఉయ్యాల నగేష్, గుణగంటి కృష్ణ, నోముల వెంకన్న, వల్లపు దాసు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కల్లుగీత కార్మిక సంఘం నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక....**

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభల ముగింపు సందర్భంగా 19 మందితో రాష్ట్ర ఆఫీస్ బేరర్స్, 105 మందితో రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎం.వి రమణ, ప్రధాన కార్యదర్శిగా బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ఎల్గూరి గోవింద్, బోలగాని జయరాములు, గౌని వెంకన్న, బాలే వెంకట మల్లయ్య, ఉషగాని వెంకట నరసయ్య, గౌని సాంబయ్య, రాష్ట్ర కార్యదర్శులుగా ఎస్ రమేష్ గౌడ్, బండ కింది అరుణ్ గౌడ్, బూడిద గోపి, చౌగాని సీతారాములు, ఎస్ వెంకట్ గౌడ్, బుర్ర శ్రీనివాస్, యమ గాని వెంకన్న, సహాయ కార్యదర్శిలుగా మడ్డి అంజిబాబు, కొండం కరుణాకర్, రాగిరి కృష్ణయ్య( మరొకటి కోఆప్షన్ పెట్టారు ) లను ఎన్నుకున్నారు.కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలో ఆమోదించిన తీర్మానాలు

1,కల్లుగీత వృత్తికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలి

2,.నందనంలోని నీరా మరియు తాటి ఉత్పత్తుల కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలి.

3,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలి.

4,కల్లుగీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలి.

5,ఏజెన్సీ ఏరియాలో సొసైటీలను పునరుద్ధరించాలి.

6, కల్లుగీత కార్మికులకు బడ్జెట్ లో 5000 కోట్లు కేటాయించాలి.

7,కల్లును ప్రభుత్వమే ప్రచారం చేయాలి.

8,కల్లుగీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచుతానన్న పింఛన్ 4వేలకు పెంచాలి.

9,కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం ఇస్తున్న ఎక్స్గ్రేసియా ఐదు లక్షల నుండి 10 లక్షల కు పెంచాలి.

10,పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేసియాలు వెంటనే విడుదల చేయాలి.

# డిసెంబర్ 3న జర్నలిస్టుల సమస్యలపై మహా ధర్నా

టీయుడబ్ల్యూజె (ఐజెయు) ఆద్వర్యంలో

కరపత్రాల ఆవిష్కరణ




**అక్షర విజేత వరంగల్ తూర్పు హనుమకొండ :** జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీయుడబ్ల్యూజే (ఐజెయు) ఆద్వర్యంలో హైదరాబాద్ లో డిసెంబర్ 3న మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీయుడబ్ల్యూజె (ఐజేయూ) జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్ తెలిపారు. ఆదివారం హనుమకొండ బాల సముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా కమిటీ ఆద్వర్యంలో డిసెంబర్ 3న హైదరాబాద్ లో నిర్వహించతలపెట్టిన మహా ధర్నా కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు తక్షణమే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, ఆరోగ్య భీమా పథకాన్ని పునరుద్ధరించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, వృత్తి కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని జర్నలిస్టులు పెద్దపెట్టున నినాదాలు చేశారు.అనంతరం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి,తోట సుధాకర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం తాత్సార దోరణి అవలంబిస్తూ కాలయాపన చేస్తున్నదని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యం వహిస్తున్నదని, ఈ క్రమంలో ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు వడిసెంబర్ 3న హైదరాబాద్ మాసాబ్ ట్యాంక్ రాష్ట్రసమాచార కమీషనర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు మహా ధర్నా నిర్వహించ తలపెట్టినట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీల నాయకులు, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజె (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, జాతీయ కౌన్సిల్ సభ్యులు పీవీ మదన్ మోహన్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవ మూర్తి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, సహాయ కార్యదర్శి డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్, సీనియర్ నాయకులు సిహెచ్ సోమనర్సయ్య, ఎం. రాజేంద్రప్రసాద్, అనుముల రవి, దేవేందర్, ఎండి ఉస్మాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన టిఆర్ఎస్ కార్యకర్తలు



మహేశ్వరం బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

కిచ్చెన్న ఆధ్వర్యంలో భారీగా కాంగ్రెస్ లో చేరికలు

త్వరలో హస్తం గూటికి బీజేపీ నేతలు,నాయకులు





**అక్షర విజేత మహేశ్వరం :** వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పని చేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం మెహబత్ నగర్, సిరిగిరిపురం గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు భారీగా కాంగ్రెస్ లో చేరారు. తుక్కుగూడ కార్యాలయంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కందుకూరు మండలం దాసర్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు హస్తం గూటికి చేరారు.ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ. కొత్తగా వచ్చిన ఇతర పార్టీల నాయకులకు సముచిత స్థానం ఇస్తామన్నారు. కొత్త- పాత నాయకులు కలిసి కట్టుగా పని చేసి సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించాలని లక్ష్మారెడ్డి కోరారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతు ఖాయమని కె ఎల్ ఆర్ , ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ కి సరైన నాయకత్వం లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, నాయకత్వంలో జనాకర్షక పథకాలు పేదలకు అమలు అవుతున్నాయని... తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమానికి పల్లె ప్రజలు అండగా నిలవాలని కిచ్చెన్న,కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం, కందుకూరు మండలాల నాయకులు సహా అన్ని విభాగాల నాయకులు, నాయకురాళ్లు, గ్రామకమిటీలు పాల్గొన్నాయి.

# ఘట్కేసర్ లో మైసమ్మ గుట్ట వద్ద ఎన్ హెచ్ 163 నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీ ఈటల రాజేందర్ కార్యక్రమంలో మాజీ మంత్రి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

**అక్షర విజేత, మేడ్చల్-మల్కాజ్గిరి ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలో మైసమ్మ గుట్ట వద్ద వరంగల్ హై వే రోడ్డు ఎన్ హెచ్ 163 నిర్మాణ పనులను ఎంపీ ఈటెల రాజేందర్ తో కలిసి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పరిశీలించడం జరిగింది.హైదరాబాద్ వరంగల్ హైవే ఏర్పడిన తర్వాత ఘట్కేసర్, ఎన్టీపీసీ ప్రాంతాలలో రోడ్ యాక్సిడెంట్స్ వల్ల చాలామంది చనిపోయారు. మైసమ్మ గుట్ట కాలనీకి, హాస్టల్స్ కు, విద్యార్థులకు రోడ్డు క్రాస్ చేయడం ఇబ్బంది అవుతుందని ప్రజల కోరిక మేరకు ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజాభిప్రాయం మేరకు ఈ ప్రాంతంలో అండర్ పాస్ బ్రిడ్జ్ నిర్మించడానికి అధికారులకు, కాంట్రాక్టర్లకు ఆదేశం ఇవ్వడం జరిగింది.1సంవత్సర కాలంలో పాత అండర్ పాస్ తో పాటుగా మైసమ్మ గుట్ట దగ్గర అండర్ పాస్ కూడా పూర్తిచేసి ప్రజలకు సౌకర్యం కల్పించే ప్రయత్నం చేస్తామని వారు హామీ ఇచ్చారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కి మేడ్చల్ శాసనసభ్యులు మల్లారెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బండారి శ్రీనివాస్ గౌడ్ . ఏనుగు సుదర్శన్ రెడ్డి. ఘట్కేసర్ రైతు సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రామిరెడ్డి . ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి . మాజీ కౌన్సిలర్లు బండారి ఆంజనేయులు గౌడ్ . బేతాళ నర్సింగ్ . సహకార బ్యాంక్ డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి . ఘట్కేసర్ మున్సిపాలిటీ బీజేపీ పార్టీ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి . మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్. బిఆర్ఎస్ పార్టీ నాయకులు. బిజెపి పార్టీ నాయకులు. టిడిపి పార్టీ నాయకులు. సిపిఐఎం. సిపిఐ పార్టీ నాయకులు విద్యార్థులు ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.





# ఆర్టీసీ గడ్డం లింగమూర్తి జీవనసాఫల్యం సాధించారు

ఉద్యోగానికే విరమణ తప్ప ఉద్యమానికి విరమణ లేదు.

గడ్డం లింగమూర్తి ఉద్యోగ విరమణ ఆత్మీయ కలయక సభలో వక్తలు.





**అక్షర విజేత ఖమ్మం:-** ఆర్టీసీ ఉద్యోగిగా వివిధ హోదాలలో తన యొక్క విధులను సమర్ధవంతంగా నిర్వర్తించిన లింగమూర్తి ఉద్యోగ విరమణ నాటికి విజయంసాధించారని, కార్మికోద్యమంలో కార్మిక సమస్యల కోసం పనిచేసి అందరి కార్మికుల అభిమానాన్ని పొందటం ద్వారా కార్మికోద్యమంలో నూ విజయం సాధించారని అదేవిధంగా ముగ్గురు ఆడబిడ్డలకు తండ్రిగా వాళ్లను ప్రయోజకులను చేసి కుటుంబ జీవితంలోనూ విజయం సాధించారని ఈ విధంగా ఒక వ్యక్తిగా గడ్డం లింగమూర్తి తన మూడు స్థాయిల్లోనూ విజయం సాధించి జీవన సాఫల్యం పొందారని రాష్ట్ర ప్రభుత్వ గ్రూప్ వన్ అధికారి తూములూరి వెంకటేశ్వరరావు(టీవీ రావు)ప్రశంసించారు. ఆదివారం మధ్యాహ్నం ఖమ్మం నగరం ముస్తాఫా నగర్ లో గల గడ్డం లింగమూర్తి స్వగృహం వద్ద స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు వీరాంజనేయులు అధ్యక్షతన జరిగిన గడ్డం లింగమూర్తి,కౌసల్య దంపతుల ఉద్యోగ విరమణ ఆత్మీయ కలయిక సభ లో స్టాఫ్ అండ్ వర్కర్స్ఫెడరేషన్(సిఐటియు అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రాల శ్రీనివాసరావు ప్రసంగిస్తూ,ఆర్టీసీ కార్మికోద్యమంలో లింగమూర్తి తో తనకు 30 ఏళ్ల అనుబంధం ఉన్నదని పేర్కొన్నారు. ఆర్టీసీలో ఎస్ డబ్ల్యు ఎఫ్ ఉద్యమాన్ని ఖమ్మం రీజియన్ లో బలమైన శక్తిగా నిర్మించడంలో లింగమూర్తి పాత్రను అభినందించారు.రాష్ట్రస్థాయిలో ఖమ్మం ఉద్యమానికి ప్రతిష్టను నెలకొల్పారన్నారు. అనేక యాజమాన్య వేధింపులకు ఎదురొడ్డి నిలబడి ఎస్ డబ్ల్యు ఎఫ్ ను బలమైన సంఘంగా ఖమ్మం రీజియన్ లో నిలపడంలోనూ రీజియన్ గుర్తింపు సంఘంగా రాష్ట్ర కమిటీ మార్గదర్శకంలో పనిచేసి అనేక విజయాలు సాధించారన్నారు.లింగమూర్తి ఉద్యోగ విరమణ అనంతరం కూడా కార్మికోద్యమంలో కొనసాగాలని వారి కుటుంబం కూడా అందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.లింగమూర్తి కౌశల్య దంపతులకు రాష్ట్ర కమిటీ తరఫున ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. సిఐటియు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ ఆర్టీసీలో ఎస్డబ్ల్యుఎఫ్ అంటే సిఐటియు అని సిఐటియును విస్తరించడంలో,కార్మికుల కోసం పని చేసే సందర్భంలో లింగమూర్తి అనేకమార్లు యాజమాన్య వేధింపులకు గురయ్యారని అన్ని సందర్భాల్లోనూ సిఐటియు అండగా నిలిచిందన్నారుసిఐటియు బ్రాండ్ ను ఆర్టీసీలో నిలబెట్టిన లింగమూర్తి అనేకమంది కార్యకర్తలను తయారు చేశారని కళ్యాణం వెంకటేశ్వరరావు కొనియాడారు.లింగమూర్తి ఉద్యోగ విరమణ అనంతరం కార్మికోద్యమంలో కొనసాగాలని, వారి కుటుంబానికి సిఐటియు ఎల్లవేళలా అండగా ఉంటుందని,లింగమూర్తి దంపతులకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. గడ్డం లింగమూర్తి చిన్ననాటి మిత్రులు,ఖమ్మం నగర కార్పొరేటర్ షేక్ మక్బూల్ ప్రసంగిస్తూ,తమ చిన్ననాటి మిత్రుడు ఆర్టీసీలో కండక్టర్ గా చేరి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందారని అదేవిధంగా ఉద్యమ నిర్మాణంలో కార్యకర్త స్థాయి నుంచి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీగా,రాష్ట్ర నాయకుడిగా తమ మిత్రుడు ఎదిగినందుకు తమకు వ్యక్తిగతంగా గర్వంగా ఉందని పేర్కొన్నారు. తమ మిత్రుడు రిటైర్ అవుతున్నప్పటికీ ఆరోగ్యంగానే ఉన్నారని తిరిగి తన సేవలను కార్మికద్యమానికి,ప్రజా సమస్యల పరిష్కారానికి వినియోగించాలని కోరారు.గడ్డం లింగమూర్తి,కౌశల్య దంపుతులను స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ మరియు ఖమ్మం రీజియన్ కమిటీ రీజయన్ లోని వివిధ డిపో కమిటీల ఆధ్వర్యంలో జ్ఞాపికలు, శాలువాలు,పుష్పగుచ్చాలు,పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఆనందోత్సవాల నడుము సాగిన గడ్డం లింగమూర్తి,కౌశల్య దంపతుల ఉద్యోగ విరమణ మరియు షష్టిపూర్తి,సన్మానోత్సవ ఆత్మీయ కలయిక కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి రవీందర్ రెడ్డి,స్టాప్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) రాష్ట్ర కార్యదర్శి బత్తినేని హనుమంతరావు,ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిల్లి రమేష్,తెలంగాణ మజ్దూ యూనియన్ ఖమ్మం రీజియన్ కార్యదర్శి ఎ.కృష్ణ,ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జె.పద్మావతి,రాష్ట్ర ఉపాధ్యక్షులు బాణాల రాంబాబు,తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నామా వీరభద్రం, నవతెలంగాణ బాధ్యులు ఎం. సుబ్బారావు,సిపిఎం ఖమ్మం డివిజన్ సెక్రెటరీ వై.విక్రమ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ మీరా,ఎస్ డబ్ల్యు ఎఫ్ రీజియన్ అధ్యక్ష, కార్యదర్శులు గుండు మాధవరావు, పిట్టల సుధాకర్ సీనియర్ నాయకులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు,జె.నాగేశ్వర రావు,టిఎంయు నాయకులు మెరుగు రవీంద్రనాథ్ పలువురు గడ్డం లింగమూర్తి బంధువులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కరీంనగర్ జోనల్ సీనియర్ వైద్యాధికారి గిరిసింహారావు,జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం,బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు ఆర్టీసీ లోని వివిధ కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు,లింగమూర్తి బంధుమిత్రులు పాల్గొని లింగమూర్తి కౌసల్య దంపతులకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు,అభినందనలు తెలియజేశారు.ఆనందోత్సవాలతో సాగిన ఈ కార్యక్రమంలో వ్యాఖ్యాతగా గుగ్గిళ్ల రోశయ్య వ్యవహరించారు.

# నాగారం-దమ్మాయిగూడలో భారీగా రాజ్యాధికార పార్టీలో చేరికలు




**అక్షర విజేత,మేడ్చల్- మల్కాజ్గిరి ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం పరిధిలోని నాగారం దమ్మాయిగూడ ప్రాంతంలో గండ్ర కమలాకర్ పటేల్, రాచమళ్ళ లక్ష్మణ్,అప్పల అభిరామ్, నాయకపు రామ్ నర్సయ్య ఆధ్వర్యంలోలి పెద్ద ఎత్తున తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరికలు జరిగాయి. తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నూతన సభ్యులకు పార్టీ కండువా కప్పి అధికారికంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు చక్రపాణి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కాకుల సంజీవతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గంధం వెంకటేశ్వర్లు, అమరేందర్, ఆకుల రఘు, సాయి కిరణ్, అప్పల ఆంజనేయులు, యాదగిరి, చంద్రం అ.భాస్కర్, సెరబండ, టీ. దేవేందర్,%ఎ%. శ్రీనివాస్,. పవన్ కుమార్,సి హెచ్. రేవేష్ మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం, గ్రామ%-%వాడల అభివృద్ధి కోసం రాజ్యాధికార పార్టీ బలపడేందుకు ఈ చేరికలు మరింత ముందడుగు అని పార్టీ నేతలు పేర్కొన్నారు.

# ఎరువులపై కేంద్రం విధానం మారాలి



దేశవ్యాప్తంగా అన్ని రకాల ఎరువులను కలిపి సుమారు 6 కోట్ల 20 లక్షల మెట్రిక్ టన్నులు వినియోగిస్తున్నారు. ఇందులో తెలంగాణ వినియోగం సుమారు 44 లక్షల మెట్రిక్ టన్నులు, అంటే జాతీయ స్థాయిలో 7 శాతానికి సమానం. అలాగే మొత్తం దేశంలో రెండు సీజన్లు కలిపి ఒక సంవత్సరంలో సాగవుతున్న విస్తీర్ణం 54 కోట్ల 84 లక్షల ఎకరాలు, అందులో తెలంగాణ వాటా 4 శాతం మాత్రమే. అంటే, 4 శాతం సాగు విస్తీర్ణంతో ఉన్న తెలంగాణ, దేశ ఎరువుల వినియోగంలో 7 శాతం వాటా కలిగి ఉండటం వల్ల, రాష్ట్రంలోని సగటు ఎరువుల వినియోగం దేశ సగటుతో పోలిస్తే దాదాపు 80 శాతం అధికంగా ఉందని అర్థమవుతున్నది. అంతేకాక, వినియోగంలో వివిధ రకాల ఎరువుల మధ్య సమతుల్యత లోపించడమే కాకుండా, వాటి మధ్య వ్యత్యాసం కూడా స్పష్టంగా కనిపిస్తోంది. దేశవ్యాప్తంగా వినియోగిస్తున్న ఎరువుల్లో 60 శాతం వరకు యూరియానే ఉంది. తెలంగాణ యూరియా వాటా సుమారు 43 శాతం. అయితే తెలంగాణలో గత 7, 8 సంవత్సరాల నుంచి ప్రతి ఏడాది యూరియా వినియోగం సుమారు ఒక లక్ష మెట్రిక్ టన్నులు పెరుగుతూ వస్తోంది. దీనికి ప్రధాన కారణాలు భూగర్భజలాల పరిమాణం పెరగడం, సాధారణ వర్షపాతం నమోదవడం వల్ల రెండవ పంట సాగు విస్తీర్ణం గణనీయంగా పెరగడమే. ఇటీవల యూరియా కొరతపై రైతుల్లో ఆందోళనకు అసలు కారణం యూరియా వినియోగం అనూహ్యంగా పెరగడం కాదు. సాధారణంగా, ప్రతి పంట సీజన్ ప్రారంభ దశలో యూరియా చాలా తక్కువ మోతాదులో వేయాలి. అయినా, చాలా సందర్భాల్లో రైతులు ముందస్తుగా ఎక్కువ మొత్తంలో యూరియాను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు. అంతేకాకుండా, యూరియాకు ఉన్న నికర ధర ఇతర ఎరువులతో పోలిస్తే చాలా తక్కువగా ఉండటంతో, అవసరం ఉన్నా లేకపోయినా ఎక్కువగా వాడుతున్నారు. వాస్తవానికి, పంట సీజన్ తొలి మాసంలో ఎక్కువగా వాడాల్సిన ఎరువులు డీఏపీ, కాంప్లెక్స్, పొటాష్ వంటి పోషక ఎరువులే. కానీ, ఈ ఎరువుల ధరలు యూరియాతో పోలిస్తే దాదాపు 6 నుంచి 7 రెట్లు ఎక్కువగా ఉండటంతో, రైతులు యూరియాపై ఆసక్తి చూపుతున్నారు. ఈ ధరల వ్యత్యాసం వల్ల అవసరానికి మించి యూరియా వినియోగం పెరుగుతున్నది. ప్రస్తుతం 45 కిలోల యూరియా బస్తా ధర రూ.266 కాగా, ఇదే పరిమాణంలో డీఏపీ లేదా కాంప్లెక్స్ ఎరువులకు రూ.1500 నుంచి రూ.1800 వరకు ధర ఉంది. ఈ ధరల వ్యత్యాసానికి మూల కారణం కేంద్ర ప్రభుత్వపు లోపభూయిష్ఠ ఎరువుల ధరల విధానమే. దీనివల్ల యూరియా వినియోగం రోజురోజుకీ పెరుగుతున్నది. అదే సమయంలో, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల వినియోగం ఆ స్థాయిలో పెరగకపోవడంతో, ఎరువుల వినియోగంలో అసమతుల్యత పెరుగుతోంది. ప్రస్తుత ఎరువుల సబ్సిడీ విధానం ప్రకారం, యూరియాపై దాదాపు 90శాతం సబ్సిడీ ఇస్తున్నారు. అదే సమయంలో డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులపై 60శాతం నుంచి 65శాతం సబ్సిడీ మాత్రమే ఉంది. ఉదాహరణకు, 45 కిలోల యూరియా బస్తాకు వాస్తవ వ్యయం రూ.2800 ఉన్నా, రైతు ప్రస్తుతం చెల్లిస్తున్న ధర కేవలం రూ.266 మాత్రమేబీ మిగతా మొత్తం కేంద్ర ప్రభుత్వ సబ్సిడీయే. ఇదే యూరియాపై 1970లో కేవలం 10శాతం సబ్సిడీ ఉండేది. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. ఉదాహరణకు, ప్రస్తుతం ఒక కిలో నత్రజనిపై కేంద్ర ప్రభుత్వం రూ.43 సబ్సిడీ ఇస్తోంది. అదే సమయంలో, ఒక కిలో పొటాష్‌పై కేవలం రూ.2.40, ఒక కిలో సల్ఫర్‌పై రూ.2.60 మేరకే సబ్సిడీ ఉంది. ఈ విధమైన ధరల అసమతుల్యత, సబ్సిడీలో వ్యత్యాసం వల్ల, యూరియాపై రైతులు ఆధారపడుతున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం సహజ వ్యవసాయం, జీవన ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక మిషన్ ఏర్పాటు చేసింది. అయితే, ఈ ప్రయత్నంలో జీవన ఎరువుల వినియోగంపై సబ్సిడీ లేనందున, రైతులు ఆశించిన స్థాయిలో ఈ ఎరువుల వాడకం వైపు మళ్లడం లేదు. ఉదాహరణకు, ఒక 45 కిలోల యూరియా బస్తాలో ఉన్న నత్రజనిని జీవన ఎరువుల ద్వారా అందించాలంటే సుమారు 20 క్వింటాళ్లు వేయాలి. దీనివల్ల ఎక్కువ మంది రైతులు జీవన ఎరువుల వాడకం వైపు మొగ్గు చూపడంలేదు. ఇదే సమయంలో, సహజ వ్యవసాయంలో జీవన ఎరువుల వినియోగం తప్పనిసరి కావడం వల్ల, కేంద్ర ప్రభుత్వం సమర్థమైన ధరల విధానాన్ని రూపొందించకపోతే సహజ వ్యవసాయ లక్ష్యాలు సాధ్యం కావు. ఇటీవలి కాలంలో కొన్ని ఎరువు సంస్థలు నానో ఫర్టిలైజర్లను వినియోగంలోకి తెచ్చాయి. ఉదాహరణకు, అర లీటర్ నానో యూరియా ధర సుమారు రూ.225. ఇది 45 కిలోల యూరియా బస్తా ద్వారా వచ్చే నత్రజనిని పంటలకు సమానంగా అందించగలదని సంస్థలు చెబుతున్నాయి. అదే విధంగా, నానో డీఏపీ ధర అర లీటర్‌కు రూ.600గా ఉంది. ఇది 50 కిలోల డీఏపీ బస్తా ద్వారా వచ్చే పోషకాలను పంటలకు అందిస్తుందని అభిప్రాయం ఉంది. అయితే ఈ నానో ఎరువుల నాణ్యత, పనితీరుపై ఇంకా క్షేత్ర స్థాయిలో శాస్త్రీయ అధ్యయనాలు పూర్తి కాలేదు. దీని వల్ల రైతులలో నానో ఎరువుల సామర్థ్యంపై పూర్తిస్థాయిలో నమ్మకం ఏర్పడలేదు. పైగా, వీటిపై సబ్సిడీ లేదు. దాంతో వీటి వినియోగం ఆశించిన స్థాయిలో విస్తరించడం లేదు. యూరియాపై చెలరేగుతున్న గందరగోళంపై వెంటనే కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించి ఎరువుల విధానాన్ని సమీక్షించాలి.

# మైనారిటీ విద్యార్థులకు ట్రంప్ షాక్.. వారి డాటా కోసం ఆదేశం

బ్లాక్, బ్రౌన్ స్టూడెంట్ల చేరికలను కట్టడి చేస్తున్నారని ట్రంప్‌పై విమర్శలు



అమెరికన్ విశ్వవిద్యాలయాల్లో బ్లాక్, బ్రౌన్ వర్ణాల విద్యార్థుల ప్రవేశాలను పరిమితం చేసేందుకు డొనాల్డ్ ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ విశ్వ ప్రయత్నం చేస్తున్నది. విద్యార్థుల జాతి, లింగ, టెస్ట్ స్కోర్, గ్రేడింగ్ పాయింట్లు వంటి వివరాలను విద్యా శాఖకు సమర్పించాలని ట్రంప్ గురువారం ఆదేశాలు ఇచ్చారు. కళాశాలలు మైనారిటీ విద్యార్థులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయేమో గుర్తించడమే ఈ ఉత్తర్వుల లక్ష్యమని విమర్శలు వస్తున్నాయి. విద్యార్థుల జాతిని పరిగణనలోకి తీసుకుని కళాశాలల్లో ప్రవేశాలు కల్పించే విధానాన్ని సుప్రీంకోర్టు 2023లో కొట్టివేసింది. కానీ విద్యా సంస్థలు ఈ తీర్పును పట్టించుకోవడం లేదని, దానిని అమలు చేయాలని అమెరికన్ సంప్రదాయవాదులు చాలా కాలం నుంచి డిమాండ్ చేస్తున్నారు. ఈ డిమాండ్లకు అనుగుణంగానే ట్రంప్ తాజా ఆదేశాలు ఉన్నాయి. ఇది విద్యా సంస్థల్లో వామపక్ష భావజాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యల్లో భాగమేనని కొందరు విమర్శిస్తున్నారు. విద్యార్థుల జాతిని పరిగణనలోకి తీసుకుని ప్రవేశాలు కల్పించే విద్యా సంస్థలపై ఈ ఆదేశాలు ప్రతికూల ప్రభావం చూపుతాయని నిపుణులు తెలిపారు.

# కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి..





**అక్షర విజేత,మేడ్చల్-మల్కాజ్గిరి ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాపుర మండలం పరిధిలోని చర్లపల్లి డివిజన్ గణేష్ నగర్ సోనియా గాంధీ నగర్ లో ఆదివారం నూతనంగా ఎన్నికైన కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నగర్ కుటుంబాల భాగస్వామ్యంతో కాలనీ అభివృద్ధి పథంలో ముందుకు సాగడం సంతోషంగా ఉందన్నారు.కాలనీ అభివృద్ధి కోసం అవసరమైన నిధులను మంజూరు అయ్యేలా చొరవ తీసుకుంటానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.గణేష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి వర్గం సభ్యులు తదితజరులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు నేమూరి మహేష్ గౌడ్, సీసీ ఏస్ పద్మరెడ్డి ,గుమ్మడి జంపాల్ రెడ్డి, కశు వజ్జల విద్యాసాగర్, ఎమ్మెస్ చారి, దాసరి కనకయ్య, ఏనుగు సురేందర్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి కాలనీ వాసులు మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యాభై లక్షలతో ట్రైబల్ కమ్యూనిటీ హాల్



**అక్షర్ విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఏకలవ్య వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ ట్రైబల్ కమ్యూనిటీ హాల్ ను 50 లక్షల రూపాయలతో నిర్మించినట్లు కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజక వర్గం ఐదో వార్డు కాకగూడలో నిర్మాణం పూర్తి చేసుకున్న హాల్ ప్రారంభోత్స కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు.వారి సొంత నిధులతో నిర్మించుకోవడం అందరికి ఆదర్శమన్నారు.ఈ హాల్ లో లైబ్రరీ, రీడింగ్ రూమ్ లు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుందన్నారు.ఇక కాలనీలో నెలకొన్న రోడ్డు, బోర్వెల్ సమస్యను అతి త్వరలోనే పరిష్కరిస్తాం అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు టోపీ శంకర్,విజయానంద,నాగభూషణం రెడ్డి, ఏకలవ్య వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగా ప్రసాద్, సాయిప్రసాద్, సదానందం, రఘునందన్,మహేష్,అంజయ్య, తదితరలు పాల్గొన్నారు.

# ఆరో రోజు ఎమ్మెల్యే బస్తీ పర్యటన.. పార్క్,రోడ్లు, విద్యుత్ సమస్యల పరిష్కారం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ నియోజక వర్గంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ తలపెట్టిన బస్తీ పర్యటన ఆరోవ రోజుకు చేరింది.స్థానిక ఐదో వార్డు వెస్ట్ మరేడ్ పల్లి శేషాచల కాలనీలో పర్యటించిన అయనకు స్థానిక సమస్యలను వివరించారు. కాలనీలో అవసరమైన పార్క్ ను అభివృద్ధి చేపిస్తానని హామీ ఇచ్చారు. అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ లైన్లను సరిచేస్తాని తెలిపిన ఆయన సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెల్లి తక్షణమే పరిష్కారం చేయాలని కోరారు.అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ లైన్లను సరిచేయడం వంటి పనులను కంటోన్మెంట్, ఎలక్ట్రిసిటీ అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూస్తానని చెప్పారు. గతంలో మాజీ బోర్డు సభ్యులు, గత పాలకులు ఆయా సమస్యలను గుర్తించి పరిష్కారం చేయలేదని, నేడు ఈ పరిస్థితులు తప్పలేదన్నారు. చిన్న చిన్న సమస్యలను కూడా పట్టించుకోలేదన్నారు. బోర్డు ఎన్నికలు నిర్వహిస్తే, చిన్న చిన్న సమస్యలు స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు.కేంద్రం బకాయిలు ఇవ్వకుండా, ఎన్నికలు నిర్వహించకుండా కంటోన్మెంట్ బోర్డును చిన్న చూపు చూస్తుందని ఆరోపించారు. అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.నియోజక వర్గంలో మౌలిక వసతుల కల్పనకు కు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించి సహకారం ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ బివి హరినాథ్, ఉపాధ్యక్షుడు రమేష్,సెక్రటరీ మహేష్, కోశాధికారి ఉమా మహేశ్వర్, సలహాదారు రామ్ సింగ్,కమిటీ సభ్యులు ధనశ్రీ, కిషన్, శ్రీనివాస్,గంగిశెట్టి, ప్రదీప్ అగర్వాల్, వంగపల్లి రాజు,దినేష్,ఆదర్శ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకి రవీందర్, పెద్దాల నరసింహ, నాగేందర్ యాదవ్, బిక్షపతి, విష్ణు,భరత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి దేశ అభివృద్ధి

ఏకగ్రీవమైన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపిన

తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**అక్షర విజేత తాండూరు :** గ్రామ అభివృద్ధికి నా సహకారం ఎప్పటికీ ఉంటుంది. తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తాండూర్ నియోజకవర్గం లోని యాలాల్ మండలం లక్ష్మీ నారాయణ పూర్ గ్రామ సర్పంచ్ గుర్రాల నాగమణి ఏకగ్రీవం కావడంతో వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా తాండూరు మండలం చిట్టి ఘనపూర్ గ్రామ సర్పంచ్ పటేల్ విజయ్ కుమార్ ఏకగ్రీవం కావడంతో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# దానిమ్మ పండు కాదండోయ్.. ఆకులతో బోలెడు లాభాలు






దానిమ్మ పండు ఆరోగ్యానికి చాలా మంచిది. ముఖ్యంగా రక్త హీనత సమస్యతో బాధపడుతున్నవారికి ఇది బెస్ట్. దానిమ్మ పండు హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగు పరుస్తుంది. అంతే కాకుండా దీనిని ప్రతి రోజూ తినడం వలన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అయితే చాలా మంది దానిమ్మ పండుతోనే చాలా ప్రయోజనాలు అనుకుంటారు. కానీ అలా అనుకుంటే పప్పులో కాలు వేసినట్లేనంట. దానిమ్మపండుతో కంటే ఆకులతో బోలెడు ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు. అవి ఏవో ఇప్పుడు తెలుసుకుందాం. చాలా మంది దానిమ్మ పండ్లు తినడానికే ఎక్కువ ఇష్టపడుతారు. ఎందుకంటే దానిమ్మ పండ్లు తినడానికి రుచిగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అయితే పండ్ల కంటే దానిమ్మ ఆకులతోనే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. ముఖ్యంగా కడుపు సంబంధ సమస్యలతో బాధపడే వారికి దానిమ్మ ఆకులు చాలా మంచిదని చెప్తున్నారు ఆరోగ్య నిపుణులు. చాలా మంది దానిమ్మ పండ్లు తినడానికే ఎక్కువ ఇష్టపడుతారు. ఎందుకంటే దానిమ్మ పండ్లు తినడానికి రుచిగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అయితే పండ్ల కంటే దానిమ్మ ఆకులతోనే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. ముఖ్యంగా కడుపు సంబంధ సమస్యలతో బాధపడే వారికి దానిమ్మ ఆకులు చాలా మంచిదని చెప్తున్నారు ఆరోగ్య నిపుణులు.

**1 / 5**

దానిమ్మ ఆకుల్లో మంచి ఔషధ గుణాలు ఉన్నాయంట. అందువల వీటి రసం తాగడం వలన కామెర్ల వ్యాధి, డయేరియా, మలబద్ధకం సమస్యతో బాధపడే వారు ఆ సమస్యల నుంచి త్వరగా ఉపశమనం పొందుతారంట. ముఖ్యంగా ఇది జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందంట. దానిమ్మ ఆకుల్లో మంచి ఔషధ గుణాలు ఉన్నాయంట. అందువల వీటి రసం తాగడం వలన కామెర్ల వ్యాధి, డయేరియా, మలబద్ధకం సమస్యతో బాధపడే వారు ఆ సమస్యల నుంచి త్వరగా ఉపశమనం పొందుతారంట. ముఖ్యంగా ఇది జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందంట.

**2 / 5**

అంతే కాకుండా దానిమ్మ ఆకులను మరగ బెట్టి ఆరసాన్ని ప్రతి రోజూ ఉదయం పరగడుపున లేదా రాత్రి పడుకునే సమయంలో తాగడం వలన అది శరీరానికి మంచి పోషకాలను అందిస్తుందంట. నిద్రలేమి సమస్యను తగ్గిస్తుందంట. అంతే కాకుండా ఈ ఆకుల రసాన్ని ప్రతి రోజూ తాగడం వలన రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందంట. అంతే కాకుండా దానిమ్మ ఆకులను మరగ బెట్టి ఆరసాన్ని ప్రతి రోజూ ఉదయం పరగడుపున లేదా రాత్రి పడుకునే సమయంలో తాగడం వలన అది శరీరానికి మంచి పోషకాలను అందిస్తుందంట. నిద్రలేమి సమస్యను తగ్గిస్తుందంట. అంతే కాకుండా ఈ ఆకుల రసాన్ని ప్రతి రోజూ తాగడం వలన రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందంట.

**3 / 5**

అలాగే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు సమస్యలతో బాధపడే వారికి కూడా దానిమ్మ ఆకుల రసం వరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వీటిని రసాన్ని కాస్త గోరు వెచ్చగా ఉన్నప్పుడు తాగడం వలన జలుబు, దగ్గు సమస్య నుంచి ఉపశమనం లభిస్తుందంట. అలాగే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు సమస్యలతో బాధపడే వారికి కూడా దానిమ్మ ఆకుల రసం వరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వీటిని రసాన్ని కాస్త గోరు వెచ్చగా ఉన్నప్పుడు తాగడం వలన జలుబు, దగ్గు సమస్య నుంచి ఉపశమనం లభిస్తుందంట.

**4 / 5**


వీటికే కాకుండా దానిమ్మ ఆకుల పేస్ట్ చర్మ వ్యాధుల నుంచి కూడా రక్షణకల్పిస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అందువలన తప్పకుండా వీటిని మీ డైట్ లో చేర్చుకోవాలని వారు సూచిస్తున్నారు. ( పై సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా మాత్రమే ఇచ్చినది. వైద్యులు దీనిని ధృవీకరించలేదు) వీటికే కాకుండా దానిమ్మ ఆకుల పేస్ట్ చర్మ వ్యాధుల నుంచి కూడా రక్షణకల్పిస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అందువలన తప్పకుండా వీటిని మీ డైట్ లో చేర్చుకోవాలని వారు సూచిస్తున్నారు. ( పై సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా మాత్రమే ఇచ్చినది. వైద్యులు దీనిని ధృవీకరించలేదు)

# ఈ టీ తాగితే పళ్లు పుచ్చిపోవు బ్యాక్టీరియా కూడా పారిపోతుంది



మన నోటి ఆరోగ్యం అనేది మన శరీర ఆరోగ్యం ఎంత బాగుందో చెప్పే అద్దం లాంటిది. నోరు శుభ్రంగా లేకపోతే పళ్ళ సమస్యలే కాకుండా.. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, గుండె జబ్బులు, షుగర్ వచ్చే అవకాశం కూడా పెరుగుతుంది. అందుకే నోటిని శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మంచి ఆహారం కూడా తినాలి. కింద చెప్పిన పదార్థాలను రోజూ మీ ఆహారంలో చేర్చుకుంటే పళ్ళు బలంగా ఉండటమే కాకుండా చిగుళ్లను కూడా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. పాలు, పెరుగు, జున్ను వంటి పాల పదార్థాలలో కాల్షియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి పళ్ళ పై ఉండే ఎనామెల్ అనే బలమైన పొరను గట్టిగా చేస్తాయి. దాంతో పళ్ళు బలంగా తయారవుతాయి. రోజూ ఒక కప్పు పాలు లేదా పెరుగు తీసుకోవడం ద్వారా పళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. యాపిల్, జామపండు, క్యారెట్ లాంటి పండ్లను నమలడం వల్ల నోటి లోపల ఉండే చెడు బ్యాక్టీరియాను తొలగించవచ్చు. ఇవి కేవలం పళ్ళకు మాత్రమే కాకుండా.. చిగుళ్ళకు కూడా మంచి చేస్తాయి. ఈ పండ్లలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల చిగుళ్ళ నుండి రక్తం కారడం, చిగుళ్ళలో మలినాలు చేరడం వంటి సమస్యలు తగ్గుతాయి. పాలకూర, బచ్చలికూర, కాలే వంటి ఆకుకూరలలో విటమిన్ %ూ%, విటమిన్ కాల్షియం, ఫోలేట్ వంటి పోషకాలు చాలా ఉంటాయి. ఇవి చిగుళ్ళకు అవసరమైన పోషకాలను అందించి ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయపడతాయి. ఆకుకూరలను రోజూ ఆహారంలో చేర్చుకోవడం వల్ల నోటి దుర్వాసన కూడా తగ్గుతుంది. గ్రీన్ టీలో కాటెచిన్స్ అనే సహజ రసాయనాలు ఉంటాయి. ఇవి బ్యాక్టీరియాను అడ్డుకుంటాయి, వాపులను తగ్గిస్తాయి. నోటి లోపల ఏర్పడే చిగుళ్ళ వాపు, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ప్రతి రోజూ ఒకసారి గ్రీన్ టీ తాగడం వల్ల పళ్ళు పుచ్చిపోకుండా కాపాడుకోవచ్చు. బాదం, జీడిపప్పు, పిస్తా వంటి డ్రై ఫ్రూట్స్ మాత్రమే కాకుండా.. నువ్వులు, శనగలు వంటి విత్తనాలు కూడా కాల్షియం, ప్రోటీన్లతో నిండి ఉంటాయి. ఇవి పళ్ళ కణాలను బలంగా చేయడంతో పాటు, శక్తిని కూడా ఇస్తాయి. పళ్ళ మీద పేరుకుపోయే మలినాలను శుభ్రం చేయడానికి కూడా సహాయపడతాయి. సాల్మన్, మాకెరెల్ వంటి చేపల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి చిగుళ్ళలో ఏర్పడే వాపును తగ్గించే సహజ ఔషధం లాగా పనిచేస్తాయి. పళ్ళ నొప్పులు, ఇన్ఫెక్షన్లను దూరం చేయడంలో ఇవి సహాయపడతాయి. నోటి ఆరోగ్యం బాగుండాలంటే కేవలం బ్రష్ చేయడం, మౌత్ వాష్ వాడటంతో సరిపోదు. మంచి ఆహారపు అలవాట్లు కూడా చాలా ముఖ్యమైనవి. పైన చెప్పిన పదార్థాలను వీలైనంత వరకు మీ రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే పళ్ళు ఆరోగ్యంగా, బలంగా ఉంటాయి.

# అబ్బాయిలకు త్వరగా బట్టతల ఎందుకు వస్తుందో తెలుసా ఈ చిన్న తప్పులే కారణం..



అబ్బాయిలకు అమ్మాయిల కంటే భిన్నమైన సమస్యలు ఉంటాయి. అబ్బాయిలకు జుట్టు తక్కువగా పెరుగుతుంది. అందుకే వారి జుట్టు సమస్యలు భిన్నంగా ఉంటాయి. అబ్బాయిలలో సర్వసాధారణమైన సమస్యలు పొడి జుట్టు, చుండ్రు. పొడి జుట్టు, చుండ్రు సమస్యలు అన్ని కాలాల్లో వీరికి సర్వసాధారణం.. జుట్టు సమస్యలు అమ్మాయిలకు మాత్రమేకాదు అబ్బాయిలకు కూడా వస్తాయి. నిజం చెప్పాలంటే.. అబ్బాయిలకు అమ్మాయిల కంటే భిన్నమైన సమస్యలు ఉంటాయి. అబ్బాయిలకు జుట్టు తక్కువగా పెరుగుతుంది. అందుకే వారి జుట్టు సమస్యలు భిన్నంగా ఉంటాయి. అబ్బాయిలలో సర్వసాధారణమైన సమస్యలు పొడి జుట్టు, చుండ్రు. పొడి జుట్టు, చుండ్రు సమస్యలు అన్ని కాలాల్లో వీరికి సర్వసాధారణం. వీటికి షాంపూ లేదా నూనె రాయడం చేస్తే సరిపోదు. జుట్టు సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. జుట్టులో తేమను నిర్వహించడానికి, పొడిబారడాన్ని తొలగించడానికి కొన్ని సహజ నివారణలను ఉపయోగించాలి. ఇది పొడి జుట్టును వదిలించుకోవడమే కాకుండా చుండ్రు వంటి సమస్యలను క్రమంగా నయం చేస్తుంది. దీని కోసం మీకు ఖరీదైన సెలూన్ చికిత్సలు తీసుకోవాల్సిన అవసరం లేదు. ఇంట్లో ఈ కింది సింపుల్ చిట్కాలు ట్రై చేయండి.. మీకు ఉంగరాల జుట్టు ఉంటే.. అది పొడిబారడం త్వరగా జరుగుతుంది. ప్రతిరోజూ మీ జుట్టుకు షాంపూ చేయడం వల్ల జుట్టు నుండి సహజ నూనెలు తొలగిపోతాయి. అందుకే వారానికి రెండుసార్లు మాత్రమే షాంపూ చేసి, మిగిలిన రోజుల్లో మీ జుట్టును నీటితో కడిగితే సరిపోతుంది. జుట్టును సూర్య కిరణాల నుండి రక్షించుకోవాలి. కిరణాలు చర్మాన్ని మాత్రమే కాకుండా జుట్టు బయటి పొరను కూడా దెబ్బతీస్తాయి. ఈ పొర జుట్టు తేమను అసురక్షితంగా ఉంచుతుంది. అందుకే బయటకు వెళ్ళేటప్పుడు టోపీ లేదా స్కార్ఫ్ ఉపయోగించాలి. తద్వారా మీ జుట్టు ఎండ నుంచి రక్షించబడుతుంది. ఉప్పు లేదా క్లోరిన్ కలిగిన నీరు వినియోగిస్తే.. అది నెమ్మదిగా జుట్టులోని తేమను తొలగిస్తుంది. దీని ప్రభావాలను తగ్గించడానికి, నిమ్మకాయ నీరు లేదా ఆపిల్ సైడర్ వెనిగర్ తో జుట్టును శుభ్రం చేసుకోవడం మంచిది. వేడి నీరు జుట్టును డ్రై అయ్యేలా చేస్తుంది. తల నుండి తేమను పీల్చుకుంటుంది. కాబట్టి మీ తల స్నానం చేయడానికి ఎల్లప్పుడూ చల్లని లేదా సాధారణ ఉష్ణోగ్రత కలిగిన నీటిని వాడటం మంచిది. ఇది జుట్టు మెరుపును కాపాడుకోవడానికి సహాయపడుతుంది. షాంపూ ఉపయోగించిన తర్వాత జుట్టులో తేమను లాక్ చేయడానికి లీవ్-ఇన్ కండిషనర్ ఫలితం పనిచేస్తుంది. దీన్ని జుట్టుకు అప్లై చేసి 20-30 నిమిషాలు అలాగే ఉంచాలి. తర్వాత నీటితో శుభ్రం చేసుకోండి. ఇది జుట్టు పెరుగుదలను ప్రేరేపించడం ప్రారంభిస్తుంది. పొడిబారడాన్ని తగ్గిస్తుంది. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుని సంప్రదించాలని గుర్తుంచుకోండి.

# చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి


చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా? ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి.. మీకూ జుట్టు రాలుతుందా? దీన్ని నివారించడానికి మనం రకరకాల మార్గాలు ప్రయత్నిస్తుంటాం. కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్కు సైతం గురవుతుంటారు. వివిధ మందులు, నూనెలు ఎన్ని ప్రయత్నించినా సరైన ఫలితాలు దక్కడం.. నేటి కాలంలో ప్రతి ఒక్కరినీ వేధిస్తున్న సమస్యల్లో జుట్టు రాలడం ఒకటి. దీన్ని నివారించడానికి మనం రకరకాల మార్గాలు ప్రయత్నిస్తుంటాం. కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్కు సైతం గురవుతుంటారు. వివిధ మందులు, నూనెలు ఎన్ని ప్రయత్నించినా సరైన ఫలితాలు దక్కడం లేదని బాధపడే వారికి నిపుణులు చక్కని పరిష్కారం చూపుతున్నారు. ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా సులభమైన పద్ధతుల్లో ఇంటి వద్దనే వీటిని ట్రై చేయవచ్చు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

**ఆహార విషయంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి**

నిజానికి, మనం తినే ఆహారం మన జుట్టు, చర్మాన్ని ప్రభావితం చేస్తుంది. అందువల్ల చర్మం ఆరోగ్యంగా, తాజాగా, ప్రకాశవంతంగా కనిపించాలంటే, జుట్టు బలంగా, పొడవుగా ఉండాలంటే పోషకాహారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ముఖ్యంగా ఆహారంలో విటమిన్ అధికంగా ఉండే గుడ్లు, పెరుగు వంటివి చేర్చుకోవాలి.

**ఆముదం నూనె**

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంతో పాటు బయటి నుండి జుట్టును పోషించడానికి ఆముదం భలేగా పనిచేస్తుంది. ముందుగా ఓ చిన్న గిన్నెలో నాలుగు టేబుల్ స్పూన్ల ఆముదం నూనె తీసుకోవాలి. దానిలో కొన్ని మెంతులు వేసి బాగా మరిగించాలి. చల్లారాక రాత్రి పడుకునే ముందు ఈ నూనెను తలకు పట్టించాలి. మరుసటి రోజు ఉదయం షాంపూతో తలస్నానం చేయాలి. రాత్రిళ్లు ఇలా చేయడం వల్ల జుట్టు రాలడం క్రమంగా తగ్గుతుంది. ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలు.. పోషించలేక దొంగగా మారిన మొగుడు! టిష్యూ వాడే వారికి అలర్ట్.. ఇవి ఎంత డేంజరో తెలుసా?



ఇంటి కిటికీలో నుంచి రూ.500 నోట్ల వర్షం.. . . అరగంట తర్వాత షాంపూతో తల స్నానం చేయాలి. ఇది తలపై కొత్త జుట్టు పెరగడానికి సహాయపడుతుంది.చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా? ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి.. మీకూ జుట్టు రాలుతుందా? కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్కు సైతం గురవుతుంటారు.

# ఇవి తింటే ఫుల్ ఎనర్జీగా ఉంటారు..! అలసట ఎక్కడికో ఎగిరిపోతుంది..!



పుట్టగొడుగులు మన ఆరోగ్యాన్ని చాలా రకాలుగా బాగు చేయగల శక్తి ఉన్న సహజ ఆహార పదార్థాలు. వీటిని మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి ఎన్నో మంచి ప్రయోజనాలు వస్తాయి. వీటిలో ఉండే ప్రత్యేక పోషకాలు శరీరాన్ని లోపలి నుండి బలంగా చేస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు మన రోగనిరోధక శక్తిని బలంగా చేస్తాయి. శరీరాన్ని హాని చేసే చెడు పదార్థాల నుండి కాపాడి, వ్యాధులను తట్టుకునే శక్తిని ఇస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే సహజ పోషకాలు శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయి. దీనివల్ల గుండెకు సంబంధించిన జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. బరువు తగ్గాలనుకునే వాళ్ళకు పుట్టగొడుగులు చాలా మంచివి. వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. అందుకే డైటింగ్ చేసేవాళ్ళు వీటిని తినడం మంచిది. ఇవి తిన్న తర్వాత తొందరగా ఆకలి వేయదు. తక్కువ ఆహార పదార్థాల్లో విటమిన్ %ణ% ఎక్కువగా ఉంటుంది. వాటిలో పుట్టగొడుగులు ఒకటి. ఇది ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. పుట్టగొడుగుల్లో విటమిన్ %బీ1, బీ2, బీ3, బీ5, బీ%6 వంటివి చాలా ఉంటాయి. వీటివల్ల శరీర శక్తి పెరిగి, అలసట తగ్గుతుంది. కొన్ని పరిశోధనల ప్రకారం.. పుట్టగొడుగుల్లో క్యాన్సర్ వ్యతిరేక గుణాలు ఉంటాయని భావిస్తున్నారు. ఇవి శరీర కణాలను కాపాడి క్యాన్సర్ రాకుండా నిరోధించగలవు. పుట్టగొడుగులు మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. మెదడు ఆరోగ్యానికి మంచి పోషకాలు వీటిలో ఉన్నాయి. ఇవి జీర్ణవ్యవస్థను బలంగా చేయడంలో ముఖ్యంగా పనిచేస్తాయి. ఫైబర్ ఎక్కువగా ఉండటంతో మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. వీటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అందుకే షుగర్ ఉన్నవాళ్లకు ఇవి మంచివి. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఫైబర్ తో పాటు సెలెనియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉండటం వల్ల పుట్టగొడుగులు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో సహాయపడతాయి. చెడు పదార్థాలు బయటకు వెళ్లే ప్రక్రియను వేగంగా చేస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే విటమిన్లు, మినరల్స్ వల్ల చర్మం ఆరోగ్యంగా కనిపిస్తుంది, జుట్టు అందంగా మెరుస్తుంది. పుట్టగొడుగులను రెగ్యులర్ గా ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి శక్తి, మనసుకు ప్రశాంతత, శరీరం శుభ్రంగా ఉండటం అన్నీ కలుగుతాయి. అయితే, శుభ్రంగా ఉంచిన, సరిగ్గా వండిన పుట్టగొడుగులనే తినడం మంచిది.

# బాదం ఎక్కువగా తింటున్నారా..? నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసా..?



బాదం పప్పు చాలా మంచి పోషకాలు ఉన్న ఆహారం. దీనిలో ఉండే విటమిన్లు, మినరల్స్, మంచి కొవ్వుల వల్ల శరీరానికి శక్తి వస్తుంది. అందుకే దీనిని కూడా ఆహారంలో ఉంచుతారు. అందులో ఉండే విటమిన్ ఇ చర్మానికి, జుట్టుకు మంచిది. అయితే ఎక్కువగా తింటే మంచిది కాదు.. కొన్ని సమస్యలు రావచ్చు. ముఖ్యంగా బాదం పప్పును ఎక్కువ తింటే కొన్ని చెడు ప్రభావాలు తప్పవు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. బాదం ఎక్కువగా తినడం వల్ల కొందరికి అలర్జీలు రావచ్చు. దీనిలో ఉండే ప్రోటీన్లు, నూనె పదార్థాలు శరీరానికి సరిపడకపోతే దద్దుర్లు, చర్మంపై ఎరుపు రంగు మచ్చలు, అలర్జీ లాంటి సమస్యలు ఏర్పడవచ్చు. బాదం పప్పులో కొంతవరకు నూనె ఎక్కువగా ఉంటుంది. దీన్ని ఎక్కువ తింటే జీర్ణక్రియపై ప్రభావం చూపుతుంది. ఇది కొన్నిసార్లు కడుపు నొప్పి, వాంతులు లేదా వికారం లాగా కనిపించవచ్చు. ముఖ్యంగా ఖాళీ కడుపుతో ఎక్కువ తింటే ఈ సమస్యలు మరింత ఎక్కువగా ఉండవచ్చు. బాదంలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. దానితో పాటు కొవ్వు పదార్థాలు కూడా పుష్కలంగా ఉంటాయి. ఒక పరిమితికి మించి తింటే శరీరంలో ఎక్కువ కేలరీలు చేరి కొవ్వుగా పేరుకుపోయే అవకాశం ఉంది. ఇది చాలా కాలానికి బరువు పెరగడానికి కారణమవుతుంది. బాదం పప్పులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. తక్కువగా తింటే ఇది అరుగుదలకు మంచిది. కానీ ఎక్కువగా తింటే గ్యాస్ రావడం, కడుపు బరువుగా అనిపించడం, కడుపు నిండిన ఫీలింగ్ వల్ల అసౌకర్యం కలగడం లాంటి సమస్యలు వస్తాయి. ఫైబర్ త్వరగా అరక్కపోవడం వల్ల ఈ రకమైన సమస్యలు ఉంటాయి. బాదంలో ఆక్సలేట్ అనే పదార్థాలు ఉండే అవకాశం ఉంది. ఇవి ఎక్కువైతే కిడ్నీల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా ఇప్పటికే కిడ్నీ సమస్యలు ఉన్నవారు బాదం ఎక్కువగా తినడం మానుకోవడం మంచిది. బాదం తొక్కతో తినడం వల్ల లేదా సరిగ్గా శుభ్రం చేయని బాదాలు తినడం వల్ల శరీరంలో సైనైడ్ వంటి హానికరమైన పదార్థాలు చేరే ప్రమాదం ఉంది. ఇది తక్కువగా ఉన్నా ఎక్కువగా తినడం వల్ల శరీరంపై చాలా కాలం పాటు ప్రభావం చూపవచ్చు. బాదం ఆరోగ్యానికి కచ్చితంగా మంచిది. కానీ ఎక్కువగా తింటే శరీరానికి హానికరమే. రోజుకు 5 నుంచి 6 బాదం పప్పులు మాత్రమే మితంగా తీసుకోవడం మంచిది.

# ఈ పండు అన్ని సమస్యలకు పరిష్కారం..! తిని మస్తు లాభాలు పొందండి..!



పైనాపిల్ అనేది తీపి రుచితో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండు. ఇందులో శరీరానికి అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది తినడం వల్ల శక్తి లభిస్తుంది. ఆరోగ్య నిపుణుల మాట ప్రకారం ఈ పండు ఎన్నో సమస్యలకు పరిష్కారంగా మారుతుంది. రోజూ కొంతమేర తినడం వల్ల ఆరోగ్యపరంగా మంచి మార్పులు కనపడతాయి. గుండె ఆరోగ్యం ప్రతి ఒక్కరికీ చాలా ముఖ్యం. పైనాపిల్ తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉండే అవకాశం పెరుగుతుంది. ఇది గుండె పని తీరును సమతుల్యంగా ఉంచే విధంగా పని చేస్తుంది. గుండె బలహీనత తగ్గి శక్తి పెరగడానికి సహాయపడుతుంది. వయసు పెరిగే కొద్దీ గుండె బలంగా ఉండటం అవసరం కాబట్టి ఈ పండు ఉపయోగపడుతుంది. జీర్ణక్రియ సరిగా లేకపోతే ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తాయి. పైనాపిల్ తినడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది. ఇందులో ఉండే ఎంజైములు ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడంలో సహాయపడతాయి. గ్యాస్, కడుపు బరువుగా ఉండటం వంటి సమస్యలు తగ్గుతాయి. రోజూ తక్కువ మోతాదులో ఈ పండును తినడం మంచిది. మన శరీరాన్ని రక్షించే రోగనిరోధక శక్తి బలంగా ఉండాలి. పైనాపిల్ తినడం వల్ల శరీరం రక్షణం పెరిగి వేడి, జలుబు, దగ్గు వంటి ఇన్ఫెక్షన్ల నుంచి బయటపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ %ూ% శరీరానికి రక్షణగా పనిచేస్తుంది. మానసిక ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. వృద్ధాప్యం వచ్చిన తరువాత ఎముకలు బలహీనపడుతుంటాయి. పైనాపిల్ తినడం వల్ల ఎముకలు బలంగా మారుతాయి. ఇది దినచర్యలో భాగంగా తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఎక్కువ. ఇందులో ఉండే మాంగనీస్ అనే ఖనిజం ఎముకల నిర్మాణంలో కీలకంగా పని చేస్తుంది. ఈ పండు ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బరువు తగ్గాలనుకునే వారు ఆహారంలో జాగ్రత్తలు తీసుకోవాలి. పైనాపిల్ తక్కువ క్యాలరీలు కలిగి ఉండటం వల్ల ఈ పండును తిన్నా బరువు పెరగరు. పైగా ఇది తీపి రుచి కలిగినప్పటికీ ఆరోగ్యానికి హాని చేయదు. ఎక్కువ నీటిశాతం ఉండటం వల్ల కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. దీని వల్ల ఆకలిని తగ్గించుకోవచ్చు. చర్మం మెరవాలంటే సరైన పోషణ అవసరం. పైనాపిల్ తినడం వల్ల చర్మం ప్రకాశిస్తుంది. ముడతలు తగ్గుతాయి. ఈ పండు పొడిబారిన చర్మానికి తేమను అందిస్తుంది. పింపుల్స్ వంటి సమస్యలు తగ్గుతాయి. ఆరోగ్యకరమైన చర్మం కోసం దీనిని ఆహారంలో చేర్చడం మంచిది. పైనాపిల్ గుండె, జీర్ణక్రియ, రోగనిరోధక శక్తి, ఎముకలు, బరువు నియంత్రణ, చర్మం వంటి అనేక భాగాలకు మేలు చేస్తుంది.

## మార్కెట్ కుప్పకూలడం ఖాయం.. వాటిపైనే పెట్టుబడి పెట్టడండి! రాబర్ట్ కియోసాకి వార్నింగ్




రచయిత రాబర్ట్ కియోసాకి ఈ వేసవిలో "చరిత్రలో అతిపెద్ద మార్కెట్ క్రాష్" సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. స్టాక్‌లు, బాండ్లకు బదులుగా బంగారం, వెండి, బిట్‌కాయిన్ వంటి ప్రత్యామ్నాయ ఆస్తులలో పెట్టుబడి పెట్టాలని సూచించారు. సాంప్రదాయ ఆర్థిక వ్యవస్థ నుండి దూరంగా ఉండి, స్వావలంబన పొందడంపై ఆయన దృష్టి సారించారు. అత్యధికంగా అమ్ముడైన వ్యక్తిగత ఫైనాన్స్ పుస్తకం రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి "చరిత్రలో అతిపెద్ద మార్కెట్ క్రాష్" ఈ వేసవిలో ప్రారంభమవుతుందని హెచ్చరించారు. పెట్టుబడిదారులను స్టాక్‌లు, బాండ్ల నుండి బయటకు వెళ్లి బంగారం , వెండి, బిట్‌కాయిన్ వంటి ప్రత్యామ్నాయ ఆస్తులల్లో పెట్టుబడి పెట్టుకోవాలని కోరారు. ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ.. "నేను హెచ్చరించలేదని చెప్పకండి. నా పుస్తకం రిచ్ డాడ్స్ ప్రాఫసీ (2013)లో ఊహించినట్లుగా చరిత్రలో అతిపెద్ద క్రాష్ రాబోతోంది. క్రాష్ సమయం ఇప్పుడు, ఈ వేసవి అంతా ఉంటుందని నేను భయపడుతున్నాను." "స్టాక్, బాండ్ మార్కెట్లు కుప్పకూలినప్పుడు లక్షలాది మంది, ముఖ్యంగా నా తరం బూమర్లు తుడిచిపెట్టుకుపోతారు" అని కియోసాకి హెచ్చరించారు. అదే సమయంలో "ముందుకు సాగే లక్షలాది మంది చాలా ధనవంతులు కావచ్చు, మీకు తెలిసినట్లుగా.. మీరు చాలా ధనవంతులు అయ్యే వారిలో ఒకరిగా ఉండాలని నేను కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. ఈ తిరోగమనం ఈక్విటీలు, బాండ్లకే పరిమితం కాదని కియోసాకి అన్నారు. "ఈ వేసవిలో, స్టాక్, బాండ్, రియల్ ఎస్టేట్ మార్కెట్లు కుప్పకూలినప్పుడు%ౌ% బిలియన్ల మంది బంగారం, వెండి, బిట్‌కాయిన్‌ల వైపు చూస్తారు" అని ఆయన రాశారు. కాగితపు పెట్టుబడుల కంటే భౌతిక ఆస్తులకే తన ప్రాధాన్యతను పునరుద్ఘాటిస్తూ.. రేపు నేను నా స్థానిక బంగారం, వెండి డీలర్ వద్దకు వెళ్లి నిజమైన వెండిని కొనుగోలు చేస్తానని అన్నారు. కియోసాకి తన అనుచరులను తక్షణ చర్య తీసుకోవాలని కోరారు. "వెండి ధర ఔన్సుకు దాదాపు 35 డాలర్లుగా ఉంది, అంటే ప్రపంచంలో ఎక్కడైనా దాదాపు ప్రతి ఒక్కరూ.. ధనవంతులు అయ్యే అవకాశం ఉంది.. లక్షలాది మంది పేదలు అవుతారు." "రేపు మీరు ఏమి చేయబోతున్నారు.. ధనవంతులు అవుతారా లేదా పేదవారు అవుతారా? దయచేసి ధనవంతులు కావడానికి ఎంచుకోండి. జాగ్రత్తగా ఉండండి." అని అన్నారు. సాంప్రదాయ ఆర్థిక వ్యూహాల నుండి దూరంగా ఉండాలని పిలుపునిస్తూ, ఆస్తుల సేకరణ వ్యవస్థాపకత ద్వారా వ్యక్తులు స్వావలంబన పొందాలని ఆయన కోరారు.

## ఓర్నాయనో.. మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు.. తెలుగు రాష్ట్రాల్లో తులం ఎంత ఉందంటే



ఏప్రిల్ నెలలో ఏకంగా లక్ష దాటిన పసిడి ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. ఇటీవల కాలంలో లక్ష నుంచి 95వేల వరకు దిగొచ్చిన పసిడి ధరలు.. ఆ తర్వాత కొన్ని రోజుల్లోనే 99 వేలు దాటింది. పసిడి, వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి తగ్గితే.. మరికొన్ని సార్లు పెరుగుతూ వస్తుంటాయి.. అయితే.. ఇటీవల కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం ధరలు భారీగా పెరిగాయి.. ఏప్రిల్ నెలలో ఏకంగా లక్ష దాటిన పసిడి ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. ఇటీవల కాలంలో లక్ష నుంచి 95వేల వరకు దిగొచ్చిన పసిడి ధరలు.. ఆ తర్వాత కొన్ని రోజుల్లోనే 99 వేలు దాటింది. ఈ క్రమంలోనే.. తాజాగా బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి.. జూన్ 05 2025 గురువారం ఉదయం వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర 99,180 ఉండగా.. 22 క్యారెట్ల ధర 90,910 గా ఉంది. 10గ్రాముల గోల్డ్ ధరపై రూ.10 మేర పెరిగింది. వెండి కిలో ధర రూ.100 పెరిగి.. రూ.1,02,100లుగా ఉంది.

### ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,180గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.90,910 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,13,100లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,180 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.90,910లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,13,100 లుగా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,330, 22 క్యారెట్ల ధర రూ.91,060 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,02,100లుగా ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.99,180, 22 క్యారెట్ల ధర రూ.90,910 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,02,100లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.99,180, 22 క్యారెట్ల ధర రూ.90,910 లుగా ఉంది. వెండి ధర కిలో రూ.1,13,100లుగా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.99,180, 22 క్యారెట్ల ధర రూ.90,910 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,02,100 లుగా ఉంది.

ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు.. ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## ప్రయాణికులకు ఆ బీమాతో ఎంతో ధీమా.. టూర్స్ వెళ్లే వారికి ఎంతో భరోసా



ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో ప్రయాణ సమయాన్ని తగ్గించుకునేందుకు చాలా మంది విమాన ప్రయాణాన్ని ఇష్టపడుతున్నారు. అయితే అనుకోని సందర్భాల్లో ఈ ప్రయాణాల్లో చాలా ప్రహసనానికి గురికావాల్సి ఉంటుంది. కానీ విమాన టిక్కెట్ కొనుగోలు సమయంలో చిన్న టిప్ పాటిస్తే ప్రయాణ సమయంలో మనకు కలిగిన నష్టాన్ని కవర్ చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో విమాన ప్రయాణికులు టిక్కెట్ బుకింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుసుకుందాం. దేశీయ లేదా అంతర్జాతీయ గమ్యస్థానాలకు ప్రయాణాలను ప్లాన్ చేస్తున్నప్పుడు చాలా మంది భారతీయ ప్రయాణికుల మనస్సుల్లో ప్రయాణ బీమాను కొనుగోలు చేయాలనే ఆలోచన చాలా అరుదుగా వస్తుంది. బడ్జెట్ పరిమితుల కారణంగా వారు తరచుగా దీనిని భరించలేని లగ్జరీగా భావిస్తారు. అయితే వాతావరణ మార్పుల నేపథ్యంలో విమానం క్యాన్సిల్ అయితే మనకు కలిగే నష్టాన్ని బీమా ద్వారా భర్తీ చేసుకోవచ్చని నిపుణులు వివరిస్తున్నారు. ప్రయాణ బీమా సాంప్రదాయకంగా వైద్య అత్యవసర పరిస్థితులు, ప్రమాదాలు, సామగ్రి లేదా పత్రాల నష్టాన్ని కవర్ చేస్తున్నారు. ఇటీవల కాలంలో వాతావరణ సంబంధిత అంతరాయాల సమయంలో ప్రయాణ బీమా ప్రాముఖ్యతను చాలా మంది ఎక్కువగా పరిశీలిస్తున్నారు. ప్రతికూల వాతావరణంతో సహా వివిధ కారణాల వల్ల విమానాలు రద్దు చేసే అవకాశం ఉంటుంది. అందువల్ల ట్రిప్ రద్దు లేదా ఆలస్యం వంటి పరిణామాలను ప్రయాణ బీమా కవర్ చేస్తుందని నిపుణులు చెబుత్తున్నారు. అలాగే ప్యాకేజీ ట్రిప్‌లలో టూర్ ఆపరేటర్లు రద్దు చేసిన వాటిని చాలా పాలసీల కింద తిరిగి పొందలేమని కూడా వివరిస్తున్నారు. వరదలు లేదా భారీ వర్షం వంటి తీవ్రమైన వాతావరణ సంఘటనల సమయంలో విమాన ఆలస్యం, ట్రిప్ రద్దు అనేది అత్యంత సాధారణ క్లెయిమ్‌లుగా ఉంటాయి. ఇలాంటి సంఘటనలు ప్రయాణ ప్రణాళికలను నేరుగా దెబ్బతీస్తాయి. అలాగే పేర్కొన్న కనీస సమయాన్ని మించిపోతే బీమా క్లెయిమ్ చేసుకోవచ్చు. ముఖ్యంగా పాలసీదారుడు విదేశాల్లో ఉన్నప్పుడు నష్టం జరిగితే ప్రయాణ అంతరాయాలను కవర్ చేయడమే కాకుండా భారతదేశంలో కూడా బీమా క్లెయిమ్ అయ్యేలా రక్షణ కల్పించే పాలసీలను ఎంచుకోవాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. ఇటీవల కాలంలో కరోనా మహమ్మారి తర్వాత వాతావరణ అంతరాయం మధ్య ప్రయాణికులు మరింత బలమైన బీమాను ఎంచుకుంటున్నారని నిపుణులు వివరిస్తున్నారు. చాలా మంది వైద్య ఖర్చులు, మోసం లేదా చివరి నిమిషంలో రద్దులను కవర్ చేయడానికి 2,50,000 డాలర్లు నుంచి 5,00,000 డాలర్ల వరకు అధిక మొత్తంలో బీమా ఉన్న పాలసీలను ఇష్టపడుతున్నారని పేర్కొంటున్నారు.

# ప్రయాణికులకు అలర్ట్ ఐఆర్‌సీటీసీ కీలక నిర్ణయం

# ఇలా చేయకపోతే తత్కాల్ టికెట్స్ బుక్ చేయలేరు




నాన్-ఏసీ కేటగిరీలో మే 24 నుండి జూన్ 2 వరకు ప్రతిరోజూ సగటున 1,18,567 టిక్కెట్లు ఆన్‌లైన్‌లో బుక్ అయినట్లు రైల్వేలు తెలిపాయి. వాటిలో 4,724 టిక్కెట్లు, అంటే మొత్తం టిక్కెట్లలో 4%. మొదటి నిమిషంలోనే బుకింగ్ జరిగాయి. రెండవ నిమిషంలో 20,786 టిక్కెట్లు సాధారణంగా రైలు ప్రయాణం చేయాలంటే ముందుగా టికెట్స్ బుక్ చేసుకుంటాము. అలాగే ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో లేదా టికెట్ బుకింగ్ లేని సమయంలో తత్కాల్ టికెట్ల కోసం ప్రయత్నం చేస్తుంటారు. ఈతత్కాల్ టికెట్ బుకింగ్ కోసం రైల్వేలు త్వరలో ఈ-ఆధార్ వెరిఫికేషన్ పనిని ప్రారంభించబోతున్నాయి. దీని ద్వారా నిజమైన ప్రయాణికులు అవసరమైన సమయంలో కన్ఫర్మ్ చేసిన టిక్కెట్లను పొందవచ్చు. దీనికి సంబంధించి రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ టిట్ చేశారు. తత్కాల్ టికెట్ బుకింగ్ మొదటి 10 నిమిషాల్లో ఆధార్‌తో అనుసంధానించబడిన టిక్కెట్లను బుక్ చేసుకునే వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు రైల్వేలు కూడా తెలిపాయి. తత్కాల్ విండో తెరిచిన మొదటి 10 నిమిషాల్లో అధీకృత ఏజెంట్లు కూడా సిస్టమ్‌లో టిక్కెట్లను బుక్ చేసుకోవడానికి అనుమతించరు. అటువంటి పరిస్థితిలో ఆధార్‌తో అనుసంధానించిన అకౌంట్లు ఉన్న వ్యక్తులు టిక్కెట్లను బుక్ చేసుకోవడంలో మరింత సౌలభ్యాన్ని కలిగి ఉంటారని రైల్వే ప్రకటన తెలిపింది. ఆటోమేటెడ్ సాధనాలను ఉపయోగించి ఆన్‌లైన్‌లో టిక్కెట్లు బుక్ చేసుకునే టికెట్ ఏజెంట్లపై రైల్వేలు ప్రచారం ప్రారంభించాయని మంత్రిత్వ శాఖ అధికారులు తెలిపారు . దీని కోసం కృత్రిమ మేధస్సును ఉపయోగిస్తున్నారు. ఇటీవల జరిగిన ఖాతాల దర్యాప్తులో 20 లక్షల ఇతర ఖాతాలు కూడా అనుమానాస్పదంగా ఉన్నాయని రైల్వేలు చెబుతున్నాయి. వారి ఆధార్, ఇతర పత్రాలను తనిఖీ చేస్తున్నారు. ప్రస్తుతం వెబ్‌సైట్‌లో 13 కోట్లకు పైగా క్రియాశీల సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. వీటిలో ఆధార్‌తో లింక్ చేయబడిన ఖాతాల సంఖ్య 1.2 కోట్లు.

**ఈ ఆటో డ్రైవర్ నెలకు రూ.8 లక్షలు సంపాదిస్తున్నాడు.. ఎలాగో తెలిస్తే ఆశ్చర్యపోతారు!**

ఇప్పుడు ఆధార్‌తో ప్రామాణీకరించని ఈ 11 కోట్ల 80 లక్షల ఖాతాలన్నింటిపై ప్రత్యేక దర్యాప్తు చేయాలని నిర్ణయించింది. అనుమానాస్పదంగా కనిపించే అన్ని ఖాతాలను బ్లాక్ చేస్తారు. తత్కాల్, ప్రీమియం తత్కాల్ సేవల కింద నిజమైన ప్రయాణికులకు మాత్రమే టిక్కెట్లు లభించేలా రైల్వేలు ప్రయత్నిస్తున్నాయి. అటువంటి పరిస్థితిలో తత్కాల్ బుకింగ్ మొదటి 10 నిమిషాల్లో తమ ఖాతాలను ఆధార్‌తో లింక్ చేసే ఖాతాదారులకు ప్రాధాన్యత లభిస్తుంది.

### తత్కాల్ టికెట్లకు ఎంత డిమాండ్ ఉంది?

ప్రతిరోజూ దాదాపు 2.25 లక్షల మంది ప్రయాణికులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌ల నుండి తత్కాల్ టిక్కెట్లను బుక్ చేసుకుంటున్నారని అధికారులు తెలిపారు. మే 24 నుండి జూన్ 2 వరకు ఆన్‌లైన్ తత్కాల్ టికెట్ బుకింగ్ సరళిని విశ్లేషించారు. %ూజ% క్లాస్‌లో మొత్తం సగటున 1,08,000 టిక్కెట్లలో మొదటి నిమిషంలో 5615 టిక్కెట్లు మాత్రమే బుక్ అయినట్లు తేలింది. విండో తెరిచిన రెండవ నిమిషంలో 22,827 టిక్కెట్లు బుక్ అయ్యాయి. %ూజ% పోలీస్ క్లాస్ విండో తెరిచిన మొదటి 10 నిమిషాల్లో ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో సగటున 67,159 టిక్కెట్లు బుక్ అయ్యాయి. ఇది ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో బుక్ చేయబడిన మొత్తం టిక్కెట్లలో 62.5%. ఏసీ క్లాస్ విండో తెరిచిన మొదటి గంటలోనే 92,861 టిక్కెట్లు బుక్ అయ్యాయి. ఇది ఏసీ క్లాస్‌లో ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న మొత్తం టిక్కెట్లలో 86% ఉన్నాయి. అలాగే 4.7% టిక్కెట్లు విండో తెరిచిన మొదటి గంట నుండి 4వ గంట మధ్య బుక్ అయ్యాయి. 6.2% టిక్కెట్లు నాల్గవ గంట నుండి పదవ గంట మధ్య అమ్ముడయ్యాయి. మిగిలిన 3.01% టిక్కెట్లు విండో తెరిచిన 10 గంటల తర్వాత బుక్ అయ్యాయి. నాన్-ఏసీ కేటగిరీలో మే 24 నుండి జూన్ 2 వరకు ప్రతిరోజూ సగటున 1,18,567 టిక్కెట్లు ఆన్‌లైన్‌లో బుక్ అయినట్లు రైల్వేలు తెలిపాయి. వాటిలో 4,724 టిక్కెట్లు, అంటే మొత్తం టిక్కెట్లలో 4%. మొదటి నిమిషంలోనే బుకింగ్ జరిగాయి. రెండవ నిమిషంలో 20,786 టిక్కెట్లు. అంటే మొత్తం టిక్కెట్లలో 17.5% అమ్ముడయ్యాయి. విండో తెరిచిన మొదటి 10 నిమిషాల్లోనే 66.4% టిక్కెట్లు అమ్ముడయ్యాయి.

## ఆ ప్రభుత్వం సంచలన నిర్ణయం.. ఇక అర్ధరాత్రి ఆన్‌లైన్ గేమింగ్ ఆడలేరు!



పిటిషనర్ల వాదనలను తోసిపుచ్చిన మద్రాస్ హైకోర్టు.. ప్రైవసీ హక్కు సంపూర్ణమైనది కాదని పేర్కొంది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సహేతుకమైన పరిమితులు విధించవచ్చు. ఖాళీ సమయాల్లో లాగిన్‌ను నిషేధించడం తప్పనిసరి చర్య అని కోర్టు పేర్కొంది. ఈ సమయం సాధారణంగా నిద్ర.. గత కొన్ని సంవత్సరాలుగా ఆన్‌లైన్ గేమింగ్ దేశంలో బాగా ప్రాచుర్యం పొందింది. కానీ తమిళనాడులో ఆన్‌లైన్ గేమ్‌లు ఆడటం కష్టంగా మారింది. ఇప్పుడు గేమర్‌లు అర్ధరాత్రి 12 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు గేమ్‌లోకి లాగిన్ అవ్వలేరు. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం ఆన్‌లైన్ గేమర్‌లను కఠినంగా నియంత్రించడానికి కొత్త చట్టాన్ని రూపొందించింది. దీని కోసం ప్రభుత్వం రాష్ట్రంలో తమిళనాడు ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ నిబంధనలు, 2025ని అమలు చేసింది. దీని కింద గేమర్‌లు అర్ధరాత్రి ఆన్‌లైన్ గేమ్‌లు ఆడలేరు. మద్రాస్ హైకోర్టు కూడా ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించింది. ఆటలో డబ్బు సంపాదించడానికి రుణాలు తీసుకొని కూడా ప్రజలు ఆన్‌లైన్ గేమ్‌లు ఆడతారు. దీని దుష్ప్రభావం ఏమిటంటే గేమర్‌లు అప్పుల ఉచ్చులో చిక్కుకుంటారు. అలాగే, ఆధార్ ఆధారిత ధృవీకరణ చేయించుకోవడం తప్పనిసరి. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యపై మద్రాస్ హైకోర్టు స్పందించింది. ఏ చర్యలు తీసుకున్నారో, భారతదేశంలో గేమింగ్ పరిశ్రమ ఎంత పెద్దదో తమకు తెలియజేయాలని పేర్కొంది.

**ఈ ఆటో డ్రైవర్ నెలకు రూ.8 లక్షలు సంపాదిస్తున్నాడు.. ఎలాగో తెలిస్తే ఆశ్చర్యపోతారు!**

ఖాళీ సమయాల్లో ఆన్‌లైన్ ఆటలపై నిషేధం!

తమిళనాడు ప్రభుత్వం ఆన్‌లైన్ రియల్ మనీ గేమ్‌లపై విధించిన నిబంధనలను మద్రాస్ హైకోర్టు ధృవీకరించింది. ప్రభుత్వం అర్ధరాత్రి 12 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు అలాంటి గేమ్‌లను నిషేధించింది. దీని అర్థం ఇప్పుడు గేమర్‌లు ఖాళీ సమయాల్లో ఆన్‌లైన్ గేమ్‌లను ఆడలేరు. దీనితో పాటు, గేమర్‌లు ఇప్పుడు గేమ్స్ ఆడటానికి ఆధార్ ఆధారిత %ఖ్జ% ధృవీకరణ చేయవలసి ఉంటుంది.

### పిటిషనర్ వైపు

తమిళనాడు ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ నిబంధనలు, 2025 ఏకపక్షంగా, రాజ్యాంగ విరుద్ధంగా, గోప్యతకు విరుద్ధమని పిటిషనర్ పేర్కొన్నారు. ఐటీ చట్టం కిందకు వచ్చే అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం చట్టాలు చేయలేదని ఆయన అన్నారు. ఈ హక్కు కేంద్రానికి ఉంది. రిజర్వ్ బ్యాంక్ ఆమోదించిన ఇతర పత్రాలతో కూడా ధృవీకరణ సాధ్యమే కాబట్టి %ఖ్జ% కోసం ఆధార్ తప్పనిసరి చేయడం కూడా అన్యాయని పేర్కొన్నారు.

### కోర్టు ఏం చెప్పింది?

పిటిషనర్ల వాదనలను తోసిపుచ్చిన మద్రాస్ హైకోర్టు.. ప్రైవసీ హక్కు సంపూర్ణమైనది కాదని పేర్కొంది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సహేతుకమైన పరిమితులు విధించవచ్చు. ఖాళీ సమయాల్లో లాగిన్‌ను నిషేధించడం తప్పనిసరి చర్య అని కోర్టు పేర్కొంది. ఈ సమయం సాధారణంగా నిద్ర, మానసిక విశ్రాంతి అవసరం. ఈ సమయంలో గేమింగ్‌ను అనుమతించడం ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ఈ నియమం రాష్ట్ర పరిధిలో ఉందని వ్యాఖ్యానించింది.

### ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమ విలువ రూ.30,747 కోట్లు:

ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం.. భారతదేశంలో ఆన్‌లైన్ గేమింగ్ రంగం 2029 నాటికి రెట్టింపు అయి రూ.75,000 కోట్లకు చేరుకుంటుంది. ఇది ప్రధానంగా రియల్ మనీ గేమ్‌ల ఆధిపత్యంలో ఉంటుంది. శాన్ ఫ్రాన్సిస్కోలో జరిగిన గేమ్ డెవలపర్స్ కాన్ఫరెన్స్ లో విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2024లో భారతదేశ ఆన్‌లైన్ గేమింగ్ మార్కెట్ ఆదాయం రూ.30,747 కోట్లుగా ఉంటుందని, ఇందులో రియల్ మనీ గేమింగ్ విభాగం దాదాపు 86% వాటాను కలిగి ఉంటుందని పేర్కొంది.

# ఈ ఆటో డ్రైవర్ నెలకు రూ.8 లక్షలు సంపాదిస్తున్నాడు ఎలాగో తెలిస్తే ఆశ్చర్యపోతారు!




తన వీసా అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నప్పుడు రూపానీ ఈ అనుభవాన్ని పంచుకున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా, ఎంబసీలో లాకర్ లేదా ఆప్షన్ అందుబాటులో లేనందున బ్యాగ్‌ను లోపలికి తీసుకెళ్లడం సాధ్యం కాదని ఆయన లింక్డ్ఇన్‌లో రాశారు. అప్పుడు ఫుట్‌పాత్‌పై నిలబడి ఉన్న ఒక ఆటో డ్రైవర్ స్మార్ట్ స్ట్రీట్ బిజినెస్ అంటే ఇదేనేమో.. ప్రపంచంలో పరిస్థితుల ముందు కుప్పకూలిపోయే వ్యక్తులు చాలా మంది ఉన్నారు. అయితే పరిస్థితులకు బానిసలుగా మారని, తమకంటూ కొత్త మార్గాన్ని ఏర్పరచుకోని వ్యక్తులు కొందరు ఉన్నారు. నేటి కాలంలో ఉద్యోగాల కోసం చాలా పోటీ ఉంది. ఒక వైపు, వంటి సంస్థల నుండి చదువుకున్న వారు మంచి ప్యాకేజీ కోసం తిరుగుతున్నప్పుడు, ముంబైకి చెందిన ఒక ఆటో డ్రైవర్ నెలకు 5 నుండి 8 లక్షల రూపాయలు సంపాదిస్తున్నాడు. ఎలాంటి కష్టపడకుండానే సంపాదిస్తున్నాడు. అతను చాలా సులభమైన సూత్రాన్ని పాటిస్తున్నాడు. అదేంటో తెలుసుకుందాం.

### ఆటో నడపకుండానే లక్షల సంపాదన

ముంబైకి చెందిన ఈ ఆటో డ్రైవర్ నెలకు 5 నుండి 8 లక్షల రూపాయలు సంపాదిస్తున్నాడు, అది కూడా ఆటో నడపకుండానే. చార్టర్డ్ అకౌంటెంట్లు, పెద్ద ఇంజనీర్లు కూడా ఇంత ఆదాయం సంపాదించలేరు. ఈ ఆటో డ్రైవర్ ఎటువంటి యాప్‌ను ఉపయోగించడు లేదా నిధులు లేదా సాంకేతిక పరిజ్ఞానం సహాయం తీసుకోడు. ప్రతిరోజూ అతను ముంబైలోని అమెరికన్ ఎంబసీ ముందు తన ఆటోను పార్క్ చేసి, అక్కడ ప్రజలు తమ బ్యాగులను ఉంచుకుంటున్నాడు. ఇది అతనికి ఆదాయాన్ని సంపాదిస్తుంది. లెన్స్‌కార్ట్ నాయకుడు రాహుల్ రూపానీ లింక్డ్ఇన్‌లో పోస్ట్ చేయడం ద్వారా ఈ సమాచారాన్ని పంచుకున్నారు.

**ఇక ఈ ఫోన్‌లలో యూట్యూబ్ పని చేయదు.. మీ మొబైల్ కూడా ఉందా?**

### ఆదాయం ఇలా వస్తుంది

తన వీసా అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నప్పుడు రూపానీ ఈ అనుభవాన్ని పంచుకున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా, ఎంబసీలో లాకర్ లేదా ఆప్షన్ అందుబాటులో లేనందున బ్యాగ్‌ను లోపలికి తీసుకెళ్లడం సాధ్యం కాదని ఆయన లింక్డ్ఇన్‌లో రాశారు. అప్పుడు ఫుట్‌పాత్‌పై నిలబడి ఉన్న ఒక ఆటో డ్రైవర్ ఒక సరళమైన పరిష్కారాన్ని సూచించాడు. అతను, "సార్, నాకు బ్యాగ్ ఇవ్వండి. నేను దానిని సురక్షితంగా ఉంచుతాను, ఇది నా రోజువారీ ఛార్జీ. ఛార్జీ రూ. 1000" అని అన్నాడు. డ్రైవర్ ప్రతిరోజూ తన ఆటోను రాయబార కార్యాలయం వెలుపల పార్క్ చేసి, ఒక్కో కస్టమర్‌కు రూ.1000కి బ్యాగులు ఉంచుకునే సౌకర్యాన్ని కల్పిస్తాడని రూపానీ చెప్పారు. అతనికి రోజుకు 20 నుండి 30 మంది కస్టమర్లు ఉంటే, అతను రూ.20,000 నుండి 30,000 వరకు సంపాదిస్తాడు. అంటే నెలలో మొత్తం 5 నుండి 8 లక్షల రూపాయలు సంపాదిస్తాడు, అది కూడా ఆటో నడపకుండానే.

### తెలివైన మార్గం:

తన ఆటోలో చట్టబద్ధంగా 30 సంచులను ఉంచుకోలేనందున, లాకర్ స్థలం ఉన్న స్థానిక పోలీసు అధికారితో భాగస్వామ్యం కుదుర్చుకున్నానని రూపానీ చెప్పారు. సంచులను అక్కడ సురక్షితంగా మరియు చట్టబద్ధంగా నిల్వ చేస్తారు. ఆటో కేవలం ఒక గరాటులా పనిచేస్తుంది.

# ఆదివాసీల అభివృద్ధికి అన్నీ ఆటంకాలే



ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కులు పరిరక్షణకు సంబంధించిన జీవోలు, చట్టాలు సక్రమంగా అమలవడం లేదని వ్యాసం పేర్కొంది. ఐటీడీఏలకు నిధులు మరియు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో సమర్థత తక్కువగా ఉంది. 'ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియా' ఆదివాసీలకు సంబంధించిన భూభాగం. ఆ భూములపై హక్కులన్నీ వారివే. కానీ సదరు భూములకు సంబంధించి గతంలో జారీ అయిన జీవోలు, చట్టాలు ప్రస్తుతం అమలయ్యే పరిస్థితి కన్పించడం లేదు. దీనికి కారణాలు అనేకం. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచీ ఆదివాసీల అభివృద్ధి విషయంలో ఐటీడీఏల క్రియాశీలక పాత్ర తగ్గుతూ వస్తోంది. నిత్యం నీతిసూత్రాలు వల్లించే మేధావులే ఆదివాసీల హక్కులను కాలరాస్తున్నారు! ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంతంలో ఐటీడీఏల ద్వారా 29 శాఖల్లో ఉద్యోగాలను భర్తీ చేయాలి. కానీ ఈ నిబంధన అమలుకు నోచుకోవడం లేదు. స్థానిక యువత వంద శాతం రిజర్వేషన్లు పొందుతున్నారని చెబుతూ జీవో 3ను ఎత్తివేశారు. దీంతో ఆదివాసీ విద్యార్థుల జీవితాలు అగాధంలోకి నెట్టివేయబడ్డాయి. గతంలో ఐటీడీఏలకు వందల కోట్ల రూపాయల ఫండ్స్ వచ్చేవి, కానీ నేడు ఆ పరిస్థితి కనబడడం లేదు. నాటికీ నేటికీ ఇంత వ్యత్యాసం ఎందుకు?! మైదాన ప్రాంత ప్రజలతో పోలిస్తే ఆదివాసీలు ఎంతో వెనుకబడి ఉన్నారు. స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా ఆదివాసీలకు సంబంధించిన జీవోలు, చట్టాల అమలుపై ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. దీంతో ఆదివాసీల అభివృద్ధి కుంటుపడుతోంది. ఇప్పటికైనా ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంతపు ప్రజాప్రతినిధులు మేల్కొని ఐటీడీఏలకు నిధులు మంజూరు చేయించాలి. ట్రైబల్ అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేయాలి. ఐటీడీఏకు మళ్లీ జవసత్వాలు అందించాలి. ఆదివాసీ చట్టాలకు అనుగుణంగా యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనకు చొరవ చూపాల్సిన అవసరం ఉంది.

# జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలను నెలకొల్పాలి



తెలంగాణలో 35 కేంద్రీయ విద్యాలయాలు ఉన్నా, రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఇప్పటికీ కేవీలు లేవు. ప్రతి జిల్లాలో కనీసం ఒక కేవీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాల్సిన అవసరం ఉంది. దేశవ్యాప్తంగా ప్రస్తుతం 1,254 కేంద్రీయ విద్యాలయాలు ఉన్నాయి. తెలంగాణలోని కేవీల సంఖ్య 35. ఇందులో అధికశాతం రాజధాని చుట్టు పక్కలే కేంద్రీకృతమై ఉన్నాయి. అయితే 2016 లెక్కల ప్రకారం తెలంగాణలో 31 కేవీలు ఉన్నాయి. అంటే ఈ పదేళ్లలో రాష్ట్రంలో కేవలం 4 కేంద్రీయ విద్యాలయాలు మాత్రమే కొత్తగా ఏర్పాటయ్యాయి. రాష్ట్రంలోని దాదాపు సగం జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలు లేవు. ఉత్తర తెలంగాణలోని నిర్మల్, ఆసిఫాబాద్, జగిత్యాల, కామారెడ్డి జిల్లాల్లో కేవీలు లేవు. మధ్య తెలంగాణలోని హైదరాబాద్(6), మేడ్చల్(9) జిల్లాల్లో మాత్రం ఇతర జిల్లాల్లో కంటే ఎక్కువ కేంద్రీయ విద్యాలయాలు ఉన్నాయి. దక్షిణ తెలంగాణలోని వనపర్తి, జోగులాంబ, నారాయణపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లోనూ కేవీల ఊసే లేదు. భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, హనమకొండ, జనగాం, మెదక్, వికారాబాద్ జిల్లాల ప్రజలూ కేవీల ఏర్పాటు కోసం ఎదురుచూస్తున్నారు. ఇలా పలు జిల్లాల్లో కేవీలు లేకపోవడం వల్ల అక్కడి విద్యార్థులు ప్రామాణిక సీబీఎస్ఈ విద్యను కోల్పోతున్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు కనీసం ఒక కేవీ స్కూల్ కేటాయించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి. కేంద్రాన్ని ఒప్పించి రాష్ట్రానికి కేవీలను సాధించే దిశగా అడుగులు వేయాలి. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో డిజిటల్ శాటిలైట్ పాఠశాలలు లేదా ఈ కేవీల స్థాపనపై దృష్టి పెట్టాలి.

# కక్ష శిక్ష



బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యం నిలబడాలని, ప్రజలు తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని అక్కడి తాత్కాలిక ప్రభుత్వాధినేతకు ఏ మాత్రం ఉన్నా, మాజీ ప్రధాని షేక్‌హసీనా పార్టీని రద్దుచేయాలన్న నిర్ణయం తీసుకొనేవారు కాదు. ఆమెను నియంత అంటున్నప్పుడు అదేరీతిలో వ్యవహరించేవారు కాదు. షేక్ హసీనా నాయకత్వంలోని అవామీలీగ్ పార్టీని నిషేధిస్తూ...

బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యం నిలబడాలని, ప్రజలు తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని అక్కడి తాత్కాలిక ప్రభుత్వాధినేతకు ఏ మాత్రం ఉన్నా, మాజీ ప్రధాని షేక్‌హసీనా పార్టీని రద్దుచేయాలన్న నిర్ణయం తీసుకొనేవారు కాదు. ఆమెను నియంత అంటున్నప్పుడు అదేరీతిలో వ్యవహరించేవారు కాదు. షేక్ హసీనా నాయకత్వంలోని అవామీలీగ్ పార్టీని నిషేధిస్తూ సోమవారం బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. 2009 నాటి ఉగ్రవాద వ్యతిరేక చట్టంలో, ఈ పార్టీ రద్దుకు అవకాశమిచ్చే వెసులుబాట్లు లేవు కనుక, దానిని సవరించి మరీ మహ్మద్ యూనిస్ ప్రభుత్వం ఈ చర్యకు ఒడిగట్టింది. అవామీలీగ్, దాని అనుబంధ, సోదర సంస్థలన్నింటినీ నిషేధించడానికి వీలుగా ఆ సవరణను తయారుచేసుకుంది. అవామీలీగ్, దాని నాయకులందరిపైనా ప్రత్యేక ట్రైబ్యునల్ ఎలాగూ విచారణ జరుపుతోంది. హసీనా దేశం విడిచిపోగానే గృహనిర్బంధం నుంచి బయటకు వచ్చిన ఆమె రాజకీయ ప్రత్యర్థి ఖలీదాజియా విదేశాల్లో ఖరీదైన చికిత్సలన్నీ చేయించుకొని ఇటీవలే దేశంలో తిరిగి కాలూనారు. సంపూర్ణ ఆరోగ్యవంతురాలిగా ఆమె రాకడ, హసీనా పార్టీమీద నిషేధం ఒకేసారి జరగడం కాకతాళీయం కాకపోవచ్చు. భారతదేశం పశ్చిమదిక్కున పాకిస్థాన్‌తో పోరాడుతున్న సమయంలో, పాకిస్థాన్ అనుకూల యూనిస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొని హసీనా అనుకూల భారతదేశాన్ని ఇరకాటంలోకి నెట్టేసిందని అంతర్జాతీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. సరైన విధానాలు, ప్రక్రియలు పాటించకుండా అవామీలీగ్ మీద నిషేధాన్ని విధించడం సముచితం కాదని భారత విదేశాంగశాఖ మంగళవారం ఒక ప్రకటనలో వ్యాఖ్యానించింది. సాధ్యమైనంత వేగంగా, స్వేచ్ఛాయుతంగా, సమ్మిళితంగా ఎన్నికలు జరగాలన్నది. అవామీలీగ్ భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో పాల్గొనకుండా బంగ్లాదేశ్ ఎన్నికల సంఘం ఒక రాజకీయపార్టీగా దాని గుర్తింపును సైతం రద్దుచేసింది. డెబ్భైఏదేళ్ళ అవామీలీగ్ మీద చేపట్టిన చర్యలన్నీ దురుద్దేశపూరితమైనవేనని ప్రత్యేకంగా చెప్పుకోనక్కరలేదు. ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యూనల్ ఆఫ్ బంగ్లాదేశ్ (ఐసిటి%-%బిడి) ఒకపక్కన ఈ పార్టీ కార్యకర్తలు, నేతల దుర్మార్గాలూ దాష్టీకాలమీద విచారణ జరుపుతున్న నేపథ్యంలో తుది తీర్పులు, నిర్ణయాలు వెలువడేవరకూ ప్రభుత్వం ఆగివుంటే సరిపోయేది. కానీ, అడ్వయిజరీ కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని ప్రకటించడం, దానికి ముందు, నేషనల్ సిటిజన్ పార్టీ, జమాతే ఇస్లామీ వంటివి అవామీలీగ్‌ను నిషేధించాలంటూ భారీ ప్రదర్శనలు జరపడం వంటి పరిణామాలు ఒక ప్రణాళికాబద్ధంగా జరిగాయి. ఆ తరువాత యూనిస్ వ్యాఖ్యలు గమనించినప్పుడు కూడా ఈ నిర్ణయం ఎప్పుడో జరిగిపోయిందని అనిపించింది. కానీ, అవామీలీగ్ ఆవిర్భావం కొన్ని ఆదర్శాలు, ఆకాంక్షలకు అనుగుణంగా జరిగాయన్నవాదనను ఎవరూ కాదనలేరు. పాకిస్థాన్ మతోన్మాద, నిరంకుశ వైఖరులకు, విధానాలకు వ్యతిరేకంగా ముజబూర్ రహ్మాన్ పార్టీ జన్మించింది. దేశమనుగడకు లౌకికవాదం పునాది కావాలని కాంక్షించింది. భాష, సంస్కృతి ఇత్యాది అనేక విషయాల్లో తూర్పుపాకిస్తాన్ పూర్తిభిన్నమైనది కనుకనే, మిగతా పాకిస్థాన్ నుంచి విడివడేందుకు రక్తంధారపోసింది. ముజబూర్ రహ్మాన్ విగ్రహాలను కూల్చి, చరిత్ర పుస్తకాల్లోంచి ఆయననూ, ఆయన పార్టీనీ చెరిపివేసే విశేష కృషి ఇప్పటికే అక్కడ జోరందుకుంది. హసీనాకు వ్యతిరేకంగా ఉద్యమించి, ఆమెను దేశం నుంచి వెళ్ళగొట్టినవారంతా రేపటి ఎన్నికల్లో సైతం ఆమె పార్టీని ఘోరంగా ఓడిస్తే ఎవరికీ ఏ అభ్యంతరమూ ఉండదు. కానీ, ఆమెను నియంతనీ, మానవహక్కులను మంటగలిపిందనీ, ప్రజాస్వామ్యాన్ని పాతరేసిందనీ నిందించినవారే ఆమెను కనీసం ఎన్నికల బరిలోకి కూడా దిగనివ్వకుండా చేయడం విషాదం. న్యాయస్థానాలనూ, ట్రిబ్యునల్స్‌ను నామమాత్రం చేసి, ప్రస్తుత పాలకులే తీర్పులు చెప్పేస్తూ ఆమెకూ, ఆమె పార్టీకీ శిక్షలు వేయడం ఆశ్చర్యకరం.

# ఖరీఫ్ ప్రణాళిక ఏదీ



కోటిన్నర ఎకరాల సాగు భూమి, 60 లక్షల మంది రైతులు ఉన్న ఒక రాష్ట్రానికి సమగ్ర వ్యవసాయ విధానమే ఇప్పటి వరకూ లేదని మీకు తెలుసా? బహుళ పంటలు పండే నేలలున్న ఒక రాష్ట్రం మోనో క్రాపింగ్ వైపు పరుగులు తీస్తుందనీబీ రాష్ట్రానికి అవసరమైన అనేక వ్యవసాయ ఉత్పత్తులను ఇతర దేశాల నుండీ, ఇతర రాష్ట్రాల నుండీ దిగుమతి చేసుకుంటున్నదనీ మీకు తెలుసా? దేశం మొత్తంలో గత ఐదేళ్లుగా సమగ్ర పంటల బీమా పథకం అమలు చేయని ఏకైక రాష్ట్రం, గత నాలుగేళ్లుగా వ్యవసాయ శాఖ వార్షిక ప్రణాళిక కూడా విడుదల చేయని రాష్ట్రం ఏదో మీకు తెలుసా? మొత్తం సాగుదారులలో 36 శాతం కౌలు రైతులే ఉన్న రాష్ట్రం ఏదో మీకు తెలుసా? వీటన్నిటికీ ఒకే జవాబు: తెలంగాణ! ఈ సారి నైరుతి ఋతుపవనాలు పది రోజుల ముందుగానే రాష్ట్రానికి వచ్చేశాయి. చాలా జిల్లాలలో వానలు కురుస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మొత్తంగా వ్యవసాయ రంగంపై దృష్టి సారించాల్సిన సందర్భం ఇది. కానీ జరుగుతున్నది గమనిస్తే ప్రభుత్వం, ముఖ్యంగా వ్యవసాయశాఖ పనితీరు అంచనాలకు అనుగుణంగా లేదు. గత ప్రభుత్వ పాలనా నిర్వాకాల వల్ల రాష్ట్రానికి నిధుల కొరత ఎంతైనా ఉండవచ్చు. కానీ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కూడా పరిస్థితులు బేరీజు వేయకుండా, ప్రాధాన్యతలు నిర్ణయించుకోకుండా ముందుకు సాగుతున్నది. వృద్ధ, ఒంటరి, వితంతు, బీడీ కార్మిక మహిళలకు, రైతు ఆత్మహత్య బాధిత కుటుంబాల మహిళలకు ఆసరా పెన్షన్‌లు ఇవ్వడానికి నిధుల కొరత ఎదుర్కొంటున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ అందాల సుందరి ఎంపిక పోటీలను మాత్రం ధూమ్ ధామ్‌గా నిర్వహించింది. ఫలితంగా ఆరోపణలు, విమర్శలు తప్ప ఈ ప్రభుత్వం సాధించిందేమిటి? 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటిసారి ఈ రబీ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సహాయంగా అందిస్తున్న ఎకరానికి రూ.6వేల సహాయం కూడా ఇప్పటికీ అనేకమంది రైతులకు అందనేలేదు. రైతు భరోసా పెట్టుబడి సహాయం కౌలు రైతులకు కూడా అందిస్తామని ఇచ్చిన హామీ అసలు అమలుకు నోచుకోలేదు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఇరవై రోజులు పనిచేసి ఉండాలన్న నిబంధన వల్ల, భూమిలేని వ్యవసాయ కూలీలందరికీ కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందనేలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ రబీ సీజన్‌లో కూడా ధాన్యం కొనుగోలు చేస్తున్నా, రైతులు తెచ్చిన ధాన్యానికి కనీస మద్దతు ధర మాత్రమే చెల్లిస్తున్నది తప్ప, రైతులకు హామీ ఇచ్చిన విధంగా సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇప్పటికీ ఒక్కరికీ వేయలేదు. రబీ సీజన్‌లో వరిని ప్రోత్సహించడం మంచిది కాదని రైతు స్వరాజ్య వేదిక, ఇంకా ఇతర నిపుణులు స్పష్టంగా చెప్పినా ప్రభుత్వం ముందుకే వెళ్ళింది. ఫలితంగా ఈ సీజన్‌లో సన్న ధాన్యం సాగు భారీగా పెరిగిపోయింది. ఈ సీజన్‌లోనూ ప్రభుత్వం ధాన్యం సేకరణ చేస్తుంది కానీ, బోనస్ చెల్లించడం లేదు. ఇందుకు కారణం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడమే. ఈ విషయం కూడా మేము ఆ రోజే స్పష్టంగా ప్రకటించాం. వరికి బదులుగా ఇతర పంటలకు బోనస్ చెల్లించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశాం. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. మేము హెచ్చరించిన విధంగానే ఇప్పుడు జరిగింది. వరి సాగు చేసిన రైతులు, భూగర్భ జలాలు ఎండిపోయి, పంటలు ఎండిపోయి నష్టపోయారు. ఇప్పుడు అకాల వర్షాలతో పంటలు తడిచి నష్టపోతున్నారు. బోనస్ కూడా అందడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 ఖరీఫ్ నుండీ రాష్ట్రంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కొన్ని పంటలకు వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం అమలును నిలిపి వేసింది. ఫలితంగా ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు పరిహారం అందుతుందన్న భరోసా లేకుండా పోయింది. 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తన అభయ హస్తం మేనిఫెస్టోలో రాష్ట్రంలో అన్ని పంటలు కవర్ అయ్యేలా సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చింది. పైగా రైతులు చెల్లించాల్సిన పంటల బీమా ప్రీమియం కూడా తానే చెల్లిస్తానని హామీ ఇచ్చింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 2024 ఖరీఫ్, 2024-2025 రబీ సీజన్‌లలో పంటల బీమా పథకాన్ని అమలు చేయలేదు. ఈ సీజన్‌లో పంటల బీమా పథకం అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని మీడియాలో వార్తలు వచ్చాయి గానీ, పంటల బీమా పథకానికి సంబంధించిన నోటిఫికేషన్ రాష్ట్ర వ్యవసాయశాఖ ఇప్పటి వరకూ విడుదల చేయలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయశాఖ వెంటనే పంటల బీమా పథకం నోటిఫికేషన్ విడుదల చేయాలి. కౌలు రైతులకు కూడా పంటల బీమా పథకాన్ని అమలు చేయాలి. రైతులు జులై 31 వరకూ పంటల బీమా పథకంలో నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది కనుక, రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులు, పోడు రైతులు, అసైన్డ్ రైతులతో సహా, వాస్తవ సాగుదారుల పేర్లు ఈ ఖరీఫ్ సీజన్‌లో నమోదు చేసి, వారికి పంటల బీమా పథకం వర్తించేలా చేయాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత పదహారు నెలల్లో భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు మూడు సందర్భాలలో ఎకరానికి రూ.10వేల పరిహారం చెల్లించినా, ఆ పరిహారం కూడా వ్యవసాయం చేయని భూ యజమానులకు అందింది తప్ప, సాగు చేసి నష్టపోయిన కౌలు రైతులకు అందలేదు. ఈ అన్యాయాన్ని సరిచేయాలి. కౌలు రైతుల గుర్తింపుపై ప్రభుత్వంలోనూ బయటా చాలా చర్చలు జరుగుతున్నప్పటికీ, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా కౌలు రైతులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదు. మంత్రులు నిర్వహించిన జిల్లాల ప్రజాభిప్రాయ సేకరణలో కూడా కౌలు రైతులను గుర్తించి వారికి సహాయం చేయాలని ఎక్కువమంది భావించినా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కౌలు రైతుల గుర్తింపుపై తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ మే 12వ తేదీన ప్రత్యేక చర్చా సమావేశం ఏర్పాటు చేసింది. కౌలు రైతులను గుర్తించి, వారికి ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణాలు అందించనంత వరకు తెలంగాణలో రైతు ఆత్మహత్యలు ఆగవు. ప్రభుత్వం వ్యవసాయం కోసం ఖర్చు పెడుతున్న వేలకోట్ల రూపాయలకు సరైన ఫలితం రావాలంటే ఆ పథకాలు వాస్తవంగా సాగు చేస్తున్నవారికి అందాలి. ఈ ఖరీఫ్ సీజన్ నుండే 2011 భూ అధీకృత సాగుదారుల చట్టం అమలు చేసి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చే ప్రక్రియ తప్పక మొదలుపెట్టాలి. 2011 చట్టంలో కొన్ని మార్పులు చేసి మెరుగుపరిచే అవకాశం ఉంది కానీ, దానికి కొన్ని నెలల సమయం కనీసంగా అవసరం అవుతుంది. అప్పటి వరకు కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోతే, 2025%-%26 సంవత్సరం కూడా కౌలు రైతులకు ఎటువంటి మేలు జరగదు. ఉన్న చట్టాన్ని అమలు చేసేందుకు రెవెన్యూ యంత్రాంగం వెంటనే పూనుకోవాలి. గుర్తింపు కార్డు పొందిన కౌలు రైతులను, భూమి లేని వ్యవసాయ కూలీలను కూడా రైతు బీమా పథకంలో నమోదు చేసి, 2025 ఆగస్టు 15 నుండి వారిని కూడా రైతు బీమా పరిధిలోకి తేవాలి.

# తెలంగాణ పోరాట ఖ్యాతి.. మసకబారొద్దు



రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో జరిగిన తెలంగాణ రైతాంగ పోరాటాలు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాయి. కానీ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి దశాబ్దం గడిచినా, సమాన అభివృద్ధి లక్ష్యం ఇంకా నెరవేరలేదు. 'చరిత్ర మనకు బోధిస్తుంది, సంస్కృతి మనలను ఏకం చేస్తుంది, పోరాటమే మన భవిష్యత్తును నిర్మిస్తుంది, అందుకే పోరాటం ఒక్క రోజు ఫలితం కోసం కారాదు, శాశ్వత స్వేచ్ఛ కోసమై ఉండాలి' అన్న నినాదంతో దోపిడీ, పీడనలపై ఎనభై ఏళ్ల క్రితమే తెలంగాణ రైతాంగాన్ని ఐక్యం చేసి విముక్తి మార్గాన్ని చూపిన సేనాని రావి నారాయణరెడ్డి. ఆయన పోరాట స్ఫూర్తితో సాదాసీదా కూలి జనం ఒక్కటై నిజాం రాజుపై చేసిన పోరాటంతో భూస్వాములు పట్టణాలకు పోయారు, జాగిర్దారీ విధానం రద్దయ్యింది, భూస్వాముల భూకేంద్రీకరణ రద్దయింది. అన్నింటికీ మించి తెలంగాణ రైతుబిడ్డలకు ఆత్మగౌరవంతో కూడిన స్వేచ్ఛ లభించింది. బక్క రైతుల సాయుధ రైతాంగ పోరాటం తెలంగాణలో ప్రజారాజ్యం ఏర్పాటుకు దారి చూపింది. అనేక రక్షణలు, హామీలు అమల్లోకి వచ్చాయి. కానీ భారత యూనియన్‌లో విలీనమైన ఇరవై ఏళ్లలోనే మళ్లీ వివక్ష రూపం మారింది, దోపిడీ విధానం మారింది. దీంతో కడుపు మండిన విద్యార్థి, యువజనులు మా ఉద్యోగాలు మాకే కావాలంటూ మళ్లీ తుపాకీ గుళ్లకు ఎదురు నిలిచారు. అనేక వందల ప్రాణాలు పోయాయి. ఉద్యమం తర్వాత రాష్ట్రం రాలేదు కానీ, మళ్లీ అనేక హామీలు, నిధులు, రక్షణలు వచ్చాయి. ఇరవై ఏళ్లు గడిచే సరికి మళ్లీ తెలంగాణలో అసంతృప్తి, ఆందోళనలే. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ప్రత్యేక రాష్ట్రమే ఈ మారు ఎజెండా అయింది. ఎట్టకేలకు 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించింది. అన్ని సమస్యలకు ఒక్కటే పరిష్కారం అన్నట్లుగా తెలంగాణ శకం ప్రారంభమై అప్పుడే ఒక దశాబ్దం గడిచిపోయింది. నీళ్లు, నిధులు, నియామకాల్లో ఇంకా జనం ఆశించిన లక్ష్యాలు సాకారం కాలేదు. పలు చోట్ల లక్ష్యాలు దారితప్పిపోయాయి. అందుకు కారణం అన్నింటా మితిమీరిన రాజకీయ జోక్యం, తెలంగాణకు ఏం కావాలన్న దిశా నిర్దేశంలో నెలకొన్న అయోమయం. అందుకే చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోకుండా బలమైన భవిష్యత్తు నిర్మితం కాబోదన్న అంశం మరోసారి రుజువు అయింది. అందుకే అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధి నినాదంతో ఏర్పడ రాష్ట్రంలో ఇంకా వెనకబడిన ప్రాంతాలు మరింత వెనకబడుతుంటే, రాజకీయ బలం ఉన్న నాయకుల ప్రాంతాలకే నీళ్లు, నిధులు పరుగులు పెడుతున్నాయి. అన్ని ప్రాంతాల్లో సమానాభివృద్ధి అనే అంశం నినాదంగానే మారిపోతున్నది. ఈ రకమైన విధానం తెలంగాణకు ఏ విధంగానూ మంచిది కాదు. నాడు నిజాం హయాంలో డెమాక్రటిక్‌గా కనిపించేందుకు ఒక లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉన్నా, అందులో సభ్యులంతా జాగిర్దార్ల ప్రతినిధుల నుంచే వచ్చేవారు. పేరుకు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉన్నా, నిర్ణయాధికారమంతా నిజాందే. ఆయన నిర్ణయాలను ప్రధానమంత్రి తూ.చ తప్పకుండా అమలు చేసేవారు. ఎలాంటి ప్రజాభిప్రాయం, మేధోమథనం లేకుండానే నిజాం నోటి నుంచి ఆ క్షణానికి ఏం మాట వస్తే అదే ఫర్మానాగా వచ్చేది. అవి రాజ్య అభివృద్ధి, సంక్షేమం కంటే, నిజాం సంపదను, హోదాను పెంచేవిగానే ఉండేవి. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ తెలంగాణ ప్రజలు ఆకలి, అవసరాల కంటే ఆత్మగౌరవానికి ప్రాధాన్యతనిస్తారు. ఆత్మగౌరవానికి భిన్నంగా పాలన మారితే, ఎదురుగా ఎవరున్నారని చూడకుండా పిడికిలెత్తి పోరాట పంథాను ఎంచుకోవటం కొత్తేమీ కాదు. అలా ఎంచుకున్నవే 1946 రైతాంగ పోరాటం, 1968 తొలిదశ తెలంగాణ ఉద్యమం, 1997 తెలంగాణ మలి దశ ఉద్యమాలు. ఈ మూడు పోరాటాల్లో తెలంగాణ రైతులు, యువకుల ఆత్మబలిదానాలే కొత్త చరిత్రకు మైలురాయిగా నిలిచాయి. తెలంగాణను దోపిడీ, పీడనలు కమ్ముకున్న ప్రతి సమయంలోనూ రైతాంగ, విద్యార్థి, యువజన ఉద్యమాలు, విముక్తి ఉద్యమాలు వేగుచుక్కలై నిలిచాయి. అందుకే తెలంగాణ ఆత్మగౌరవాన్ని తక్కువగా అంచనా వేయొద్దు. అమరుల త్యాగ స్ఫూర్తిని రేపటి తరానికి అందించేలా పోరాట వీరుల చరిత్రను పాఠ్యాంశాలుగా చేర్చాలి. వారి పేర్లతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి. ముఖ్యంగా సాయుధ పోరాటంతో పాటు పార్లమెంటరీ పోరాటంలోనూ తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన ఆరిపోని వెలుగు కిరణం రావి నారాయణరెడ్డి సహా మూడు దశల పోరాటాల్లో పాల్గొన్న వీరుల ఖ్యాతి, లక్ష్యాలు మసకబారకుండా చూడాల్సిన అవసరం ప్రభుత్వం, ప్రజా ఉద్యమ సంస్థలు, రాజకీయ పక్షాలపై ఉంది.

# పాక్‌కు సింధు జలాలు ఇంకానా





భారత ప్రభుత్వం పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులకు ప్రతీకారంగా 'ఆపరేషన్ సిందూర్' నిర్వహించి దేశ భద్రతను చాటుకుంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసి, భారతీయుల నీటి హక్కులకు ప్రాధాన్యత ఇచ్చింది. భారతదేశ సమగ్రతను, భారతీయుల ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'.. మన సైనిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది. ఏప్రిల్ 22న పహల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల ఉన్మాదానికి ప్రతీకారంగా.. మే 7వ తేదీ తెల్లవారుజామున (6వ తేదీ అర్ధరాత్రి తర్వాత), 9వ తేదీన పాకిస్థాన్‌లోని ఉగ్రవాద కేంద్రాలు లక్ష్యంగా సంధించిన మిసైళ్లు, పాక్ సైనిక స్థావరాలపై జరిపిన మెరుపుదాడులకు యావత్ ప్రపంచం సాక్షీభూతంగా నిలిచింది. 'ఆపరేషన్ సిందూర్' విషయంలో భారతదేశం చూపించిన పరిపక్వతకు, స్పష్టతకు యావత్ ప్రపంచం జేజేలు పలికింది. బ్రహ్మోస్, స్కాల్ప్ మిసైళ్లను వాడుతూ.. ఎస్400, ఆకాశ్ ద్వారా వైమానిక రక్షణ వ్యవస్థతో స్వీయరక్షణ చేసుకుంది. పహల్గాం ఘటన జరిగిన మూడురోజుల లోపే సింధుజలాల ఒప్పందాన్ని నిలిపేస్తున్నట్లు భారతదేశం చాలా స్పష్టంగా తెలియజేసింది, కఠినంగా వ్యవహరించింది. 'ఆపరేషన్ సిందూర్'కు తాత్కాలిక విరామం ఇస్తూ.. కాల్పుల విరమణకు అంగీకరించిన సందర్భంలోనూ 'సింధు జలాల ఒప్పందం' నిలుపుదలపై యథాతథస్థితిని కొనసాగించింది. 1965, 1971 (బంగ్లాదేశ్ ఏర్పాటు సందర్భంగా), 1999 (కార్గిల్), 2001 (పార్లమెంటుపై దాడి), 2008 (ముంబైపై ఉగ్రదాడి), 2016 (యురీ), 2019 (పుల్వామా) ఘటనల సందర్భంలోనూ భారత్, పాక్ మధ్య తీవ్రస్థాయిలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నప్పటికీ సింధునదీ జలాల ఒప్పందంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ పహల్గాం ఉగ్రదాడి తర్వాత, దేశవ్యాప్తంగా ఉద్విగ్న వాతావరణం నెలకొనడం, ఇరుదేశాల మధ్య సంబంధాలు పూర్తిగా క్షీణించిన సందర్భంలో మోదీ సర్కారు సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ గొప్ప నిర్ణయం తీసుకుంది. భారతదేశం స్వాతంత్ర్యాన్ని పొందిన తొలినాళ్లలో జరిగిన ఓ చారిత్రక తప్పిదమే ఈ సింధు జలాల ఒప్పందం. నాటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, నాటి పాక్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్ 19 సెప్టెంబర్ 1960లో సద్భావనాపూర్వక ఒప్పందంగా దీనిపై సంతకాలు చేశారు. సింధు జలాల ఒప్పందం (ఇండస్ వాటర్ ట్రీటీ)లో భాగంగా.. సింధు నది, దాని అయిదు ఉప నదుల జలాల్లో.. 80 శాతం పాకిస్థాన్, 20 శాతం భారత్ వినియోగించుకోవాలి. పాకిస్థాన్‌కు సింహభాగం నీటిని అప్పగిస్తున్నందుకు బదులుగా రావి, బియాస్, సట్లేజ్ నదుల నీటిని భారత్, సింధు, జీలం, చీనాబ్ నదుల నీటిని పాకిస్థాన్ వినియోగించుకోవాలని ఒప్పందంలో పేర్కొన్నారు. రావి, బియాస్, సట్లేజ్ నదుల నీటిని భారత్ వాడుకుంటున్నందున.. పాకిస్థాన్ భూభాగంలో ఈ నదీ పరివాహక ప్రాంతంలో జీలం, సింధు, చీనాబ్ నదులకు లింక్ కెనాళ్ల నిర్మాణ ఖర్చులుగా రూ.83.3 కోట్లను భారతదేశం భరించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇది రూ.8వేల కోట్లతో సమానం. ఆ తర్వాత ప్రపంచ బ్యాంకు జోక్యంతో పాకిస్థాన్‌కు మరో రూ.400 కోట్ల నిధులు అందాయి. అదే సమయంలో భారతదేశం.. కెనాళ్ల నిర్మాణానికి రూ.100 కోట్ల సొంత నిధులను ఖర్చు చేసుకోవాలని ఒప్పందంలో పేర్కొన్నారు. ఇందుకోసం భారత్‌కు ప్రపంచబ్యాంకు కేవలం రూ.30కోట్ల నిధులను ఇచ్చింది. అది కూడా రుణంగానే. ఈ ఒప్పందం పాకిస్థాన్‌కు అనుకూలంగా ఎంత ఏకపక్షంగా సాగిందో చెప్పేందుకు ఇదొక ఉదాహరణ మాత్రమే. ఈ ఒప్పందంపై నెహ్రూ సంతకం చేయడంపై అప్పుడే కాంగ్రెస్ నాయకులతో పాటు దేశవ్యాప్తంగా బహిరంగంగా అసంతృప్తి వ్యక్తమైంది. 30 నవంబర్, 1960 నాడు.. సింధుజలాల ఒప్పందంపై పార్లమెంటులో చర్చ సందర్భంగా.. కాంగ్రెస్ ఎంపీ హరీశ్‌చంద్ర మాథుర్ మాట్లాడుతూ.. టైమ్స్ ఆఫ్ ఇండియాలో వచ్చిన కథనాన్ని ప్రస్తావిస్తూ.. 'ఈ ఒప్పందంలోని ప్రతి అంశం వివాదాస్పదమే. పాకిస్థాన్ ఆకాంక్షలను పూర్తి చేసేందుకు భారతదేశం తన ప్రయోజనాలను పణంగా పెట్టి మరీ డబ్బులు వెచ్చిస్తోంది' అని గుర్తు చేశారు. నాటి వాస్తవ పరిస్థితిని హరీశ్‌చంద్ర మాథుర్ మాటలు కళ్లకు కట్టినట్లు చూపిస్తున్నాయి. దీనికితోడు భారత్, పాకిస్థాన్, ప్రపంచ బ్యాంకు మధ్య జరిగిన ఈ త్రైపాక్షిక ఒప్పందానికి భారతదేశమే చాలా రాయితీలు ఇచ్చింది. అందుకు ప్రతిఫలంగా మనకేమీ దక్కలేదు. ఇది సింధునదీ జలాల ఒప్పందంలో భారతదేశానికి జరిగిన తీవ్రమైన అన్యాయం. ఇదే భావన.. నాడు పార్టీలకు అతీతంగా ప్రతి పార్లమెంటు సభ్యుడు ఎలుగెత్తి చాటారు. ఈ ఒప్పందం కారణంగా రాజస్థాన్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగింది. అయినా, నెహ్రూ దీన్ని పెద్దగా పట్టించుకోలేదు సరికదా, బకెట్ నీళ్లకోసం రాద్ధాంతం చేస్తున్నారంటూ వ్యంగ్యంగా మాట్లాడారు. అయినా ఎంపీలెవరూ వెనక్కు తగ్గకపోవడంతో, ఈ విమర్శల దాడిని తట్టుకునేందుకు, జపాన్ యువరాజు యువరాణి భారత పర్యటనకు వస్తున్నారని, వారికి స్వాగతం పలికేందుకు వెళ్తున్నానని చెప్పి నెహ్రూ తప్పించుకున్నారు. తీవ్రమైన గందరగోళం మధ్య నెహ్రూ పార్లమెంటు నుంచి నిష్క్రమించిన తర్వాత అటల్ బిహారీ వాజపేయి నాటి కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగడుతూ ప్రసంగించారు. ఈ ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత పాకిస్థాన్ అధ్యక్షుడు మాట్లాడుతూ 'సింధుతో పాటుగా రావి, సట్లేజ్, బియాస్, జీలం, చీనాబ్ నదీతీరాల ఉమ్మడి తనిఖీ విధానానికి భారత్ అంగీకరించడం ద్వారా పాకిస్థాన్ ఒత్తిడికి తలొగ్గింది. చీనాబ్, జీలం నదుల ఎగువ ప్రాంతంపై (భారత భూభాగంలో) ఉమ్మడి నియంత్రణకు అంగీకరించడం అంటే, ఈ ప్రాంతంపై ఇరు దేశాలకు హక్కు ఉంటుందని అంగీకరించడమేనని అర్థం' అని పేర్కొన్న విషయాన్ని గుర్తుచేశారు. దీనికి నెహ్రూ ఇచ్చిన సమాధానంపై వాజపేయి సంతృప్తి చెందలేదు. దీనికి సమాధానంగా.. 'రెండు దాయాది దేశాల మధ్య సత్సంబంధాలను, స్నేహాన్ని ఏర్పర్చాలని భావిస్తే.. ఇలా సింధునదీ జలాల ఒప్పందం విషయంలో మన ప్రయోజనాలను తాకట్టుపెట్టేలా వ్యవహరించడం సరికాదు. పాకిస్థాన్ తప్పుగా మాట్లాడినా, అక్రమ డిమాండ్లను ముందుపెట్టినా నిర్ద్వంద్వంగా వ్యతిరేకించాల్సిందే' అని వాజపేయి స్పష్టం చేశారు. ఇది జరిగిన ఆరున్నర దశాబ్దాల తర్వాత.. ఇవాళ సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలని నిర్ణయం తీసుకోవడం ఓ చారిత్రక ఘట్టంగా నిలిచిపోనుంది. ఈ సందర్భంగా భారతదేశం ఇచ్చిన ప్రతిస్పందన.. ఒప్పందాన్ని సంపూర్తిగా గౌరవించినట్లుగా ఉంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం ద్వారా భారతదేశం నమ్మకాన్ని పాకిస్థాన్ వమ్ముచేసింది. దేశ భద్రతను, దేశ సమగ్రతను సవాల్ చేసేలా వ్యవహరిస్తే.. ఇచ్చే సమాధానం కూడా అదే స్థాయిలో ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక్క పాకిస్థాన్‌కే కాదు.. యావత్ ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్నిచ్చారు. 'రక్తం, నీరు కలిసి ప్రవహించవు' అని భారతదేశం ఆలోచనలను కుండబద్దలు కొట్టారు. భారతదేశ ప్రజల అవసరాలకు, వ్యవసాయ, నీటిపారుదల అవసరాలకు అనుగుణంగా.. ఇకపై మన దేశం సింధు జలాలను వినియోగించుకుంటుందని స్పష్టం చేశారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు తగ్గట్లుగా.. మన అవసరాలకు, దేశాభివృద్ధికి ప్రాధాన్యతగా నిర్దేశించుకునే సింధు జలాల ఒప్పందం నిలిపివేత నిర్ణయం తీసుకున్నారు. దీనిపై గతంలో చాలాసార్లు ప్రభుత్వాలు ఆలోచన చేశాయి. ముంబై దాడుల సందర్భంలోనూ.. సింధుజలాల ఒప్పందాన్ని రద్దుచేయాలనే డిమాండ్ వినిపించింది. కానీ అప్పటి ప్రభుత్వం స్పందించలేదు. ఈసారి భారత ప్రభుత్వం దేశ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుంటూ.. రెండో ఆలోచనకు తావులేకుండా ఈ ఒప్పందాన్ని నిలిపివేసింది. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని యావద్భారతం ముక్తకంఠంతో ఆమోదం తెలిపింది. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తీసుకునే ఎంతటి కఠినమైన నిర్ణయానికైనా భారత ప్రజల మద్దతు ఉంటుందని మరోసారి నిరూపితమైంది.

# జియోకు జైకొట్టి వోడాఫోన్‌కు షాకిచ్చారు.. అగ్రస్థానంలో జియో నెట్‌వర్క్!




మొత్తం బ్రాడ్‌బ్యాండ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య సెప్టెంబర్ చివరి నాటికి 995.63 మిలియన్ల నుండి అక్టోబర్ చివరి నాటికి 999.81 మిలియన్లకు పెరిగింది. నెలవారీ వృద్ధి రేటు 0.42 శాతం. Jio 50.84 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉండగా.. దేశీయ టెలికాం దిగ్గజం రిలయన్స్ జియో దూసుకుపోయింది. లక్షలాది మంది కొత్త కస్టమర్లను చేర్చుకుంది. అక్టోబర్ నెలలో జియోకు కొత్తగా 19.97 లక్షల మంది చేరినట్లు ట్రాయ్ వెల్లడించింది. దీంతో కంపెనీ మొబైల్ కస్టమర్లు 48.47 కోట్లకు చేరుకున్నారు. అలాగే ఎయిర్‌టెల్ వైర్‌లెస్ యూజర్లు 12.52 లక్షల మంది చేరడంతో మొత్తం సంఖ్య 39.36 కోట్లకు చేరుకున్నారు.

**బీఎస్ఎన్ఎల్‌కు ఎంత మంది?**

ట్రాయ్ వివరాల ప్రకారం.. అంతకు ముందు నెలలో 39.24 లక్షల మంది ఉన్నారు. ఇక ప్రభుత్వరంగ టెలికాం సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు 9.25 కోట్లకు చేరారు. కానీ, వొడాఫోన్ ఐడియాకు మరోసారి భారీ షాక్ తగిలింది. గత నెలలోనూ కంపెనీ నెట్‌వర్క్ నుంచి 20.83 లక్షల మంది వెళ్లిపోయారు. దీంతో కంపెనీ మొబైల్ యూజర్లు 20 కోట్లకు పడిపోయినట్లు ట్రాయ్ తన నెలవారీ సమీక్షలో వెల్లడించింది. మొత్తంమీద దేశీయంగా 123 కోట్ల మంది టెలిఫోన్ సబ్‌స్క్రైబర్లు ఉన్నట్లు ట్రాయ్ తెలిపింది.

**బ్రాడ్‌బ్యాండ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య:**

మొత్తం బ్రాడ్‌బ్యాండ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య సెప్టెంబర్ చివరి నాటికి 995.63 మిలియన్ల నుండి అక్టోబర్ చివరి నాటికి 999.81 మిలియన్లకు పెరిగింది. నెలవారీ వృద్ధి రేటు 0.42 శాతం. 50.84 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉండగా, భారతీ ఎయిర్‌టెల్ 31.26 శాతం, 12.72 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉన్నాయి. 2025 సెప్టెంబర్ చివరి నాటికి 46.61 మిలియన్లుగా ఉన్న వైర్‌లైన్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 2025 అక్టోబర్ చివరి నాటికి 46.75 మిలియన్లకు పెరిగింది. వైర్‌లైన్ సబ్‌స్క్రైబర్ బేస్‌లో నికర పెరుగుదల 0.14 మిలియన్లు, నెలవారీ వృద్ధి రేటు 0.30 శాతం. అక్టోబర్ 2025లో వైర్‌లైన్ మార్కెట్‌లో రిలయన్స్ జియో 30.75 శాతం, భారతీ ఎయిర్‌టెల్ 22.86 శాతం, వొడాఫోన్ ఐడియా 1.74 శాతం వాటాను కలిగి ఉన్నాయి. మూడు PSU యాక్సెస్ సర్వీస్ ప్రొవైడర్లు అయిన బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్, ఏపీఎస్ఎఫ్ఎల్ వైర్‌లైన్ మార్కెట్ వాటాలో 20.22% శాతం వాటాను కలిగి ఉన్నాయి. 2025 సెప్టెంబర్ 1,182.32 నాటికి వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య 1182.32 మిలియన్ల నుండి 2025 అక్టోబర్ చివరి నాటికి 1184.62 మిలియన్లకు పెరిగింది. తద్వారా నెలవారీ వృద్ధి రేటు 0.19 శాతంగా నమోదైంది. 2025 అక్టోబర్‌లో వైర్‌లెస్ మార్కెట్‌లో రిలయన్స్ జియో 41.36 శాతం, భారతీ ఎయిర్‌టెల్ 33.59 శాతం, వొడాఫోన్ ఐడియా 17.13 శాతం వాటాను కలిగి ఉన్నాయి. రెండు యాక్సెస్ సర్వీస్ ప్రొవైడర్లు అయిన బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ మార్కెట్ వాటా కేవలం 7.92 శాతం మాత్రమే.

# డిసెంబర్‌లో స్టాక్ మార్కెట్ ఎన్ని రోజులు మూసి ఉంటుంది?









డిసెంబర్ 2025లో బీఎస్ఈ, ఎన్ఎస్ఈ స్టాక్ మార్కెట్లు ఎన్ని రోజులు మూసి ఉంటాయో తెలుసుకోవడం ముఖ్యం. స్టాక్ మార్కెట్ మూసి ఉండే రోజుల సమాచారాన్ని తెలుసుకున్న తర్వాత పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను ప్లాన్ చేసుకోవడం బెటర్. అలాగే స్టాక్..

2025 సంవత్సరం చివరి నెల 'డిసెంబర్' సోమవారం నుండి ప్రారంభమవుతుంది. ఎన్ఎస్ఈ అధికారిక సెలవు క్యాలెండర్ ప్రకారం.. డిసెంబర్‌లో వారాంతపు సెలవులు కాకుండా, మొత్తం నెలలో ఒకే ఒక ట్రేడింగ్ సెలవు ఉంటుంది.

**1 / 5**

అంటే భారత స్టాక్ మార్కెట్ వచ్చే నెలలో మొత్తం 9 రోజులు మూసి ఉండనుంది. డిసెంబర్‌లో ఏకైక సెలవుదినం డిసెంబర్ 25 (క్రిస్మస్). ఆ రోజు మార్కెట్ మూసి ఉంటుంది.

**2 / 5**

అదనంగా, స్టాక్ మార్కెట్ నెలలోని నాలుగు శనివారాలు అంటే 'డిసెంబర్ 6, డిసెంబర్ 13, డిసెంబర్ 20, డిసెంబర్ 27, నాలుగు ఆదివారాలు అంటే 'డిసెంబర్ 7, డిసెంబర్ 14, డిసెంబర్ 21, డిసెంబర్ 28' తేదీల్లో మూసి ఉంటుంది.

**3 / 5**

దీని వలన సంవత్సరం ముగిసే ముందు డిసెంబర్‌లో పెట్టుబడిదారులకు మొత్తం 22 ట్రేడింగ్ సెషన్లు లభిస్తాయి. 2025 సంవత్సరంలో మొత్తం 14 సెలవులను పాటించాయి.



**4 / 5**

నవంబర్ 28 శుక్రవారం నాడు భారత స్టాక్ మార్కెట్ దాదాపు ఫ్లాట్‌గా ముగిసింది. ఎందుకంటే పెట్టుబడిదారులు అధిక స్థాయిలలో లాభాలను బుక్ చేసుకున్నారు. డేటా కంటే ముందు జాగ్రత్తగా తమ వైఖరిని కొనసాగించారు.

# వారం రోజుల్లో రూ.24 వేలు పెరిగిన వెండి ధర.. బంగారం ఎంతో పెరిగిందో తెలుసా?

భారతదేశంలో బంగారం ధరలు పెరగడానికి రెండు కారణాలు ఉన్నాయి. వాటిలో ఒకటి యూఎస్ ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేటును తగ్గించే అవకాశం పెరగడం. దీనితో పాటు, భారతదేశంలో పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో బంగారం, వెండికి డిమాండ్.. 2025లో బంగారం, వెండి ధరలు వేగంగా పెరిగాయి. కొన్ని రోజుల క్రితం బంగారం, వెండి ధరలు తగ్గాయి. అయితే, నవంబర్ చివరి వారంలో బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. వెండి ధరలు మరోసారి రికార్డు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. దేశీయ మార్కెట్లో బంగారం ధరను పరిగణనలోకి తీసుకుంటే భారీగానే పెరిగింది. పెళ్లిళ్ల సీజన్ కారణంగా వల్ల బంగారం డిమాండ్ పెరిగింది. ఇండియన్ బులియన్ జ్యువెలర్స్ అసోసియేషన్ వెబ్‌సైట్ ప్రకారం.. నవంబర్ 21న 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,23,146. నవంబర్ 28న ఇది రూ.1,26,591కి చేరుకుంది. అంటే దేశీయ మార్కెట్లో బంగారం ధర రూ.3445 పెరిగింది. న రేట్లు, ఆభరణాల వ్యాపారుల నుండి బంగారం రేట్ల మధ్య వ్యత్యాసం ఉండవచ్చు. దేశంలోని ప్రతిచోటా రేట్లు ఒకే విధంగా ఉంటాయి. అయితే వాటిలో జీఎస్టీ, తయారీ ఛార్జీలు ఉండవు. ఆభరణాలు కొనుగోలుపై 3 శాతం ఉంటుంది. అంతేకాకుండా తయారీ ఛార్జీలు కూడా చెల్లించాలి. బంగారం ధర పెరుగుతుంటే వెండి రేటు కూడా అదే దారిలో వెళ్లింది. నవంబర్ 21న ఒక కిలో వెండి రేటు రూ.1,61,000 ఉండగా, నవంబర్ 28న రూ.176,0008 చేరుకుంది. అదే నవంబర్ 30 నాటికి కిలో వెండి ధర రూ.1,85,000 వద్ద కొనసాగుతోంది. అంటే వారం రోజుల్లో




దాదాపు రూ.24 వేల వరకు పెరిగింది. ఇంతలో భారతదేశంలో బంగారం ధరలు పెరగడానికి రెండు కారణాలు ఉన్నాయి. వాటిలో ఒకటి యూఎస్ ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేటును తగ్గించే అవకాశం పెరగడం. దీనితో పాటు, భారతదేశంలో పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో బంగారం, వెండికి డిమాండ్ పెరిగింది. ఫలితంగా బంగారం, వెండి ధరలు పెరిగాయి. ప్రపంచ మార్కెట్లో అనిశ్చితి పెరిగినప్పటికీ, పెట్టుబడిదారులు సురక్షితమైన ఎంపికగా బంగారంలో పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడతారు.

# డిసెంబర్ 1న బ్యాంకులకు సెలవు ఉంటుందా? ఏయే రాష్ట్రాల్లో..



డిసెంబర్ 1న బ్యాంకుకు వెళ్లాలని ప్లాన్ చేస్తుంటే, బ్యాంకులు మూసి ఉంటాయా? తెలుసుకోండి. మీ ఏరియాలో బ్యాంకు బంద్ ఉంటాయో తెలుసుకోవడం చాలా ముఖ్యం. డిసెంబర్ 1 సోమవారం అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్‌లలో బ్యాంకులు మూసి ఉంటాయి. ఎందుకంటే అక్కడ రాష్ట్ర స్థాపన దినోత్సవం, స్వదేశీ విశ్వాస దినోత్సవం కారణంగా బ్యాంకులకు సెలవు ఉంటుంది. ఈ ప్రాంత వాసులు బ్యాంకును సందర్శించాలని ప్లాన్ చేస్తుంటే మీ ప్రణాళికలను మార్చుకోవాలి లేదా అసౌకర్యాన్ని ఎదుర్కోవాలి. ఈ రెండు రాష్ట్రాలు మినహా, దేశంలోని మిగిలిన ప్రాంతాలలో బ్యాంకులు యథావిధిగా తెరిచి ఉంటాయి. ఆర్‌బిఐ విడుదల చేసిన క్యాలెండర్ ప్రకారం, డిసెంబర్‌లో వివిధ కారణాల వల్ల బ్యాంకులు దాదాపు 18 రోజుల పాటు బ్యాంకులు మూసి ఉండనున్నాయి. బ్యాంకులకు సెలవులు ఉన్న రోజుల్లో ఆన్‌లైన్ బ్యాంకింగ్ సర్వీసులు అందుబాటులో ఉంటాయి. మీకు ఎటీఎమ్ కనెక్షన్ ఉందా? ఎవ్వరు చెప్పని సీక్రెట్ తెలుసుకోండి బ్యాంకు సెలవు దినం ఉన్నప్పటికీ, ఆన్‌లైన్ సేవలు పనిచేస్తూనే ఉంటాయి. మీరు ఎప్పటిలాగే ఆన్‌లైన్ చెల్లింపులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఇతర ఆన్‌లైన్ బ్యాంకింగ్ ఫీచర్లను ఉపయోగించుకోవచ్చు. బ్యాంక్ బ్రాంచ్‌ను సందర్శించాల్సిన అవసరం లేకుండా మీ పనిని పూర్తి చేయడానికి మీరు ఆన్‌లైన్ బ్యాంకింగ్‌ను సద్వినియోగం చేసుకోవచ్చు.

బ్యాంకు సెలవు దినం ఉన్నప్పటికీ, ఆన్‌లైన్ సేవలు పనిచేస్తూనే ఉంటాయి. మీరు ఎప్పటిలాగే ఆన్‌లైన్ చెల్లింపులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఇతర ఆన్‌లైన్ బ్యాంకింగ్ ఫీచర్లను ఉపయోగించుకోవచ్చు. బ్యాంక్ బ్రాంచ్‌ను సందర్శించాల్సిన అవసరం లేకుండా మీ పనిని పూర్తి చేయడానికి.. ఆరోజు నవంబర్ చివరి రోజు. రేపు డిసెంబర్ ప్రారంభం. సంవత్సరంలో ఈ చివరి నెలలో బ్యాంకులు సెలవులతో నిండి ఉంటాయి. మీరు ఏదైనా బ్యాంకింగ్ సంబంధిత పని కోసం డిసెంబర్‌లో బ్యాంకు శాఖను సందర్శించాలని ప్లాన్ చేస్తుంటే, మీరు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించిన సెలవుల జాబితాను తనిఖీ చేయాలి. మీరు సోమవారం

# మూడేళ్లలో రూ.21.43 లక్షల రాబడి అందించే అద్భుతమైన పెట్టుబడి స్కీమ్! నెలకు ఎంత కట్టాలంటే..?



పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ పథకం భారత ప్రభుత్వం మద్దతుతో నమ్మకమైన పెట్టుబడి. ఇది రిస్క్-ఫ్రీగా, 6.7 శాతం వడ్డీ రేటుతో స్థిరమైన రాబడిని అందిస్తుంది. ప్రతి నెల చిన్న మొత్తాన్ని జమ చేయడం ద్వారా పెద్ద మొత్తంలో పొదుపు చేయవచ్చు. పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ పథకం స్థిరమైన, నమ్మదగిన, రిస్క్-ఫ్రీ రాబడిని కోరుకునే పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉంటుంది. భారత ప్రభుత్వం మద్దతు ఇచ్చే ఈ పథకంలో ప్రతి నెలా ఒక చిన్న మొత్తాన్ని డిపాజిట్ చేస్తూ పెద్ద మొత్తంలో రాబడి పొందవచ్చు. మార్కెట్‌తో సంబంధం ఉన్న రిస్క్‌లను పరిగణనలోకి తీసుకోకుండా దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను ప్లాన్ చేసుకోవడానికి ఇది అనుకూలంగా ఉంటుంది. ఈ పథకంలో మీరు నెలకు కేవలం రూ.100 పెట్టుబడి పెట్టడం ద్వారా ఈ ఆర్‌డి ఖాతాను తెరవవచ్చు. దీనికి వడ్డీ రేటు ప్రస్తుతం సంవత్సరానికి 6.7 శాతంగా ఉంది. వడ్డీ మొత్తాన్ని ప్రతి మూడు నెలలకు ఒకసారి చక్రవడ్డీ ప్రాతిపదికన లెక్కిస్తారు. అందువలన ఈ ఖాతాలో ఐదు సంవత్సరాల పాటు పెట్టుబడి పెట్టడం ద్వారా, మీరు గణనీయమైన మొత్తాన్ని ఆదా చేయవచ్చు. మీరు ప్రతి నెల రూ.30,000 పెట్టుబడి పెడితే, 5 సంవత్సరాలలో మెచ్యూరిటీ మొత్తంగా దాదాపు రూ.21.43 లక్షలు పొందవచ్చు. మీరు చేసిన మొత్తం రూ.3.43 లక్షలు మీకు వడ్డీపై భారీ రాబడిని ఇస్తుంది. చిన్న, మధ్యస్థ ఆదాయ సంపాదకులలో పోస్టాఫీస్ ఎందుకు ప్రాచుర్యం పొందుతోంది? నేటి అస్థిర మార్కెట్ వాతావరణంలో, ఈక్విటీ పెట్టుబడులు ప్రమాదకరంగా కనిపిస్తున్నాయి. దీని కారణంగా ముందుగా నిర్ణయించిన రాబడిని అందించే ఈ పథకం మరింత ప్రజాదరణ పొందుతోంది. అలాగే ఈ పథకం ప్రభుత్వ మద్దతుతో ఉండటం, బ్యాంక్ డిపాజిట్లకు మంచి ప్రత్యామ్నాయం కాబట్టి, చాలా మంది పెట్టుబడిదారులు ఈ పథకాన్ని ఎంచుకుంటున్నారు. ఆర్డీ ఖాతాలకు ప్రతి నెలా తప్పనిసరిగా డబ్బు డిపాజిట్ చేయాలి. ఇది పెట్టుబడిదారులు మంచి ఆర్థిక అలవాట్లను అలవర్చుకోవడానికి సహాయపడటమే కాకుండా స్థిరమైన సంపదను నిర్మించుకునే అవకాశాన్ని కూడా అందిస్తుంది. విద్య, వివాహం, ఇల్లు కొనడం లేదా అత్యవసర నిధులు వంటి మధ్యస్థ-కాలిక లక్ష్యాలు కలిగిన కుటుంబాలకు ఈ విధానం అనుకూలంగా ఉంటుంది.

# రోజు రూ.45 పొదుపుతో 35 ఏళ్లకు రూ.25 లక్షలు.. ఎల్ఐసీలో ఈ అద్భుత పాలసీ గురించి మీకు తెలుసా.. ?




డబ్బులు పొదుపు చేసుకోవాలనుకునేవారికి ఎల్ఐసీలో అనేక పాలసీలు అందుబాటులో ఉన్నాయి. డబ్బులు పొదుపు చేసుకోవడమే కాకుండా ప్రమాద బీమా వంటివి ఇందులో లభిస్తాయి. ఎల్ఐసీలో పాపులర్ అయిన పాలసీల్లో జీవన్ ఆనంద్ ఒకటి. అసలు ఈ పాలసీ వివరాలు ఏంటో చూద్దాం. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎల్ఐసీ గురించి తెలియనివారు ఎవరూ ఉండరు. ఎల్ఐసీలో పాలసీ తీసుకోవాల్సిందిగా మీ ఇంటికి వచ్చి ఏజెంట్లు కోరిన సందర్భాలు మీరు చూసే ఉంటారు. ఇతర ప్రైవేట్ బీమా సంస్థలు ఉన్నప్పటికీ.. భారత్‌లో నమ్మకమైన బీమా సంస్థగా ఎల్ఐసీకి మంచి పేరుంది. దేశవ్యాప్తంగా కోట్ల మంది ఎల్ఐసీలో పాలసీలు కలిగి ఉన్నారు. భవిష్యత్తు అవసరాల కోసం చాలామంది ఎల్ఐసీలో ఉండే వివిధ స్కీమ్‌లలో పెట్టుబడి పెడుతూ ఉంటారు. ఇక కొంతమంది తమ పిల్లల పేరుపై పాలసీలు ఓపెన్ చేసి డబ్బులు పొదుపు చేస్తూ ఉంటారు. కస్టమర్ల కోసం ఎల్ఐసీ అనేక పాలసీలను ప్రవేశపెడుతోంది. పిల్లలు, వృద్ధుల కోసం ప్రత్యేక పాలసీలు కూడా అందుబాటులో ఉన్నాయి. అన్నింటి కంటే బాగా పాపులర్ అయిన జీవన్ ఆనంద్ పాలసీ గురించి తెలుసుకుందాం.

**జీవన్ ఆనంద్ పాలసీ ఎందుకు ప్రత్యేకం**

జీవన్ ఆనంద్ పాలసీలో తక్కువ ప్రీమియంతో ఎక్కువ రాబడి వస్తుంది. బీమా కవరేజీతో పాటు పొదుపు ప్రయోజనాలు, మెచ్యూరిటీ రాబడి ఎక్కువగా ఉంటుంది. పిల్లల నుంచి సీనియర్ సిటిజన్ల వరకు ఈ పాలసీ తీసుకోవచ్చు.

**బోనస్‌జీ**

ఈ పాలసీలో మీరు 15 సంవత్సరాలు పెట్టుబడి పెడితే బోనస్ ప్రయోజనం ఉంటుంది. పాలసీలోని మొత్తం సొమ్ముతో సంబంధం లేకుండా బోనస్ ప్రత్యేకంగా ఉంటుంది. దీని వల్ల మీరు ఎక్కువ బెనిఫిట్ పొందుతారు.

**రోజుకు రూ.45తో రూ. 25 లక్షల రాబడి**

ఉదాహరణకు మీరు ఈ పాలసీలో రోజుకు రూ.45 పెట్టుబడి పెట్టాలనుకుందాం. అంటే నెలకు రూ.1358 పెట్టుబడి పెడుతున్నట్లు లెక్క. మీరు అలా 35 సంవత్సరాల పాటు పెట్టుబడి పెడితే అది రూ.5,70,500 అవుతుంది. పాలసీ కాల వ్యవధి ముగిశాక మీకు రూ.5 లక్షలతో పాటు రూ.8.60 లక్షల రివిజనరీ బోనస్, రూ.11.50 లక్షల తుది బోనస్ వస్తుంది.అంటే వీటిని కలుపుకుంటే మీకు మొత్తం రూ.25 లక్షల వరకు వస్తాయి. 15 ఏళ్ల కంటే ఎక్కువ వ్యవధి గల పాలసీదారులు మాత్రమే ఈ బోనస్‌లను అందుకుంటారు.

**అదనపు ప్రయోజనాలు**

ఇక జీవన్ ఆనంద్ పాలసీలో అదనపు ప్రయోజనాలు చాలానే ఉన్నాయి. ప్రమాదవశాత్తూ పాలసీదారుడు కాల వ్యవధి కంటే ముందే మరణిస్తే నామినీకి 125 శాతం డెత్ బెనిఫిట్ కింద వస్తుంది. ఇక క్రిటికల్ బెనిఫిట్, అంగవైకల్యం, కొత్త టర్మ్ ఇన్సూరెన్స్ రైడ్ వంటి బెనిఫిట్స్ ఇందులో ఉన్నాయి.

# బయటకొచ్చిన షాకింగ్ రిపోర్ట్.. గోల్డ్ నిల్వల్లో భారత్ ఏ స్థానంలో ఉందో తెలుసా..? ఆ దేశాలు గట్టి పోటీ..



బంగారం నిల్వలను పెంచుకునే పనిలో దేశాలన్నీ పడ్డాయి. దేశవ్యాప్తంగా ఆర్థిక పరిస్థితులు దిగజారుతున్న క్రమంలో గోల్డ్ నిల్వలను పెంచుకోవడంపై దేశాలన్నీ దృష్టి పెట్టాయి. దీని వల్ల ద్రవ్యోల్బణం, కరెన్సీని రక్షించుకోవచ్చని భావిస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ గోల్డ్ నిల్వలు కలిగి ఉన్న దేశాల్లో ఇండియా స్థానం ఎక్కడంటే..? ప్రపంచవ్యాప్తంగా బంగారం రేట్లు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. ఎవరూ ఊహించని విధంగా ఆకాశాన్నంటుతున్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక పరిణామాలు, ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో గోల్డ్ రేటుకు బ్రేకులు పడటం లేదు. దాదాపు తులం బంగారం లక్షన్నరకు చేరుకోగా.. రానున్న కొద్ది నెలల్లో రూ.2 లక్షలకు కూడా ఎగబాకే అవకాశముందని బిజినెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల వల్ల గోల్డ్‌పై పెట్టుబడి పెట్టేందుకు పెట్టుబడిదారులు ఆసక్తి చూపిస్తున్నారు. గోల్డ్ రేట్ భారీగా పెరగడానికి ఇదొక కారణంగా తెలుస్తోంది. అన్ని దేశాలు కూడా ద్రవ్యోల్బణం, కరెన్సీని రక్షించుకోవడం కోసం ఆ వల్ల గోల్డ్ నిల్వలను పెంచుకుంటున్నాయి. ప్రపంచ గోల్డ్ కౌన్సిల్ తాజాగా విడుదల చేసిన నివేదిక దీనిక బలం చేకూర్చుతోంది.

**తొలి స్థానం అమెరికాదే..**

ప్రపంచవ్యాప్తంగా గోల్డ్ నిల్వల్లో అమెరికా తొలి స్థానంలో ఉంది. 2000వ సంవత్సరం నుంచి ఆ దేశంలో గోల్డ్ నిల్వలు స్థిరంగా ఉన్నాయి. ప్రస్తుతం సగటును 8,134 టన్నులు ఉన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

**ఆ దేశాలు కూడా టాప్‌లో..**

ఇక గోల్డ్ నిల్వల్లో జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. అమెరికా తర్వాత జర్మనీ దగ్గర ఎక్కువ బంగారం నిల్వలు ఉన్నాయి. దాదాపు ఆ దేశం దగ్గర 3,350.25 టన్నుల నిల్వలు ఉన్నాయి. గత క్రమానికం కంటే ఈ సారి నిల్వలు కొంచెం తగ్గాయి. ఇక ఇటలీ దగ్గర కొన్ని దశాబ్దాలుగా నిల్వలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం 2,451.84 టన్నులుగా ఉంది. 2000, 2003, 2025 నుంచి ఇదే సంఖ్య నమోదవుతూ వస్తోంది.ఇక తర్వాతి స్థానంలో ఫ్రాన్స్ ఉంది. ఫ్రాన్స్ దగ్గర ప్రస్తుతం 2,437 టన్నుల నిల్వ ఉంది. ఇక రష్యా దగ్గర (2,329.63 టన్నులు), చైనా దగ్గర (2,279.6 టన్నులు), స్విట్జర్లాండ్ దగ్గర (1,040 టన్నులు) నిల్వలు ఉన్నాయి.

**భారత్ స్థానం ఎక్కడంటే?**

ఇక ఇండియా దగ్గర ప్రస్తుతం 800 టన్నుల గోల్డ్ నిల్వ ఉంది. గత త్రైమాసికం కంటే నిల్వలు కాస్త పెరిగాయి. 2000-2025 వరకు నిల్వలు సగటున 531 టన్నులుగా ఉన్నాయి. 2001లో అత్యల్ప స్థాయిలో నమోదైంది.

# కాళేశ్వరంపై కక్ష.. రైతులకు శిక్ష



పునాదులు పడ్డ నాటి నుంచీ బీఆర్ఎస్ పార్టీ రాజకీయ ప్రత్యర్థులు, కేసీఆర్ వ్యతిరేకుల నుంచి కాళేశ్వరం విమర్శలు, ఆరోపణలను ఎదుర్కొంటున్నది. ఆ విమర్శలు, ఆరోపణలను చూస్తుంటే, ఈ ప్రాజెక్టును అపఖ్యాతి చేయడమే వారి ముఖ్య ఉద్దేశమని స్పష్టమవుతున్నది. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో నిర్మించిన, నిర్మిస్తున్న అనేక సాగునీటి ప్రాజెక్టుల్లో చాలా పొరపాట్లు జరిగాయి. ఈ పొరపాట్లు, తప్పులకు స్పష్టమైన ఆధారాలున్నాయి. అయినప్పటికీ కాళేశ్వరంపై జరిగినంతగా దుష్ప్రచారం మరే ఇతర ప్రాజెక్టు విషయంలో జరగలేదు. బీఆర్ఎస్ ప్రత్యర్థి పార్టీల వాదనలు దాదాపు ఒకేలా ఉండటం ఆసక్తికరం. సాధారణంగా రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రాజకీయ పార్టీలు ఇటువంటి పొరపాట్లను రాజకీయం చేయవు. ముఖ్యంగా, కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో. అందులోనూ, నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో ఆచితూచి స్పందిస్తాయి. ఇటువంటి బహుళార్థ సాధక ప్రాజెక్టు విషయంలో రాజకీయ ప్రత్యర్థి పార్టీలు ఎన్నికల్లో కూడబలుక్కొని ధైర్యంగా రాజకీయం చేయగలగడానికి ప్రధాన కారణం తెలంగాణ రైతు సమాజం ఒక బలమైన రాజకీయ శక్తిగా ఎదగకపోవడమే. తెలంగాణ రైతు సమాజం సాగునీటి వనరులపై ఇంకా సరైన అవగాహన పెంచుకోలేదు. దీనికి ఉదాహరణ పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు. తలాపున ఉన్న నీళ్లు దారిమళ్లిపోతున్నా కృష్ణా బేసిన్ రైతులు ఆయా రాజకీయ పార్టీలను నిలదీయడం లేదు. కావేరి నీటి విషయంలో గాని, నాగార్జునసాగర్ కుడి కాలువ జలాల విడుదల విషయంలో గాని ఆయా ప్రాంతాల్లోని రాజకీయ పార్టీలన్నీ రైతు ఎజెండా లక్ష్యంగా ఉద్యమిస్తాయి. కానీ, తెలంగాణలో మాత్రం కొన్ని రాజకీయ పార్టీలు ఈ జల దోపిడీని అడ్డుకోవడానికి ఉద్యమించడం అటుంచి, ఎన్నికల్లో చర్చించదగిన అంశంగా కూడా గుర్తించేందుకు నిరాకరిస్తున్నాయి. ఇక్కడ రెండు వైపులా పొరపాట్లు కనిపిస్తున్నాయి. ఒకటి, రైతులు సంఘటితమై గట్టిగా నిలదీస్తే రాజకీయ పార్టీల్లో చైతన్యం రావొచ్చు. అది జరగడం లేదు. రెండవది, రాజకీయ పార్టీలు ఈ జల దోపిడీని ఎన్నికల అస్త్రంగా మార్చుకొని రైతులను చైతన్యం చేయవచ్చు. కానీ, అసలు దీన్నొక ఎన్నికల అంశంగా కూడా ఎవరూ గుర్తించడం లేదు. తెలంగాణలోని కొన్ని రాజకీయ పార్టీల దౌర్భాగ్యం ఏమిటంటే.. అవి ఇంకా పక్క రాష్ట్ర ప్రయోజనాలే ఎజెండాగా ఉన్న రాజకీయ పార్టీల జెండా కిందే పనిచేస్తున్నాయి. కాళేశ్వరంపై అసంబద్ధ, నిరాధార ఆరోపణల ప్రచారం వల్ల ప్రధానంగా బలవుతున్నది తెలంగాణ రైతులే. తమ జీవనోపాధికి సాగునీటి కోసం కలలుగంటున్న తెలంగాణ అన్నదాతలే నష్టపోతున్నారు. సోషల్ మీడియా యుగంలో తప్పుదోవపట్టించే సమాచారం సత్యం కంటే వేగంగా వ్యాపిస్తుంది. సోషల్ మీడియాలో కుట్రపూరిత ప్రయోజనాలకు అనుగుణంగా కథనాలు రూపొందుతాయి. కాళేశ్వరంపై ఇలాంటి తప్పుడు కథనాలు ఎన్నో ప్రచారమవుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వ సంస్థల నివేదికల ఆధారంగా తెలంగాణ రైతాంగం ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వాస్తవాలను విశ్లేషించే ప్రయత్నమే ఈ వ్యాసం.

**కాళేశ్వరం ప్రాజెక్టు 2019 జూన్‌లో ప్రారంభమైంది.**

ఇది ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు. తెలంగాణను దాటి కిందికి పరిగెత్తుతున్న గోదావరి నదీ ప్రవాహాన్ని ఎత్తిపోసి, చారిత్రకంగా కరువుపడిన వ్యవసాయ భూములను సేద్యానికి అనుకూలంగా మార్చే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంది. ఈ ప్రాజెక్టు 1,832 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. 203 కిలోమీటర్ల మేర వాగులు, భారీ జలాశయాలు, కాలువలు, పంప్ హౌస్‌లు ఇందులో భాగం. సముద్ర మట్టం నుంచి 100 మీటర్ల ఎత్తున ఉన్న మేడిగడ్డ నుంచి 618 మీటర్ల ఎత్తున ఉన్న కొండపోచమ్మ సాగర్‌కు (15 టీఎంసీలు) కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని లిఫ్ట్ చేస్తుంది. దారిలో మధ్యమానేరు (25 టీఎంసీలు), అన్నపూర్ణ (3.5 టీఎంసీలు), రంగనాయకసాగర్ (3 టీఎంసీలు), మల్లన్నసాగర్ (50 టీఎంసీలు) లాంటి జలాశయాలను కాళేశ్వరం నింపుతుంది. రాష్ట్రంలోని 20 జిల్లాల పరిధిలో ఉన్న సుమారు 45 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు ఈ ప్రాజెక్టును నిర్మించారు. 18 లక్షల కొత్త ఆయకట్టుకు సాగునీటిని అందించడమే కాకుండా, 27 లక్షల ఎకరాల ప్రస్తుత ఆయకట్టు స్థిరీకరణ కాళేశ్వరం లక్ష్యం. పరోక్షంగా, 2023 వరకు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా శ్రీరాంసాగర్, నిజాంసాగర్, పలు చెక్‌డ్యామ్‌ల కింద సుమారు 20 లక్షల ఎకరాలను సేద్యానికి అనుకూలంగా మార్చారు. కాళేశ్వరం సాధారణ సాగునీటి ప్రాజెక్టు కాదు. వాస్తవానికి భారతదేశంలో ఎక్కడా, ఎటువంటి ప్రాజెక్టులతో పోల్చలేనటువంటి అసాధారణమైన ఇంజినీరింగ్ నమూనా దీని సొంతం. ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, రైతుల దీర్ఘకాలిక నీటి సమస్యలను పరిష్కరించటమే కాక వివక్ష, నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా

**నిలబడిన గొప్ప కట్టడం కాళేశ్వరం.**

ప్రత్యేక సమస్యలకు మూస పద్ధతిలో పరిష్కారం కనుగొనలేం. కాళేశ్వరం ప్రాజెక్టు ఈ భావాన్ని అద్భుతంగా ఆచరణలోకి పెట్టింది. తెలంగాణ సోయిలేని కొందరు ఇంజినీర్లు, రాజకీయ నాయకులు సూచించినట్టుగా గోదావరి-ప్రాణహిత సంగమంలో భారీ డ్యామ్‌ను నిర్మించడానికి పూనుకుంటే ఇంకో మూడు దశాబ్దాలైనా ఆ ప్రాజెక్టు పూర్తికాకపోయేది. ఎందుకంటే, అలాంటి డిజైన్ వల్ల అంతర్రాష్ట్ర జలవివాదాలు, పర్యావరణ, ముంపు సమస్యలు ఏర్పడే అవకాశం ఉండేది. అలా కాకుండా కొత్త దారిలో నడిచిన కాళేశ్వరం వినూత్న పరిష్కారాన్ని అందించింది. గోదావరిపై నిర్మించిన వరుస బ్యారేజీలకు నీళ్లను లిఫ్ట్ చేయడం వల్ల నదినే జలాశయంగా ఉపయోగించుకునే వెసులుబాటు లభించింది. తద్వారా ఇది ఇంజినీరింగ్ అద్భుతంగా నిలిచింది. పరీవాహక ప్రాంతంలో పునరావాస సమస్యలు లేకుండా గోదావరి నదిని పునరుజ్జీవింపజేసే విధంగా 38 టీఎంసీల నీటిని నిల్వ చేసేలా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు తోడ్పడ్డాయి. ఈ విభిన్న ఆలోచనా విధానం ప్రధాన సవాళ్లను అధిగమించడమే కాక, అతి తక్కువ కాలంలో ఎగువ జిల్లాలకు నీటిని అందించింది. కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల రాష్ట్ర వ్యవసాయ ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రభాగాన నిలిచింది. అయితే, కాళేశ్వరం ప్రాజెక్టును తక్కువ చేసి చూపే ప్రయత్నంలో విమర్శకులు కాగ్ నివేదికను ఉటంకిస్తూ 2022 మార్చి నాటికి 40,888 ఎకరాలు మాత్రమే సాగులోకి వచ్చినట్టు ప్రచారం చేస్తున్నారు. కానీ, వారి వాదనను 2022 మార్చి నాటికి వరి సాగు డేటాతో పోల్చి చూస్తే వాస్తవాలు తెలుస్తాయి. 2023 జనవరి 15న ఓ ఆంగ్ల పత్రికలో ప్రచురితమైన (గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌పై నిందలను ప్రచారం చేసింది ఈ పత్రిక. ఆ ప్రచారాన్నే ఇప్పటికీ కొనసాగిస్తున్నది) కథనం ప్రకారం.. 2022-23 రబీ సీజన్‌కు సంబంధించి 2023 జనవరి 11 నాటికి 17,98,466 ఎకరాల్లో వరి సాగైంది. ఇది ఆ కాలానికి అంచనా వేసిన సాగు విస్తీర్ణం (8,29,279 ఎకరాలు) కంటే రెండు రెట్లు అధికం కాగా, 2021-22లో అదే సమయంలో సాగు విస్తీర్ణం (3,85,106 ఎకరాలు) కంటే నాలుగు రెట్లు ఎక్కువ. 2018-19 నుంచి 2023-24 మధ్యకాలంలో వరి కొనుగోళ్లు సుమారు 55 శాతం పెరిగాయి. అంటే కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీటి లభ్యత పెరిగి, తద్వారా ధాన్యం ఉత్పత్తి పెరిగినట్టు ఈ డేటా సూచిస్తున్నది. అందువల్ల విమర్శకుల ఆరోపణలు రైతాంగాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని చెప్పక తప్పదు. అంతేకాదు, విమర్శకులకు డేటాపై సరైన అవగాహన లేదని వారి ఆరోపణలు తెలియజేస్తున్నాయి. పంట దిగుబడులే కాకుండా, భూగర్భ జల స్థాయిలను మెరుగుపరిచి పర్యావరణ సమతుల్యతకు కూడా కాళేశ్వరం దోహదపడింది. జలాశయాలను నింపడం ద్వారా భూగర్భ జల నిల్వలు సగటున 4 మీటర్ల కంటే ఎక్కువ పెరిగాయి. దీని వల్ల బోర్లు, బావుల ఆధారిత సాగు విస్తృతంగా పెరిగింది. సాగునీటిని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా రైతు ఆత్మహత్యలను తగ్గించేందుకు కాళేశ్వరం కృషి చేసింది. ఫలితంగా వ్యవసాయ స్థిరత్వానికి దేశంలో ఒక ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. భారతదేశపు 'రైస్ బౌల్'గా, స్థిరమైన అభివృద్ధికి దిక్సూచిగా తెలంగాణను ప్రపంచానికి కాళేశ్వరం పరిచయం చేసింది. కాళేశ్వరంప్రాజెక్టు ప్రయోజనాల లోతును అర్థం చేసుకోవడానికి ఈ చర్చను చారిత్రక నేపథ్యంతో చూడడం అవసరం. చారిత్రకంగా 1956 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేసింది. గోదావరి జలాలను తెలంగాణ కోసం వినియోగించలేదు. గోదావరి బేసిన్‌లో 75 శాతం విశ్వసనీయతతో 4,158 టీఎంసీల నీటి వార్షిక ఉత్పత్తి అంచనా వేయబడింది. ఈ నీటిని ఉత్తర తెలంగాణలోని కరువు జిల్లాలకు మళ్లించవచ్చు. కానీ, అప్పటి ప్రభుత్వాలు అలా చేయలేదు. 1963లో నిజామాబాద్‌లో గోదావరి మీద నిర్మించిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు తెలంగాణ సాగుకు ఉపయోగపడాల్సింది. కానీ, నిధుల కొరత, పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఆలస్యమై ప్రాజెక్టు మరుగునపడ్డది. కర్ణాటక, మహారాష్ట్రలోని ఎగువ ప్రాంతాల్లో నిర్మించిన ప్రాజెక్టుల కారణంగా, పూర్తికాని కాలువల వల్ల ఈ ప్రాజెక్టు ఆయకట్టు ఉనికిలో లేకుండాపోయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు కోస్తాంధ్ర సాగునీటికి ప్రాధాన్యతనివ్వగా, గోదావరి నీటిని తెలంగాణ కోసం అస్సలు వినియోగించలేదు. అంతర్రాష్ట్ర ఒప్పందాలు, ప్రాజెక్టు ఖర్చులు, భౌగోళిక సమస్యలు గోదావరి జలాల వినియోగాన్ని సంక్లిష్టం చేశాయి. కాళేశ్వరం నీళ్లు తెలంగాణలోని అత్యంత ఎత్తయిన ప్రాంతాలకు చేరుకున్నాయి. అక్కడి నుంచి గురుత్వాకర్షణ శక్తి ద్వారా అత్యంత ఎత్తయిన ప్రాంతాల్లోని బీడు భూములను సస్యశ్యామలం చేశాయి. హల్దీవాగు, కూడెల్లి వాగు వంటి చిన్నవాగులు కూడా పునరుజ్జీవనం పొందాయి. పాత బావుల్లో ఊటలు పెరిగాయి. మరుగునపడిన బోర్లు మళ్లీ నీళ్లు పోయడం ప్రారంభించాయి. కాళేశ్వరం ప్రారంభమైన తర్వాత తెలంగాణ గ్రామాల్లో బోర్‌వెల్ బండ్ల రాక బంద్ అయ్యింది. దీని వల్ల తెలంగాణలోని ఒక గ్రామం ఏడాదికి సుమారు రూ.50 లక్షల నుంచి రూ.1 కోటి వరకు ఆదా చేసుకుంటున్నది. కాళేశ్వరం జలాలు రైతుల మనోధైర్యాన్ని పెంచాయి. హైదరాబాద్, ముంబై, దుబాయి వంటి సుదూర నగరాలకు వలసవెళ్లిన చాలా మంది రైతులు స్వగ్రామాలకు తిరిగివచ్చి మళ్లీ వ్యవసాయాన్ని చేపట్టారు. నిరాశ నుంచి ఆశ వైపు మార్పు స్పష్టంగా కనిపించింది. రైతుల్లో భవిష్యత్తుపై భరోసా ఏర్పడింది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల సరఫరా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా వ్యవసాయ రంగంలో ఒక స్వర్ణయుగాన్ని తీసుకువచ్చింది నాటి సర్కారు. దీని ద్వారా అతి తక్కువ కాలంలోనే 'బంగారు తెలంగాణ' సాకారమైంది. రైతుల ఆదాయాన్ని పెంచేందుకు సాగునీరు సహాయపడింది. కాళేశ్వరంలో అంతర్భాగమైన మిషన్ భగీరథ ద్వారా కోటి మందికి పైగా తాగునీటిని అందించింది. తద్వారా మహిళలకు శ్రమ తగ్గింది. ఇది స్థిరమైన అభివృద్ధికి దోహదపడింది. సాగునీరు అందించడం, భూగర్భజల పునరుద్ధరణ మాత్రమే కాదు, 2014-15 నుంచి 2023-24 వరకు చేపల ఉత్పత్తిని 70 శాతం పెంచుతూ, 2024 నాటికి రూ.7 వేల కోట్ల వార్షిక ఉత్పత్తి విలువనూ కాళేశ్వరం సాధించింది. తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు పెరిగాయి. ఈ విధంగా గ్రామీణాభివృద్ధికి కాళేశ్వరం ఊతమిచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రయోజనాలను ప్రత్యక్షంగా గుర్తించిన పలువురు రాజకీయ నాయకులు దాని అపఖ్యాతి పాల్జేసే కుట్రలో క్రియాశీలంగా పని చేశారు. ఇది అత్యంత దుర్మార్గం. అభివృద్ధి ఎప్పుడూ రాజకీయ ఆకాంక్షలకు మించి ఉండాలి. కానీ, దురదృష్టవశాత్తు వ్యక్తిగత ప్రతీకారాలకు, రాజకీయ ప్రేరేపణలకు కాళేశ్వరం బలవుతున్నది. కొందరు నాయకులు వ్యక్తిగత స్వార్థానికి వాడుకోవాలని చేసిన ప్రయత్నం చివరికి ఒక పెద్ద రాజకీయ దుమారం ఏర్పడటానికి కారణమైంది. ఉమ్మడి ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల తరతరాలు అభివృద్ధికి నోచుకోలేదు. దీని వల్ల సామాజిక, ఆర్థిక నష్టం జరిగింది. సామాజికంగా వెనుకబడిన వర్గాలను అభివృద్ధి చేయ దం ప్రభుత్వ రాజ్యాంగపరమైన బాధ్యత. అందువల్ల కాళేశ్వరాన్ని సాగునీటి ప్రాజెక్టుగా కాకుండా సామాజిక సంక్షేమ, అభివృద్ధి ప్రాజెక్టుగా చూడాలి. ఖర్చు-లాభ నిష్పత్తిని పరిమిత దృష్టితో కాకుండా చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దడం, వెనుకబడినవర్గాల అ భ్యున్నతి, పేదరికం దుష్పరిణామాలను అధిగమించడమనే కోణంలో కాళేశ్వరాన్ని అర్థం చేసుకోవాలి. ప్రాజెక్టు ఖర్చు అధికమే కావ చ్చు. కానీ, గతంలో తెలంగాణ రైతుల పట్ల జరిగిన నిర్లక్ష్యం ఖర్చు కూడా తక్కువ కాదు.

# పేద పిల్లల మీదనా.. మీ టాయిలెట్ ప్రయోగాలు?

'గురుకుల పిల్లలు వాళ్ల టాయిలెట్ వాళ్లు కడుక్కుంటే తప్పేముంది? చపాతీలు చేయడం నేర్చుకుంటే తప్పేముంది? వాళ్లేమైనా సంపన్న వర్గాల (పోష్ సొసైటీ) నుంచి వచ్చారా కూర్చున్న టేబుల్ మీదికే అన్నీ రావడానికి? ఈ పనుల గురించి వాళ్ల తల్లిదండ్రులు స్కూల్‌కు వచ్చి ప్రశ్నిస్తే వాళ్లకు షోకాజ్ నోటీసులు ఇచ్చి బయటకు గెంటేయండి. వినకపోతే ఎఫ్ఐఆర్ బుక్ చేయండి' అని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి వద్ద విధులు నిర్వర్తిస్తున్న ఓ సీనియర్ ఐఏఎస్ అధికారిణి తమ సిబ్బందికి ఇటీవల మౌఖిక ఆదేశాలు ఇచ్చారు. వంటశాల, శానిటేషన్ పనులను పర్యవేక్షించే 261 మంది అసిస్టెంట్ కేర్‌టేకర్లను రాత్రికిరాత్రే నిర్దాక్షిణ్యంగా తొలగించేశారు. ఒక ప్లంబర్, ఎలక్ట్రీషియన్‌ను మూడు పాఠశాలల పనులు చేయాలంటున్నారు. మెస్ కమిటీలను ఏర్పాటు చేసి పిల్లల పర్యవేక్షణలోనే అన్ని పనులూ జరగాలంటున్నా రు. 'నెలకు ఇరవై ముప్పై గంటల చదువు పోతే ఏం నష్టం జరుగుతుంది' అని తమ చర్యలను గట్టిగా సమర్థించుకుంటున్నారు. పేద వర్గాల మీద తాము చేస్తున్న కుట్రలు బయట పడేసరికి ఎటూ పాలుపోక ప్రవీణ్ కుమారే పిల్లలకు విషాహారం పెట్టించారని మొదట నాపై నిందలు మోపారు, ఇప్పుడు 'ప్రవీణ్ కుమార్ హయాంలో ఏకంగా రూ.వంద కోట్ల అవినీతి జరిగింది' అని విషప్రచారం చేస్తున్నారు. ఈ కుట్ర మీద రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరగాల్సిందే. గతంలో కేసీఆర్ హయాంలో ఈ బిడ్డల సర్వతోముఖాభివృద్ధి ఏ విధంగా జరిగిందో కొన్ని ఉదాహరణలు చెప్తాను. కొన్నేండ్ల క్రితం బీసీ రజక బిడ్డ అగసార నందినిని కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక క్రీడా పథకం ద్వారా శిక్షణకు పంపిస్తే, ఆమె భారతదేశానికి ఎన్నో పథకాలను సాధించారు. ఇటీవల దక్షిణ కొరియాలో జరిగిన ఆసియా అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో దేశానికి బంగారు పతకం గెలిచారు. అతి చిన్న వయస్సులో ఎవరెస్ట్ ఎక్కి ప్రపంచ రికార్డు నెలకొల్పిన మాలోతు పూర్ణ నుంచి స్కైడైవింగ్ చేసిన దర్శనాల సుష్మ, పైలట్లు, నేవీ కెప్టెన్లుగా పనిచేస్తున్న అమ్మాయిల వరకు అనేక అద్భుతాలు.. నేను గురుకులాల సెక్రెటరీగా ఉన్నపుడు నాటి కేసీఆర్ ప్రభుత్వ సహాయంతో చేయగలిగాం. పాఠశాల ప్రాంగణంలో హార్వర్డ్, కేంబ్రిడ్జి, ఆక్స్‌ఫర్డ్ వంటి ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాల గురించి చెప్పేవాళ్లం. విద్యార్థులకు వారి తల్లిదండ్రులు గుర్తుకురాకుండా చక్కగా చూసుకునేవాళ్లం. అందువల్లనే గత పదేండ్లలో గురుకులాల నుంచి ఎంతో మంది డాక్టర్లు, ఇంజినీర్లు, ఆర్మీ కెప్టెన్లు తయారయ్యారు. 'మేం ఏదైనా చేయగలం' అని ఆలోచించే విధంగా పిల్లలను ప్రోత్సహించేవాళ్లం. అంతేకానీ, 'వ్యక్తిత్వ వికాసం' కోసం 'చెత్త ఊడ్చాలి, బాత్రూమ్‌లు కడుక్కోవాలి, తరగతి గదులు క్లీన్ చేసుకోవాలి' అని ఏనాడూ చెప్పలేదు. ఇవన్నీ ఎలా చేసుకోవాలో ఆ బిడ్డలకు పేద తల్లిదండ్రులు బాల్యం నుంచి నేర్పిస్తారని ఆ సమాజం నుంచి వచ్చిన నాకు తెలుసు. పిల్లలకు సరైన ఆహారం పెట్టడంలో ఏనాడూ వెనక్కి తగ్గలేదు. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో గురుకులాల పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వందలాది గురుకులాల్లో విషాహారం తిని గత విద్యాసంవత్సరంలో 85 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. విద్యార్థులు మరణిస్తున్నా అధికారులపై చర్యలు గాని, మార్పులు గాని చెయ్యలేదు. ఎస్సీ వర్గాలకు చెందిన ప్రజలే దేశంలో మెజారిటీ సంఖ్యలో పారిశుద్ధ్య కార్మికులుగా పని చేస్తున్నారని గణాంకాలు చెప్తున్నాయి. చివరికి జైళ్లలోనూ ఆ వర్గాల ఖైదీలతోనే మరుగుదొడ్లు శుభ్రం చేయిస్తున్నారని సుప్రీంకోర్టు దృష్టికి వచ్చింది. తమ పిల్లలకైనా ఇలాంటి పాచి పని నుంచి విముక్తి కల్పించి, గొప్ప స్థానాల్లో చూడాలని తల్లితండ్రులు గురుకులాలకు పంపితే, ఇక్కడ కూడా పిల్లలు అదే పని చేయాలని చెప్పడం దేనికి సంకేతం? కాంగ్రెస్ ప్రభుత్వం ఈ వర్గాల ప్రజలు తరతరాలుగా ఒకే పని చేస్తూ బతకాలని చెప్తున్నదా? ఒక పక్క కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దేశమంతా రాజ్యాంగం పట్టుకొని తిరుగుతుంటే, తెలంగాణలో అదే కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగంలోని సమానత్వపు హక్కు ఆర్టికల్ 14, అంటరానితనాన్ని నిషేధించే ఆర్టికల్ 17, ఆత్మగౌరవంతో జీవించే హక్కు ఆర్టికల్ 21లను కాలం సీఎం రేవంత్ 'నేనే పెద్ద మాదిగ, నేనే పెద్ద మాల' అని ఉపన్యాసాలు ఇస్తూనే, మరోపక్క అధికారులతో పేద పిల్లలను అవమానాలకు గురిచేస్తున్నారు. ఇది ఆయనకు పేద వర్గాలపై ఉన్న ప్రేమ, చిత్తశు ద్ధిని తెలియజేస్తున్నది. గురుకులాలను నిర్వీర్యం చేసి పేద వర్గాలను చదువుకు దూరం చేయడమే రేవంత్ లక్ష్యం. 12 గురుకుల



జూనియర్ కాలేజీలను రద్దు చేయాలని చూశారు. ఇప్పటివరకూ గురుకుల డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించలేదు. బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన ఆర్మీ డిఫెన్స్ డిగ్రీ ప్రిపరేటరీ కళాశాలను ఎత్తేశారు. వందలాది మంది డాక్టర్లను అందించిన గౌలిదొడ్డి వంటి గురుకుల కళాశాలల్లో ఇపుడు బైపీసీ గ్రూపు లేకుండా కుట్ర చేస్తున్నారు. తెలంగాణ ప్రజలు ఇందుకోసమేనా కాంగ్రెస్‌ను గెలిపించుకున్నది? పిల్లలతో టాయిలెట్లు కడిగించాలని చెప్పడమేనా మార్పు? విషాహారం పెట్టడమేనా ప్రజాపాలన? కాంగ్రెస్ నాయకుల పిల్లలు చదివే పాఠశాలల్లో వాళ్లే టాయిలెట్లు కడుగుతున్నారా? పోనీ కాంగ్రెస్ ప్రభుత్వంలో పనిచేసే అధికారులు వారి ఆఫీసుల్లో చీపురు పట్టి ఊడుస్తారా? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన ఇంట్లో బాత్రూం క్లీన్ చేసుకుంటారా? పేద పిల్లలపైనే ఈ ప్రయోగాలు చేయాలా? అగసార నందిని ఇటీవల సీఎంను కలిశారు. గతంలో నిఖత్ జరీన్, సిరాజ్ వంటి క్రీడాకారులకు ఇచ్చినట్టు గ్రూప్-1 ఉద్యోగం, నగదు బహుమానం, హైదరాబాద్‌లో ఇల్లు వంటి ప్రకటనలు తనకు కూడా వస్తాయని ఆశించారేమో కానీ, అలాంటివేమీ జరగలేదు. సీఎంతో ఫొటో తీసి పంపించేశారు. ఈ రాష్ట్రంలో పేద వర్గాల పిల్లలను, ముఖ్యంగా గురుకులాల్లో చదివిన విద్యార్థులను రేవంత్ సర్కార్ పట్టించుకోదు సరికదా, అవమానిస్తుందని బహుశా నందినికి, మరెందరో తల్లిదండ్రులకు తెలియదేమో. తల్లిదండ్రులారా.. మీ పిల్లల భవిష్యత్తు పట్ల జాగ్రత్త.

# మద్దతుదారుల మెప్పు కోసమే మోదీ వాగాడంబరం




ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రధాని మోదీ ఉపయోగిస్తున్న భాష చాలా మందిని దిగ్భ్రాంతికి గురిచేస్తున్నది. ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్థాన్‌పై విజయం సాధించినట్టు భారత్ ప్రకటించింది. ఆ తర్వాత మోదీ ఆ కీర్తికాంతుల్లో దర్జాగా ఓలలాడాలి. కానీ, అలా జరగడం లేదు. అందుకు విరుద్ధంగా రోజు విడిచి రోజు పాకిస్థాన్‌పై భారత్ కఠిన వైఖరి గురించి గుండెలు బాదుకుంటూ ఆవేశపూరిత ప్రసంగాలు ఎందుకు చేస్తున్నట్టు? మోదీ ఉపయోగిస్తున్న వైవిధ్యభరితమైన భాష అనాలోచితమైందిగా భావించడానికి వీల్లేదు. 32 దేశాలకు ఏడు అఖిలపక్ష ప్రతినిధివర్గాలతో దౌత్య రాయబారాలు పంపించిన తర్వాత అం దుకు భిన్నంగా ఈ ఆవేశకావేశాలు ఏమిటా? అని విస్మయం కలుగుతున్నది. మోదీ దూకుడు ను ప్రపంచ నేతలు సానుకూలంగా తీసుకోరు. అదేవిధంగా జైషే మహమ్మద్, లష్కరే తోయి బా వంటి ఉగ్రవాద సంస్థలకు ఆశ్రయం ఇవ్వ డం ద్వారా భారత్‌పై పాక్ యుద్ధం జరుపుతున్నదనే సందేశానికి తోడ్పాటునూ అందించరు. మోదీ వాగాడంబరం స్థానిక ఒత్తిళ్లతో స్వదేశీ ప్రజల కోసం ఉద్దేశించినట్టుగా కనిపిస్తున్నది. ఇంతకూ ఏమిటవి? టీవీలకు, పత్రికలకు పతా క శీర్షికలు సమకూర్చాలనే దుగ్ధ కారణమా? ఆయన ఉపయోగిస్తున్న సినీ ఫక్కీ డైలాగుల కొత్తదనం పదేపదే ఉపయోగించే రొడ్డకొట్టుడు ప్రసంగాలు చేసే రాజకీయ నాయకుల కంటే మోదీని భిన్నంగా నిలబెడుతున్నది. ప్రతి ప్రసంగంలో ఆయన కథనాన్ని మార్చి మీడియాకు రోజుకో పతాక శీర్షికను సమకూరుస్తున్నారు. కీలకమైన బీహార్ ఎన్నికల్లో బీజేపీని ఏకైక అతిపెద్ద పార్టీగా గెలిపించాలన్న ఉద్దేశంతో మోదీ అలా మాట్లాడుతున్నారనేది మరో వివరణ. కీలకం ఎందుకంటే, జనతాదళ్ (యునైటెడ్) నేత నితీశ్‌కుమార్‌కు రాష్ట్రానికి మరో విడత సారథ్యం వహించే శారీరక, మానసిక క్షమత ఎంతమాత్రం లేనట్టుగా కనిపిస్తుండటం. ఏదేమైనప్పటికీ, బీహార్ ఎన్నికలు మాత్రం కుల సమీకరణాల ఆధారంగా జరుగుతాయి. కాబట్టి, మోదీ చేస్తున్న గుండెలు బాదుకునే ప్రసంగాలు ప్రధానంగా బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవి కాకపోవచ్చు. పాకిస్థాన్‌పై సైనిక చర్య ప్రారంభించిన భారత్.. పీవోకేను చేజిక్కించుకోలేదని మితవాదవర్గాలు అసంతృప్తితో ఉన్నాయి. భారత రక్ష ణ దళాలు విజయం సాధిస్తున్నాయని, పాక్ రక్షణ వ్యవస్థలను బద్దలు కొడుతున్నాయని మే 7-10 వరకు మీడియా సమావేశాల్లో ప్రభు త్వం చెప్తూ వచ్చింది. ఈ నేపథ్యంలో హఠాత్తు గా కాల్పుల విరమణకు అంగీకరించడం వారిని విస్మయానికి గురిచేసింది. కాల్పుల విరమణ అనేది పాకిస్థాన్ బెదిరిపోయి అడిగినందుకా లేక ట్రంప్ బెదిరింపులు, వాణిజ్య ప్రోత్సాహకాల కోసమా? అనే వివరణలతో వారికి నిమిత్తం లేదు. ఉన్నపళంగా యుద్ధాన్ని ఆపివేయడం వారికి నచ్చలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ సైనిక, రాజకీయ వ్యూహం గురించి తన మద్దతుదారులను ఒప్పించేందుకు తగిన బహిరంగ వైఖరిని మోదీ రూపొందించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. సైనిక చర్య కొనసాగుతుందని ఆయన ఇస్తున్న హామీ రెండు దేశాల మధ్య శత్రుత్వాన్ని, ఉద్రిక్తతలను పెంచుతుంది. ఆయన మద్దతుదారులు కోరుకునేది అదే. అందుకే 'సిందూర్'కు ఇప్పటికీ కొనసాగుతున్న మిలిటరీ ఆపరేషన్‌గానే ముద్రవేస్తున్నారు. చర్య కొనసాగుతున్నదని, దీర్ఘకాలిక యుద్ధం జరుగుతున్నదని భరోసా ఇస్తే మద్దతుదారుల్లో మోదీ తరహా దుందుడుకు నాయకత్వ శైలికి ప్రాసంగికత, ఆవశ్యకత ఉన్నాయన్న నమ్మకం ఏర్పడుతుంది. పార్లమెంటులో గుచ్చిగుచ్చి అడిగే ప్రశ్నలను తప్పించుకునేందుకు 'కొనసాగుతున్న ఆపరేషన్' వెనుక దాక్కునేందుకు వీలు కలుగుతుంది. మితవాద మద్దతుదారుల వంటి వారి నుంచి వచ్చే స్వదేశీ ఒత్తిళ్లు రెండు దేశాల మధ్య మరో విడత సైనిక ఘర్షణకు దారితీస్తుందా? అనేది ఇక్కడ అసలు ప్రశ్న. ఈ నేపథ్యంలో ఈ దుందుడుకు మాటలు ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చి, శత్రుత్వాన్ని పెంచి, ఉద్రిక్తతలకు ఆజ్యం పోయకుండా చూడాల్సి ఉంది. ఎందుకంటే పహల్గాం పాకిస్థాన్‌లో లేదు.

# డాలస్‌లో గులాబీ సంరంభం



జూన్ 2 అంటే బిగించిన పిడికిలి తెలంగాణ భౌగోళిక పటంగా పరిణమించిన రోజు. ఆత్మగౌరవ పోరాటం అద్వితీయ విజయం సాధించి న రోజు. రాజకీయంగా తెలంగాణ పతాకం రెపరెపలాడిన రోజు. ఈ సారి ఈ పండుగ రెండు విధాలా ప్రాముఖ్యాన్ని సంతరించుకున్నది. రాష్ట్ర అవతరణం రోజున, రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ కలిపి జరుపుకోవడం విశేషమైతే, ఈ అపురూప కలయికకు అమెరికాలోని డాలస్ వేదిక కావడం మరో విశేషం. తెలంగాణ పోరాటం ఈ గడ్డ మీద జరిగినా దేశ దేశాల్లోని తెలంగాణ బిడ్డలు చేపట్టిన సంఘీభావ కార్యక్రమాల అండదండలు అసామాన్యమైనవి. ఉద్యమానికి వారు కలిగించిన ఉత్తేజం అద్వితీయమైంది. తెలంగాణ ఎన్నారైల పోరాటదీప్తిని గౌరవించుకుంటూ డాలస్‌లో నిర్వహించిన భారీ సభ తెలంగాణకు ఓ మూలమలుపు. అదొక మహా సంరంభం. మహత్తర సందర్భం. విశ్వవేదికపై జరిగిన తెలంగాణ అలయ్ బలయ్. డాలస్ సభ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆత్మీయ నీరాజనాలెత్తింది. అమెరికాలోని పలు నగరాలతోపాటుగా ఇతర దేశాల నుంచి పెద్దసంఖ్యలో వచ్చిన ఎన్నారైలు హాజరైన ఆ సభలో ఆయనకు లభించిన స్వాగత సత్కారాలు అపురూపమైతే, అద్భుతమైన రీతిలో ఆయన చేసిన ప్రసంగం ఓ మైలురాయిగా నిలుస్తుంది. తెలంగాణ మట్టి పరిమళాన్ని గుర్తు చేస్తూ 'జననీ జన్మభూమిశ్చ' అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు కేటీఆర్. మారిన పరిస్థితుల్లో మరో పోరాటానికి సన్న ద్ధం కావాలని దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ అభిమానుల్లో నూతనోత్సా హం కలిగించారు. 'తెలంగాణ గాలివాటంగా వచ్చిన రాష్ట్రం కాదు. సుదీ ర్ఘ యాతనలు, అమరుల త్యాగాలతో రాష్ట్రాన్ని సాధించుకున్నం. సాధించుకున్న రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అగ్రస్థాయిలో నిలుపుకొన్నం. తెలంగా ణ విఫల రాష్ట్రం అవుతుందని, పాలించడానికి నేతలున్నారా అని గేలి చేసినవారే తమకు కూడా తెలంగాణలోని నేతల వంటి పాలకులుంటే బాగుండనే రీతిలో ప్రశంసలందుకున్నాం' అని గుర్తుచేశారు. కానీ, నేడు పరిస్థితి తారుమారైంది. మాయదారి హామీల మోసకారి పాలనలో రాష్ట్రం చీకట్లలోకి జారుకున్నది. ప్రజలు ఆగమాగమైపోతున్న రు. అవస్థలు పడుతున్నరు. కేసీఆర్ పాలన నాటి మంచిరోజులను పదే పదే గుర్తుచేసుకుంటున్నరు. ఈ నేపథ్యంలో కేటీఆర్ తన చల్లని మాటల తో గుండెదిటవు కల్పించారు. తెలంగాణలో మళ్లీ వెలుగులు విరజిమ్మే రోజు ఎంతో దూరంలో లేదని కేటీఆర్ ఢంకా బజాయించారు. మరో మూడేండ్లలో మళ్లీ కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి తీరుతుందని భరోసా కల్పించారు. బిడ్డ మళ్లీ తల్లి ఒడికి చేరుతుందని భావగర్భితంగా చాటిచెప్పారు. కేటీఆర్ తన ప్రసంగాన్ని రాజకీయాలకే పరిమితం చేయకుండా ఎన్నారైలతో బీఆర్ఎస్ అనుబంధాన్ని ప్రత్యేకంగా స్మరించుకున్నారు. సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను, విశేషించి ఏఐని అందిపుచ్చుకోవాలని పిలుపునివ్వడం గమనార్హం. అంతేకాకుండా అటు అమెరికాతో పాటుగా దేశ దేశాల వలస విధానాల్లో వస్తున్న పెనుమార్పుల వల్ల తెలంగాణ బిడ్డలకు ఎదురవుతున్న సమస్యలనూ ప్రస్తావించారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా బీఆర్ఎస్ ఎల్లవేళలా, అన్నివిధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. తెలంగాణకు సేవచేయడం బరువు కాదని, అది తమ బాధ్యతని కేటీఆర్ చెప్పడం కొసమెరుపు.

# తెలంగాణ స్ఫూర్తి



నాతెలగాణ రాష్ట్రము సనాతన కాలమునుండి గూడ దు ర్జాతుల వారు చేసెడు దురాగత పాపములన్ దళించక ని ర్భీతిగ ఉద్యమమ్ముల నపేక్షిత పోరును సల్పె ఎప్పుడే రీతులగాని మౌనమును రిత్తగ దాల్చగ లేదు విజ్ఞతన్ వీరులకెప్పుడీ పుడమి పేరును గాంచె ననాది నుండియున్ పోరును సల్పి స్వేచ్ఛను అపూర్వముగా భువి కాంచ నెంచి యె వ్వారల శత్రు మూకల రవంత మిగుల్చక పారదోలి యీ భారత భూమిపై గనె వివర్ధిత స్ఫూర్తి నిరంతరమ్ముగన్ తెలగాణన్ తమ స్వార్థపూరితపు నిస్తేజంపు వ్యూహమ్ములన్ తలపెట్టన్ తమ దుష్టభావముల స్వాంతమ్మందు యోచించుచున్ మెలగన్ జూచెడు వారినోర్చుకొనుచున్ మేలందుటల్ జేయ నా ఖలులన్ మానసమందు ఓర్చుకొనిరే కాఠిన్యమున్ జూపకన్ నైజామున్ సహియింపకీ జనము విన్నాణమ్ము జూపించుచున్ తేజమ్మొప్పగ పోరు సల్పిరిట ఆ ధీశక్తులన్జూపుచున్ నైజమ్మున్ భువి జూపినారిచట సంధానించు వ్యూహమ్ములా రాజుల్ కాలికి బుద్ధి సెప్పి చనగన్ రారాజులున్ వీరులున్ కాకతి వంశధీమణులు క్రాంతిని జూపుచు శత్రుమూకలన్ పీకమడంచ గల్గిరి సువీక్షతమౌ తగు పోరుసల్పి ఎం దాక తెలుంగు నేలది ముదమ్మున నుండెనొ అంతదాక వి ద్యాకిరణమ్ములుం దగ నయమ్మును పంచుచు నుండి రెప్పుడున్

## ఆర్‌బీఐ కొత్త రూల్.. తగ్గనున్న వడ్డీ రేట్లు.. వారికి సూపర్ బెనిఫిట్




తాజాగా ఆర్బీఐ కొత్త రూల్ ఒకటి తీసుకొచ్చింది. అదేంటి అంటే.. హోమ్ లోన్ తీసుకున్నాక మీ సిబిల్ స్కోర్ పెరిగితే.. మీకు వడ్డీ కూడా తగ్గుతుంది. గతంలో మూడేళ్లలో తగ్గించాలనే నిబంధనలను ఇప్పుడు ఆర్బీఐ తొలగించింది. ఆ వివరాలు ఏంటో చూద్దాం. ప్రజలకు ఉపయోగపడేలా ఆర్‌బీఐ ఎప్పటికప్పుడు కొత్త కొత్త రూల్స్ తీసుకొస్తుంది. లోన్ల వడ్డీ రేట్లను తగ్గించేలా నిర్ణయాలను తీసుకుంటుంది. దీని వల్ల బ్యాంకు నుంచి లోన్లు తీసుకునేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. తాజాగా హోమ్ లోన్లకు సంబంధించి ఆర్‌బీఐ కొత్త రూల్ ప్రవేశపెట్టింది. దీని వల్ల హోమ్ లోన్ తీసుకున్నవారికి వడ్డీ రేట్లు తగ్గి బెనిఫిట్ జరగనుంది. ఆర్‌బీఐ తెచ్చిన ఆ కొత్త రూల్ ఏంటి..? కస్టమర్లకు ఎంటి ప్రయోజనం జరగనుంది? అనే విషయాలు ఇప్పుడు చూద్దాం. చాలామంది కొత్త ఇంటి నిర్మాణం లేదా పూర్తైన ఇంటిని కొనుగోలు చేయడానికి హోమ్ లోన్ తీసుకుంటూ ఉంటారు. హోమ్ లోన్ తీసుక్నున్నప్పుడు ఫ్లోటింగ్ రేటు వడ్డీ ఆప్షన్ ఎంచుకుంటే మీ క్రెడిట్ స్కోర్ ఆధారంగా బ్యాంకులు వడ్డీ రేటును నిర్ణయిస్తాయి. ఒకవేళ మీకు సిబిల్ స్కోర్ ఎక్కువగా ఉంటే వడ్డీ రేటు తగ్గుతుంది. తక్కువగా ఉంటే అధిక వడ్డీ రేట్లు ఉంటాయి. అయితే ఇకపై అలా కుదరదు. ఒకవేళ లోన్ తీసుకున్నాక సిబిల్ స్కోర్ పెరిగితే వడ్డీ రేట్లను బ్యాంకులు తగ్గించేలా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా సవరణ మార్గదర్శకాలు జారీ చేసింది. గతంలో మూడేళ్ల వరకు సిబిల్ స్కోర్ పెరిగినా వడ్డీ తగ్గించేందుకు వీలు ఉండేది కాదు. కానీ ఇప్పుడు మూడేళ్ల వరకు ఆగకుండా ముందే తగ్గించాలి. ఇందుకుగాను మీ సిబిల్ స్కోర్ పెరిగిన తర్వాత కస్టమర్లు బ్యాంకులను సంప్రదించాలి. తమ సిబిల్ స్కోర్ పెరిగిందని, వడ్డీ రేట్లు తగ్గించాలని రిక్వెస్ట్ పెట్టుకోవాలి. బ్యాంకులు మీ సిబిల్ స్కోర్‌ను పరిశీలించి వడ్డీ రేట్లు తగ్గించాల్సి ఉంటుంది. ఇక బ్యాంకులు లోన్స్‌పై విధించే క్రెడిట్ రిస్క్‌ను కూడా తగ్గించుకుంటే వడ్డీ రేట్లు కూడా తగ్గే అవకాశం ఉంటుంది. గతంలో ఉన్న నిబంధనలు ప్రకారం సిబిల్ స్కోర్ లోన్ తీసుకున్న వెంటనే పెరిగినా.. మూడేళ్ల వరకు ఆగాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు ముందే తగ్గించుకునే అవకాశం ఉండటం వల్ల డబ్బులు ఆదా అవుతాయి.

## ప్రపంచ కుబేరుల జాబితాలో ఊహించని మార్పు..! రెండో ప్లేస్‌కి దూసుకొచ్చిన లారీ పేజ్



గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ షేర్లలో అకస్మాత్తుగా పెరుగుదల ప్రపంచంలోని అత్యంత ధనవంతుల జాబితాలో నాటకీయ మార్పులకు దారితీసింది. లారీ పేజ్ ఒరాకిల్ సీఈఓ ఎల్లిసన్‌ను అధిగమించి రెండవ స్థానానికి చేరుకోగా, సెర్గీ బ్రిన్ జెఫ్ బెజోస్‌ను దాటి మూడవ స్థానంలో నిలిచారు. గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ షేర్లలో అకస్మాత్తుగా పెరుగుదల ప్రపంచంలోని అత్యంత ధనవంతుల జాబితాలో నాటకీయ మార్పుకు దారితీసింది. గూగుల్ సహ వ్యవస్థాపకుడు లారీ పేజ్, ఒరాకిల్ సహ వ్యవస్థాపకుడు %జజుూ% లారీ ఎల్లిసన్‌ను అధిగమించి ప్రపంచంలో రెండవ ధనవంతుడిగా నిలిచారు. గూగుల్ మరో సహ వ్యవస్థాపకుడు సెర్గీ బ్రిన్, అమెజాన్ జెఫ్ బెజోస్‌ను అధిగమించాడు. ఆల్ఫాబెట్ షేర్ల నుండి సంపద పెరగడంతో నవంబర్ 24న లారీ పేజ్ నికర విలువ 8.7 బిలియన్ డాలర్లకు పెరిగింది. దీనితో అతని మొత్తం నికర విలువ 264.9 బిలియన్‌లుగా అంచనా వేశారు. ఒరాకిల్ సీఈఓ లారీ ఎల్లిసన్ సంపద 247.4 బిలియన్లను అధిగమించి లారీ పేజ్ ప్రపంచంలోనే రెండవ అత్యంత ధనవంతుడిగా మారారు. 241.5 బిలియన్ డాలర్ల సంపద కలిగిన జెఫ్ బెజోస్‌ను అధిగమించి సెర్గీ బ్రిన్(నికర విలువ 245.5 బిలియన్ డాలర్లు) నాలుగో స్థానానికి చేరుకున్నారు. ఫోర్బ్స్ ప్రకారం ప్రపంచంలోని టాప్ 5 ధనవంతుల లిస్ట్ చూసుకుంటే.. టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ 476.4 బిలియన్ డాలర్ల నికర విలువతో ప్రపంచంలోనే నంబర్ వన్ కుబేరుడిగా ఉన్నారు. గూగుల్ సహ వ్యవస్థాపకుడు లారీ పేజ్ 264.9 బిలియన్ డాలర్ల నికర విలువతో జాబితాలో రెండవ స్థానంలో ఉన్నారు. గూగుల్ మరో సహ వ్యవస్థాపకుడు సెర్గీ బ్రిన్ 245.6 బిలియన్ డాలర్ల నికర విలువతో మూడో స్థానంలో ఉన్నారు. అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్ నాలుగో స్థానంలో, మెటా అధినేత మార్క్ జూకర్ బర్గ్ ఐదో స్థానంలో ఉన్నారు.

## రూ.55 వేలకే 70 కిలోమీటర్ల మైలేజ్.. భారీగా సేల్స్.. ప్రస్తుతం మార్కెట్లో అద్భుతమైన బైక్ ఇదే..



ప్రస్తుతం మార్కెట్లో విభిన్న డిజైన్లు, తక్కువ ధరలలో అనేక బైక్‌లు అందుబాటులో ఉన్నాయి. దీంతో ఏ బైక్ కొనాలనే కన్ఫ్యూజన్ చాలామందికి ఉంటుంది. బైక్ కొనాలంటేనే వంద రకాలుగా ఆలోచించుకుంటారు. ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న బైక్‌లలో బెస్ట్ మైలేజ్ ఇచ్చే బైక్ ఒకటి ఉంది. ఆటోమొబైల్ రంగం భారత్‌లో వేగంగా అభివృద్ధి చెందుతోంది. తక్కువ ధరకే ఎక్కువ మైలేజ్ ఇచ్చే బైక్‌లకు మార్కెట్‌లో ఎక్కువ డిమాండ్ ఉంది. ప్రస్తుతం పెట్రోల్ ధరలు మండుతున్నాయి. ఇండియాలో సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా జీవిస్తూ ఉంటారు. దీంతో పెట్రోల్ భారం కావడంతో ఎక్కువ మైలేజ్ ఇచ్చే బైకులకు ఫుల్ డిమాండ్ ఉంది. మార్కెట్లో కూడా ఇలాంటి బైకులకే ఎక్కువ క్రేజ్ ఉండగా.. కంపెనీలు కూడా అదే బాటలో నడుస్తున్నాయి. ఒక కంపెనీని మించి మరో కంపెనీ తక్కువ ధరలో ఎక్కువ మైలేజ్ ఇచ్చే బైక్స్‌ను లాంచ్ చేస్తున్నాయి. ఇప్పటికే మార్కెట్లో హోండా షైన్, బజాజ్ ప్లాటినా వంటి బైకులు ఎక్కువ మైలేజ్ ఇస్తున్నాయి.

### 68 కిలోమీటర్ల మైలేజ్

అయితే ఆ రెండు బైకులకు హీరో డీలక్స్ బైక్ గట్టి పోటీ ఇస్తోంది. ఈ బైక్ బేసిక్ వేరియంట్ ఎక్స్‌షోరూమ్ ధర రూ.55,992కే లభిస్తుంది. ఇక టాప్ వేరియంట్ అయితే ఎక్స్‌షోరూమ్ ధర రూ.68,485గా ఉంది. ఈ బైక్ లీటర్ పెట్రోల్‌కు 70 కిలోమీటర్ల అధిక మైలేజ్ ఇస్తుంది. %ూ=ూ×% సంస్థ కూడా దీనిని ధృవీకరించింది. ఇక హీరో మెటోకార్ప్ వెబ్‌సైట్‌లో కూడా 70 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అధిక మైలేజ్ ఇస్తుండటంతో ఈ బైక్ సేల్స్ భారీగా పెరిగిపోయాయి.

### హీరో ఎఫ్ డీలక్స్ బైక్ ఫీచర్లు

ఈ బైక్‌కు పికప్ బాగుంటుంది. తక్షణ పికప్ ఉంటుంది. ఇక సైడ్ స్టాండ్ తీయకపోతే బైక్ ముందుకు కదలదు. దీంతో పాటు దీనికి %ూజుణ% హెడ్‌ల్యాంప్, డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, సెన్సార్ ఆధారిత %శంవఅంవ ఖీ×% టెక్నాలజీ ఫీచర్లు ఉన్నాయి. ఇక ఈ బైక్ 97.2సీసీ ఎయిర్ కూల్ట్ 4 స్ట్రోక్ సింగిల్ సిలండర్ ఇంజిన్‌తో వర్క్ అవుతుంది. ఇంజిన్ అత్యధికంగా 5.9%ఔ% శక్తిని, 8.05%చీవీ% టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 4 స్పీడ్ గేర్ బాక్స్‌తో ఇంజిన్ జతచేయబడింది.

### అమ్మకాలు

హీరో HF డీలక్స్ బైక్‌లు 2024 అక్టోబర్‌లో 1,24,343 యూనిట్లు అమ్ముడుపోగా.. ఈ ఏడాది అక్టోబర్‌లో 1,13,398 విక్రయించారు.అంతే గత ఏడాది అక్టోబర్‌తో పోలిస్తే 10,345 తక్కువ అమ్ముడుపోయాయి. నెంబర్ పరంగా ఇది చాలా చిన్నదే అయినా.. సేల్స్ మరింత పెంచుకునేందుకు సంస్థ ప్రయత్నాలు చేస్తోంది.

## పెట్రోల్ సేవ్ చేద్దామని సిగ్నల్స్ దగ్గర బండి ఆపేస్తున్నారా..?



రెడ్ సిగ్నల్స్ దగ్గర బండి ఆపేస్తే పెట్రోల్, డీజిల్ ఖర్చు తగ్గుతుందా..? లేక ఇంజిన్ ఆపేసి మళ్లీ స్టార్ట్ చేయడం వల్ల ఇంధనం అదనంగా ఖర్చు అయి నష్టం జరుగుతుందా..? ఇలాంటి అనుమాలు చాలామందిలో ఉంటాయి. దీనికి సమాధాలు ఇందులో చూద్దాం రండి.ట్రోల్, డీజిల్ రేట్లు మండిపోతున్నాయి. దీంతో వీటిని భరించలేక చాలామంది ఎలక్ట్రిక్ వెహికల్స్ వైపు మొగ్గ చూపుతున్నారు. ఇక పెట్రోల్, డీజిల్ వెహికల్స్ వాడేవారు ఖర్చును తగ్గించుకోడానికి అనేక ఉపాయాలు పాటిస్తున్నారు. మెట్రో సిటీలలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఎక్కువగా ఉంటాయి. దీంతో సిగ్నల్స్ వద్ద వేచి ఉండాల్సి వచ్చినప్పుడు పెట్రోల్ ఆదా చేసుకోవడానికి చాలామందికి ఇంజిన్ ఆపేసే అలవాటు ఉంటుంది. ఇక మరికొంతమంది బండి న్యూట్రల్‌లో పెట్టి ఇంజిన్ ఆన్ చేసి ఉంచుతారు. ఇంజిన్ ఆపేసి మళ్లీ ఆన్ చేయడం వల్ల పెట్రోల్ అదనంగా ఖర్చు అవుతుందని మరికొంతమంది భావిస్తున్నారు. అయితతే ఇంజిన్ ఆపేయడం వల్ల పెట్రోల్ లేదా డిజిల్ ఖర్చు తగ్గుతుందా..? లేదా? అనే అనుమానం చాలామంది బైక్, కార్ల వినియోగదారులకు ఉంటుంది. దీని గురించి వివరాలు తెలుసుకుందాం. బండి ఐడ్లింగ్‌లో(బండి కదలకుండా ఇంజిన్ రన్ అవుతుంది) ఉన్నప్పుడు ఇంజిన్ ఇంధనాన్ని మండిస్తూనే ఉంటుంది. దీని వల్ల బండి కదలకపోయినా ఇంజిన్ రన్ అవుతూ ఉండటం వల్ల ఇంధనం ఖర్చు అవుతూ ఉంటుంది. బైక్‌లు అయితే తక్కువ ఇంధనాన్ని మండిస్తాయి. ఈ సమయంలో ఇంజిన్ పరిమాణం, లోడ్ ఆధారంగా ఇంధన వినియోగం మారుతుంది. ఇటీవల వచ్చే కొత్త వాహనాలు ఆటోమేటిక్ స్టార్ట్-స్టాప్ సిస్టమ్‌లతో వస్తున్నాయి. ఇంధన వినియోగం తగ్గించడం, ఇంజిన్ ఆపేయడానికి ఈ ఫీచర్ చాలా ఉపయోగపడుతుంది.

### ఇంజిన్ తిరిగి స్టార్ట్ చేస్తే..

సిగ్నల్స్ దగ్గర ఇంజిన్ ఆపేసి తిరిగి స్టార్ట్ చేయడం వల్ల ఇంధనం ఖర్చవుతుంది. కానీ 30 నుంచి 60 సెకన్ల కంటే ఎక్కువసేపు బండి ఐడ్లింగ్‌లో ఉన్నప్పుడు ఖర్చయ్యే ఇంధనం కంటే ఇంజిన్ తిరిగి స్టార్ట్ చేయడం వల్ల వినియోగించే ఇంధనం చాలా తక్కువ. దీని వల్ల రెడ్ సిగ్నల్ టైమ్ ఒక నిమిషం కంటే ఎక్కువ ఉన్నప్పుడు ఇంజిన్ ఆపేయడం వల్ల ఇంధనం ఆదా అవుతుంది. బైక్‌లు అయితే ఐడ్లింగ్ సమయంలో తక్కువ ఇంధనాన్ని వినియోగిస్తాయి. అందువల్ల సిగ్నల్ సమయం తక్కువ ఉన్నప్పుడు ఇంజిన్ ఆఫ్ చేయడం ద్వారా ఆదా అయ్యే ఇంధనం తక్కువగా ఉంటుంది.

### కార్ల విషయానికొస్తే..

పెట్రోల్ కార్లు ఐడ్లింగ్ సమయంలో ఎక్కువ ఇంధనాన్ని వినియోగిస్తాయి. అందువల్ల రెడ్ సిగ్నల్స్ ఎక్కువసేపు ఉన్నప్పుడు ఇంజిన్ ఆఫ్ చేస్తే ప్రయోజనం ఉంటుంది. ఇక డీజిల్ వాహనాలు పనిలేకుండా ఉన్న సమయంలో ఎక్కువ ఇంధనాన్ని ఖర్చు చేస్తాయి. అంతేకాకుండా ఇంజిన్ రీస్టార్ట్ చేయడం వల్ల బ్యాటరీ, మోటార్లపై ఒత్తిడి పడుతుంది. రెడ్ సిగ్నల్స్ ఎక్కువసేపు ఉంటే తప్పితే డిజిల్ కార్లు వాడేవారు ఇంజిన్ ఆఫ్ చేయకపోవడమే మంచిది.

## ఆయుర్వేద ప్రొడక్ట్స్ అమ్మకాల్లో పతంజలి హవా.. ఎక్కువమంది కొంటున్నవి ఏంటో తెలుసా..?




పతంజలి ఉత్పత్తులకు ఇండియాలో ఉన్న క్రేజ్ గురించి తెలిసిందే. భారత్‌లో ఆయుర్వేద ఉత్పత్తులను ఎక్కువగా ప్రజలు వినియోగిస్తున్నారు. దీని ద్వారా పతంజలి అమ్మకాలు కూడా పెరుగుతున్నాయి. ఎక్కువమంది కొనుగోలు చేస్తున్న పతంజలి ప్రొడక్ట్స్‌లో ఏవేవీ ఉన్నాయి? అనే విషయాలు ఇందులో చూద్దాం. యుర్వేద ఉత్పత్తుల్లో ఇండియాలో పతంజలి టాప్ బ్రాండ్‌గా కొనసాగుతోంది. విస్తృతమైన నెట్‌వర్క్‌తో తమ ప్రొడక్ట్స్‌ను దేశవ్యాప్తంగా ప్రజలందరికీ అందుబాటులోకి తెస్తోంది. అలాగే తమ ఉత్పత్తులను మార్కెటింగ్ కూడా చేసుకుంటోంది. పతంజలి ఉత్పత్తులపై అనేక ఆరోపణలు వచ్చినా.. వాడేవారు మాత్రం తగ్గడం లేదు. ఇండియాలో వేరే ఆయుర్వేద బ్రాండ్స్ ఏవీ అంతగా పోటీ ఇవ్వలేకపోతుండటంతో పతంజలి ఈ వ్యాపారంలో తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. ఇతర దేశాలకు కూడా పతంజలి తమ ప్రొడక్ట్స్‌ను డెలివరీ చేస్తోంది. ఇప్పటికే దేశీ నెయ్యి, పాలపొడి, దంత్ కాంతి, అలోవేరా జెల్ వంటి ఉత్పత్తులు దేశవ్యాప్తంగా బాగా పాపులర్ అయ్యాయి. ఎక్కువగా అమ్ముడుపోయిన పతంజలి ఉత్పత్తుల గురించి ఈ స్టోరీలో చూద్దాం.

### ఆవు నెయ్యి

పతంజలి వెబ్‌సైట్ ప్రకారం చూసుకుంటే.. ఆవు నెయ్యి బాగా అమ్ముడవుతుంది. 5 లీటర్ల ఆవు నెయ్యి బాటిల్ రూ.3,843గా ఉంది.ఇక 200%మీా% ఆవు నెయ్యి రూ.178, 900%మీా% రూ.731, 450%మీా% ధర రూ.393గా ఉంది. ఆవు నెయ్యి తొలి స్థానంలో ఉండగా.. రెండో స్థానంలో చనా సత్తు ఉంది. 500 గ్రాముల చనాసత్తు రూ.100గా ఉంది. ఇక ఆ తర్వాత ఆవు పాలపొడిని ఎక్కువమంది కొనుగోలు చేస్తున్నారు. 500 గ్రాముల పతంజలి పాలపొడి రూ.235గా ఉంది.

### ఆయుర్వేద మందులు

ఇక పతంజలి ప్రొడక్ట్స్‌లో ఆయుర్వేద మందులు, సప్లిమెంట్లను ఎక్కువమంది కొనుగోలు చేస్తున్నారు. దివ్య పీడనిల్ గోల్డ్ టాబ్లెట్ అమ్మకాల్లో ముందంజలో ఉంది. పతంజలి వెబ్‌సైట్‌లో ఈ ట్యాబ్లెట్ ధర రూ.480గా ఉండగా.. ఇతర ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లలో రూ.375గా ఉంది. రోజువారీగా ఉపయోగించే పదార్థాలు, ట్యాబ్లెట్లు పతంజలి అమ్మకాల్లో ట్రెండింగ్‌లో ఉన్నాయని చెప్పవచ్చు. మెడిసిన్స్ కంటే ప్రకృతిపరంగా లభించే ఆయుర్వేద పదార్థాలు, మందులను ఉపయోగించేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. మెడిసిన్స్ వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. కానీ ఆయుర్వేద ప్రొడక్ట్స్ వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. దీంతో ఆయుర్వేద ప్రొడక్ట్స్‌కు మార్కెట్లో డిమాండ్ పెరుగుతోంది. దీనిని ఆసరా చేసుకుని పతంజలి కాకుండా మరికొన్ని కంపెనీలు కూడా మార్కెట్లోకి వస్తున్నాయి.

## అంచనాలను మించిపోయిన భారతదేశ GDP .. ఆర్థిక వ్యవస్థ 8.2% వృద్ధి..!




భారతదేశ భారీ పెరుగుదలను నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో భారతదేశ వృద్ధి రేటు సాధించింది. శుక్రవారం విడుదలైన తాజా అధికారిక గణాంకాల ప్రకారం, సెప్టెంబర్ 30, 2025 ముగిసే రెండవ త్రైమాసికంలో భారతదేశ స్థూల దేశీయోత్పత్తి 8.2 శాతంగా పెరుగుదల నమోదు చేసింది.. శుక్రవారం విడుదలైన తాజా అధికారిక గణాంకాల ప్రకారం, సెప్టెంబర్ 30, 2025 ముగిసే రెండవ త్రైమాసికంలో భారతదేశ స్థూల దేశీయోత్పత్తి GDP 8.2 శాతంగా పెరుగుదల నమోదు చేసింది. భారత ఆర్థిక వ్యవస్థ సెప్టెంబర్ 2024 త్రైమాసికంలో 5.6% వృద్ధి చెందింది ఇది ఏడు త్రైమాసికాలలో అత్యల్ప రేటు. మునుపటి త్రైమాసికంలో 7.8% నుంచి కోలుకుంది. శుక్రవారం (నవంబర్ 28, 2025) నాడు భారతదేశ రెండవ త్రైమాసిక %+ఊా% డేటా విడుదలైంది. 2025-26 ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్ త్రైమాసికంలో స్థూల దేశీయోత్పత్తి 8.2 శాతం పెరిగింది. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో వాస్తవ GDP లేదా స్థిర ధరల వద్ద GDP రూ.48.63 లక్షల కోట్లుగా అంచనా వేయడం జరిగింది. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో రూ.44.94 లక్షల కోట్లుగా ఉంది. ఇది 8.2 శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో నామమాత్రపు GDPప్రస్తుత ధరల వద్ద GDP రూ.85.25 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో రూ.78.40 లక్షల కోట్లుగా ఉంది. ఇది 8.7 శాతం వృద్ధి రేటును చూపుతోంది. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో వాస్తవ %+వాా% రూ.44.77 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో రూ.41.41 లక్షల కోట్లుగా ఉంది, ఇది 8.1 శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో నామమాత్రపు GDP రూ.77.69 లక్షల కోట్లుగా అంచనా వేయడం జరిగింది. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో రూ.71.45 లక్షల కోట్లుగా ఉంది. ఇది 8.7 శాతం వృద్ధి రేటును చూపుతుంది.

2025-26 ఏప్రిల్-సెప్టెంబర్ (2025-26) లో వాస్తవ GDP లేదా స్థిర ధరల వద్ద GDP రూ. 96.52 లక్షల కోట్లుగా అంచనా వేయడం జరిగింది. ఇది రూ.2024-25 మొదటి అర్ధభాగంలో రూ.89.35 లక్షల కోట్లు, 8.0 శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. 2025-26 మొదటి అర్ధభాగంలో నామమాత్రపు %+ఊా% లేదా ప్రస్తుత ధరల వద్ద GDP రూ.171.30 లక్షల కోట్లుగా అంచనా వేశారు. 2024-25 మొదటి అర్ధభాగంలో రూ.157.48 లక్షల కోట్లు, ఇది 8.8 శాతం వృద్ధి రేటును చూపుతుంది. 2024-25 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో 5.6 శాతం వృద్ధి రేటుతో పోలిస్తే, 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో వాస్తవ జిడిపి 8.2 శాతం పెరుగుతుందని అంచనా వేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో నామమాత్రపు %+ఊా% వృద్ధి రేటు 8.7 శాతంగా నమోదైంది. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో ద్వితీయ (8.1 శాతం), తృతీయ రంగం (9.2 శాతం) వాస్తవ %+ఊా% వృద్ధి రేటును 8.0 శాతం కంటే ఎక్కువగా పెంచాయి. ఈ త్రైమాసికంలో స్థిర ధరల వద్ద ద్వితీయ రంగంలో తయారీ (9.1 శాతం), నిర్మాణం (7.2 శాతం) 7.0 శాతం కంటే ఎక్కువ వృద్ధి రేటును నమోదు చేశాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో తృతీయ రంగంలో ఆర్థిక, రియల్ ఎస్టేట్, వృత్తిపరమైన సేవలు (10.2 శాతం) స్థిరమైన ధరల వద్ద గణనీయమైన వృద్ధి రేటును కొనసాగించాయి.

వ్యవసాయం , దాని అనుబంధ రంగాలు (3.5 శాతం), విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా, ఇతర యుటిలిటీ సేవల రంగం (4.4 శాతం) మధ్యస్థంగా ఉన్నాయి. నిజమైన వృద్ధి2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో వృద్ధి రేటు నమోదైంది. రియల్ ప్రైవేట్ తుది వినియోగ వ్యయం (%ూఖీజజు%) 2025-26 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో 7.9 శాతం వృద్ధి రేటును నివేదించింది. ఇది గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో 6.4 శాతం వృద్ధి రేటుతో పోలిస్తే. 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో 6.1 శాతం వృద్ధి రేటుతో పోలిస్తే, 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో (ఏప్రిల్-సెప్టెంబర్) వాస్తవ GDP 8.0 శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. భారతదేశ GDP (స్థూల దేశీయోత్పత్తి) డేటా అనేది ఒక నిర్దిష్ట కాలంలో భారతదేశ సరిహద్దులలో ఉత్పత్తి చేసిన అన్ని వస్తువులు, సేవల మొత్తం ద్రవ్య విలువను సూచిస్తుంది. GDP త్రైమాసిక అంచనాలను బెంచ్‌మార్క్-సూచిక పద్ధతిని ఉపయోగించి గణాంకాలను నిర్ధారిస్తారు, అంటే, గత ఆర్థిక సంవత్సరం (2024-25) ఇదే త్రైమాసికానికి అందుబాటులో ఉన్న అంచనాలను రంగాల పనితీరును ప్రతిబింబించే సంబంధిత సూచికలను ఉపయోగించి సంకలనం చేస్తారు. వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, ప్రైవేట్ ఏజెన్సీల నుండి సేకరించిన డేటా ఈ అంచనాల సంకలనంలో విలువైన ఇన్‌పుట్‌లుగా పనిచేస్తుంది. శుక్రవారం మూడీస్ రేటింగ్స్ 2025 లో 7 శాతం జిడిపి విస్తరణ, వచ్చే ఏడాది 6.4 శాతంతో భారతదేశం అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో ఆసియా పసిఫిక్ ప్రాంతంలో వృద్ధికి సూచిక అని తెలిపింది. ప్రపంచ అనిశ్చితి మధ్య భారతదేశం దేశీయ వృద్ధి దాని ఆర్థిక స్థితిస్థాపకతను బలపరుస్తాయని మూడీస్ తెలిపింది. సెప్టెంబర్ చివరలో GDP రేటు తగ్గింపు కారణంగా పండుగ అమ్మకాలు జోరుగా సాగడంతో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో భారతదేశGDP వృద్ధి 7.5 శాతం, అంతకంటే ఎక్కువకు చేరుకుంటుందని GDP పరిశోధన నివేదిక అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో జిడిపి వృద్ధికి ప్రధానంగా వ్యవసాయ రంగం మంచి ప్రదర్శన, వాణిజ్యం, హోటల్, ఆర్థిక, రియల్ ఎస్టేట్ వంటి సేవలు కూడా దోహదపడ్డాయి. దేశ GDPలో గతంలో అత్యధిక వృద్ధి రేటు 2024 జనవరి-మార్చిలో 8.4 శాతంగా నమోదైంది. ఏప్రిల్-జూన్ కాలంలో చైనా జిడిపి వృద్ధి 5.2 శాతంగా ఉండటంతో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. జాతీయ గణాంకాల కార్యాలయం GDP) విడుదల చేసిన గణాంకాల ప్రకారం, వ్యవసాయ రంగం 3.7 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది 2024-25 ఏప్రిల్-జూన్ కాలంలో 1.5 శాతం నుండి పెరిగింది. GDP విడుదల చేసిన డేటా ప్రకారం, ఒక నిర్దిష్ట కాలంలో ఒక దేశ భౌగోళిక సరిహద్దులలో ఉత్పత్తి చేసిన తుది వస్తువులు, సేవల మొత్తం విలువను GDP సూచిస్తుంది. జాతీయ గణాంక కార్యాలయం GDP డేటా ప్రకారం, 2025-26 ఆర్థిక సంవత్సరం మొత్తం దేశ %+ఊా% 8.2 శాతం చొప్పున పెరిగింది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com